RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 280, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 14 - జనవరి - 2026 , వెల రూ.5/-







## ఇరాన్‌తో వ్యాపారం చేస్తే అమెరికా 'టారిఫ్ఫ వాత: ట్రంప్ సంచలన ప్రకటన



- ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలున్న దేశాలపై 25 శాతం అదనపు సుంకం
- భారత్, చైనా సహా పలు దేశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం

## 18న మేడారంలో తెలంగాణ మంత్రివర్గ సమావేశం

- 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం



- సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ
- 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు
- 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం



## ఏపీ భవిష్యత్ కోసం జీవితాన్ని అంకితం చేశారు

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కితాబు
- హైవే నిర్మాణంలో 4 గిన్నిస్ రికార్డులు సాధించడంపై సీఎం చంద్రబాబు అభినందనలు
- బెంగళూరు-విజయవాడ ఎకనమిక్ కారిడార్ నిర్మాణానికి గిన్నిస్ రికార్డులు వచ్చిన సందర్భంగా సోమవారం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ, అధికారులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

# జిల్లాల పునర్విభజనకు కమిషన్

## మనమంతా ఒకే కుటుంబం

ఉద్యోగులే ప్రభుత్వ సారథులు.. వారధులు

విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పాటు చేస్తాం

వారసత్వ అప్పులు, తప్పులను కప్పిపుచ్చుకుంటూ వెళ్తున్నాం

హైదరాబాద్: జిల్లాల పునర్విభజనపై ఎలాంటి అపోహలొద్దని.. ఈ ప్రక్రియను హేతుబద్ధంగా చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే హైకోర్టు లేదా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిషన్ ఆర్నెల్లపాటు రాష్ట్రమంతటా తిరిగి అభిప్రాయాలు స్వీకరిస్తుందని పేర్కొన్నారు. "గతంలో నచ్చితే నజరానా అన్నట్లు.. మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాలు ఏర్పాటుచేసి వెళ్లిపోయారు. ఒక జిల్లాలో ఒక నియోజకవర్గం.. మరో జిల్లాలో 14 నియోజకవర్గాలున్నాయి. అశాస్త్రీయంగా విభజించారు. వరంగల్, హనుమకొండలను ఒకటే జిల్లా చేయాలని డిమాండ్ వస్తోంది. జిల్లాలు తగ్గించడమా? పెంచడమా అనేది నేను చెప్పను. హేతుబద్ధంగా జరగాలి. జిల్లాల పునర్విభజనపై వచ్చే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో కూలంకషంగా చర్చిద్దాం.

మనమంతా ఒకే కుటుంబం

చాలామంది సంఘాల నేతలు ప్రభుత్వంతో కుమ్మక్కయ్యారని అంటున్నారని ప్రచారం జరుగుతోంది. మనమంతా ఒకే కుటుంబం.. మేం నిర్ణయాలు తీసుకుంటే.. మీరు అమలు చేస్తారు. కలిసి ఉంటే అసూయపడే వారు ఎప్పుడూ ఉంటారు. గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా మిగతా..2లో



## జాతి నిర్మాణంలో జెన్-జీ ముందంజ: మోదీ



యువత, స్టార్టప్ విప్లవాలపై దృష్టి పెడుతూ కేంద్ర ప్రభుత్వం విజయవంతమైన పథకాలను తీసుకొచ్చింది

దేశ, విదేశాలకు చెందిన యువతీయువకులతో ఆయన సంభాషించారు

## మధుమేహంతో భారత్‌కు 'ఆర్థిక' ముప్పు!

డయాబెటిస్ వల్ల దేశంపై 11.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక భారం



అమెరికా తర్వాత అత్యధిక నష్టం ఎదుర్కొంటున్న దేశం మనదే

ప్రపంచంలోని వ్యాధిగ్రస్తుల్లో నాలుగో వంతు మంది భారత్‌లోనే

# 2027 మార్చి నాటికి పోలవరం పూర్తి

- అమరావతి.. అందుకుంది
- ఆక్సిజన్‌లా కేంద్ర సాయం
- ఆ ప్రాజెక్టు పూర్తయ్యాక.. దక్షిణాదిలో మనకు పోటీ ఉండదు
- శాఖాధిపతులు, కార్యదర్శుల సమీక్షలో సీఎం చంద్రబాబు
- మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు, కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు



అమరావతి: అమరావతి రాజధాని నిర్మాణం వేగం అందుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. అమరావతిని ఎడారని, శ్మశానమని.. అభివృద్ధి చేయలేమని వైకాపా నేతలు హేళనగా మాట్లాడారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో అమరావతి స్ఫూర్తికే విఘాతం కలిగించాలని చూశారని విమర్శించారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర సాయం ఆక్సిజన్‌గా పనిచేసిందని, వివిధ ఆర్థిక సంస్థల నుంచి నిధులు తెస్తున్నామని వివరించారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, రెవెన్యూ సహా వివిధ అంశాలపై సోమవారం సచివాలయంలో శాఖాధిపతులు, కార్యదర్శులతో సీఎం సమీక్షించారు. 'అమరావతి ప్రపంచంలోనే ఒక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు. దేశమంతా మిగతా..2లో

# ఇస్రో 'నమ్మకానికి' అగ్నిపరీక్ష!

వరుసగా రెండు వైఫల్యాలను చవిచూసిన పీఎస్ఎల్వీ





భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు కదనాశ్వంగా, నమ్మకమైన వాహకనౌకగా పేరొందిన పీఎస్ఎల్వీ రాకెట్.. ఏడాది వ్యవధిలో వరుసగా రెండు వైఫల్యాలను ఎదుర్కోవడం నిర్వేరపరుస్తోంది. దేశ రక్షణ రంగానికి ఎంతో కీలకమైన ఈవోఎస్-ఎన్1 (అన్వేష) అనే నిఘా ఉపగ్రహంతోపాటు దేశ విదేశాలకు చెందిన మరో 15 శాటిలైట్లను కోల్పోవాల్సి రావడంతో ఈ రాకెట్‌పై పెట్టుకున్న నమ్మకానికి గట్టి సవాల్ ఎదురైంది. ఈ లోపాన్ని సరిదిద్దుకొని పీఎస్ఎల్వీ విజయపరంపర మిగతా..2లో

## పోలవరం-నల్లమలసాగర్‌పై... రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదు

స్పష్టం చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్

ఉపసంహరించుకున్న తెలంగాణ ప్రభుత్వం

వెంటనే సివిల్ సూట్ దాఖలు చేస్తామని వెల్లడి



దిల్లీ: పోలవరం-నల్లమలసాగర్ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్‌కు సీడబ్ల్యూసీ ఆమోదం తెలపకముందే ఆ ప్రాజెక్టు డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించడాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం స్పష్టంచేసింది. "ప్రాథమికంగా ఈ రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేకపోవడంతో దానిపై విచారణను ముగిస్తున్నాం. అదే సమయంలో ఈ పిటిషన్‌లో పేర్కొన్న అన్ని అంశాలపై చట్టప్రకారం తగిన పరిష్కారాలు ఎంచుకోవడానికి పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తున్నాం" అని ధర్మాసనం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మిగతా..2లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు బాగా చెబుతారు

బండి సంజయ్

- సీఎం రేవంత్‌రెడ్డి విధిలేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క డీఏ మాత్రమే ప్రకటించారన్న బండి సంజయ్
- ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండడం ఆర్థిక మాంద్యానికి నిదర్శనమని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైనా ఆరు గ్యారంటీలు అమలు కాలేదన్న బండి సంజయ్

## మన జెన్-జెడ్‌లో ఎంతో సృజనాత్మకత నిండి ఉంది

- 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానమంత్రి
- వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తితో ఈ వేదికను ప్రారంభించినట్లు వెల్లడి
- యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని వెల్లడి



ఢిల్లీ: నేను ముఖ్యమంత్రిగా ఉన్నా, ప్రధానమంత్రిగా ఉన్నా దేశ యువతపై తనకు ఎప్పుడూ మంచి విశ్వాసం ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన జెన్-జెడ్ తరం సృజనాత్మకతతో నిండి ఉందని ఆయన ప్రశంసించారు. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, వివేకానందుడి జీవితం, బోధనల నుంచి స్ఫూర్తి పొంది 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ మిగతా..2లో



## మేడారం జాతరకు ఈసారీ కేంద్రం నిధులిస్తుంది

'వీబీ-జీ రామ్ జీ'పై ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం

పేర్ల కన్నా పథకాల అమలే ముఖ్యం

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

## ఇరాన్‌తో వ్యాపారం చేస్తే అమెరికా 'టారిఫ్ణ వాత: ట్రంప్ సంచలన ప్రకటన

ఢిల్లీ: ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడిని తీవ్రతరం చేశారు. ఇరాన్‌తో వాణిజ్య సంబంధాలు కొనసాగించే ఏ దేశమైనా, అమెరికాతో చేసే వ్యాపారంపై 25 శాతం అదనపు టారిఫ్ (సుంకం) చెల్లించాల్సి ఉంటుందని సోమవారం సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌లో జరుగుతున్న ప్రజా నిరసనలపై అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న నేపథ్యంలో ట్రంప్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా పెను మార్పులకు దారితీసేలా ఉంది. ఇరాన్‌కు ప్రధాన వాణిజ్య భాగస్వాములుగా ఉన్న భారత్, చైనా, టర్కీ, యూఏఈ వంటి దేశాలపై ఇది నేరుగా ప్రభావం చూపుతుంది. "ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయి.. ఇవి అంతిమమైనవి" అని తన 'ట్రూత్ సోషల్ణ వేదికగా ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, మానవతా దృక్పథంతో చేసే వాణిజ్యానికి ఏవైనా మినహాయింపులు ఉంటాయా అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు ఇరాన్‌లో నిరసనలు హింసాత్మకంగా మారుతున్నాయి. కొన్ని వారాలుగా జరుగుతున్న ఆందోళనల్లో భద్రతా దళాల కాల్పుల వల్ల సుమారు 648 మంది ప్రాణాలు కోల్పోయినట్లు నార్వేకు చెందిన హ్యూమన్ రైట్స్ సంస్థ వెల్లడించింది. దీనిపై అమెరికా సెనేటర్ లిండ్సే గ్రాహం స్పందిస్తూ.. ఇరాన్ నాయకత్వం 'రెడ్ లైన్ణ దాటిందని, వారిపై నేరుగా సైనిక చర్య చేపట్టాలని ట్రంప్‌ను కోరారు. ఒకవైపు హెచ్చరికలు కొనసాగుతున్నా, సమస్య పరిష్కారానికి దౌత్యమే తమ మొదటి ప్రాధాన్యతని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. ఇరాన్ అధికారులు చర్చల కోసం సంప్రదిస్తున్నారని, ప్రతిపక్ష నేతలతో కూడా తాము టచ్‌లో ఉన్నామని ట్రంప్ వెల్లడించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరక్చీ కూడా అమెరికాతో కమ్యూనికేషన్ ఛానెల్స్ ఇంకా తెరిచే ఉన్నాయని, తాము ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు.

## జాతి నిర్మాణంలో జెన్-జీ ముందంజ: మోదీ

దిల్లీ: అపార సృజనాత్మకత, వినూత్న ఆలోచనలు జెన్–జీ సొంతమని, అమేయ శక్తి, సంకల్ప బలం వారిలో ఉందని, జాతి నిర్మాణంలో వారు ముందు వరుసలో ఉన్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యువత, స్టార్టప్ విప్లవాలపై దృష్టి పెడుతూ కేంద్ర ప్రభుత్వం విజయవంతమైన పథకాలను తీసుకొచ్చిందని, అవి దేశానికి ఒక సరికొత్త ఊపును అందించాయని తెలిపారు. దిల్లీలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్‌డీ) ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. దేశ, విదేశాలకు చెందిన యువతీయువకులతో ఆయన సంభాషించారు. అనంతరం వారినుద్దేశించి ప్రసంగించారు. 'ఏటా జనవరి 12వ తేదీన స్వామీ వివేకానందను గుర్తు చేసుకుంటూ జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ఆయన నుంచి స్ఫూర్తి పొందే 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్'ను ఏర్పాటు చేశాం' అని వివరించారు. 'గత దశాబ్ద కాలంగా వరుసగా చేపట్టిన సంస్కరణలు ప్రస్తుతం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా రూపాంతరం చెందాయి. ఈ సంస్కరణలకు మన యువ శక్తే కేంద్ర బిందువు' అని మోదీ వివరించారు.

## మధుమేహంతో భారత్‌కు 'ఆర్థిక' ముప్పు!

ఢిల్లీ: ఈ శతాబ్దపు అతిపెద్ద ఆరోగ్య సంక్షోభంగా పరిణమించిన మధుమేహం (డయాబెటిస్) భారత్ పాలిట ఆర్థిక భారంగా మారుతోంది. డయాబెటిస్ కారణంగా అత్యధిక ఆర్థిక నష్టాన్ని చవిచూస్తున్న దేశాల జాబితాలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానంలో నిలిచిందని అంతర్జాతీయ పరిశోధనలో వెల్లడైంది. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై ఏకంగా 11.4 ట్రిలియన్ డాలర్ల భారం పడుతోందని 'ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ అప్లైడ్ సిస్టమ్స్ అనాలసిస్ణ, వియన్నా యూనివర్సిటీ పరిశోధకులు స్పష్టం చేశారు. మధుమేహం వల్ల పడే ఆర్థిక ప్రభావాన్ని 2020 నుంచి 2050 వరకు విశ్లేషిస్తూ 204 దేశాలపై ఈ అధ్యయనం నిర్వహించారు. ఇందులో 16.5 ట్రిలియన్ డాలర్లతో అమెరికా మొదటి స్థానంలో ఉండగా, 11.4 ట్రిలియన్ డాలర్లతో భారత్ రెండో స్థానంలో, 11 ట్రిలియన్ డాలర్లతో చైనా మూడో స్థానంలో ఉన్నాయి. ప్రపంచంలోని మొత్తం బాధితుల్లో నాలుగో వంతు మంది భారత్‌లోనే ఉండటం ఈ తీవ్రతకు ప్రధాన కారణంగా నిలుస్తోంది. మధుమేహం వల్ల దేశాల జీడీపీలో 1.7 శాతం మేర అనధికార సంరక్షణ వ్యయం రూపంలో వృథ అవుతోందని పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా క్యాన్సర్, అల్జీమర్స్ వంటి ప్రాణాంతక వ్యాధుల కంటే మధుమేహం వల్లే ఆర్థిక వ్యవస్థకు ఎక్కువ నష్టం వాటిల్లుతోందని వారు హెచ్చరిస్తున్నారు. మధుమేహం కారణంగా పని ఉత్పాదకత తగ్గడం, వైద్యం కోసం భారీగా ఖర్చు చేయాల్సి రావడం ప్రజల ఆదాయాన్ని గణనీయంగా తగ్గిస్తోంది. ఈ ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన పెంచాలని పరిశోధకులు సూచిస్తున్నారు. వ్యాధిని ముందస్తుగా గుర్తించేందుకు అందరికీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని, ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావాలని వారు స్పష్టం చేశారు.

## ఏపీ భవిష్యత్ కోసం జీవితాన్ని అంకితం చేశారు

అమరావతి: ఏపీ భవిష్యత్ విజన్ కోసం చంద్రబాబు తన జీవితాన్ని అంకితం చేశారని, దేశాభివృద్ధికి ఉపయోగపడే కొత్త ఆలోచనలు, ప్రయోగాలను ఎప్పుడూ ప్రోత్సహిస్తారని, ఆయన నోబుల్ పర్సన్ అని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసించారు. బెంగళూరు–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే(కోడూరు–ముప్పవరం హైవే) నిర్మాణ పనుల్లో 4 గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించడంలో చంద్రబాబు సహకారం ఎంతో ఉందన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో బెంగళూరు–విజయవాడ హైవేలో రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ గుత్తేదారు సంస్థ నిర్విరామంగా పనులుచేసి గిన్నిస్ రికార్డులు సాధించిన సంగతి విదితమే. వాటిని ఆ సంస్థకు అందించే కార్యక్రమాన్ని పుట్టపర్తి మండలం సాతర్లపల్లి వద్ద సోమవారం నిర్వహించారు. ఇందులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. 'దేశంలో రవాణా ఖర్చులు తగ్గించాలనే లక్ష్యంతో సాగుతున్నాం. గతంలో 16 శాతం ఉన్న ఖర్చులు.. మంచి హైవేల నిర్మాణంతో 9 శాతానికి వచ్చాయి. వరిగడ్డితో బిటుమినస్ తయారీలో శాస్త్రవేత్తలు ఇటీవలే సఫలీకృతులయ్యారు. ఇందుకోసం 16 పరిశ్రమలకు పేటెంట్ ఇచ్చాం. ఇప్పుడు గడ్డితో బిటుమినస్ తయారీ మొదలైంది. ఏపీలో వరి ప్రధాన పంట. ఈ ప్రాజెక్టులో ఏపీ సహకారం కావాలి' అని గడ్కరీ కోరారు.

బెంగళూరు–విజయవాడ మధ్య 6 గంటలే ప్రయాణం

'అంతర్జాతీయ రికార్డులు సాధించే సత్తా మనవారిలో ఉంది. సత్యసాయిబాబా పవిత్ర జన్మభూమిలో రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ గిన్నిస్ రికార్డులు సాధించడం సంతోషకరం. బెంగళూరు–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే ప్రయాణం 12 నుంచి 6 గంటలకు తగ్గుతుంది. హైవేకు ఇరువైపులా అభివృద్ధి జరుగుతుంది. చంద్రబాబు ప్రస్తావించిన ప్రాజెక్టుల సమాచారంతో ఏపీ మంత్రులుగాని, అధికారులుగాని వస్తే.. తగిన సానుకూల నిర్ణయం తీసుకుంటాం. మహారాష్ట్రలో మున్సిపల్ ఎన్నికల సభల్లో పాల్గొనాల్సి ఉండటంతో.. గిన్నిస్ రికార్డులు అందించే కార్యక్రమానికి ప్రత్యక్షంగా హాజరుకాలేక పోయాను. క్షమించండి' అని గడ్కరీ అన్నారు.

ఓఆర్ఆర్... బెంచ్‌మార్కుగా నిలిచింది

'ఈ హైవేను బెంగళూరు–అమరావతి (విజయవాడ) రోడ్ అంటున్నారు. వాస్తవంగా మొదట అమరావతి–బెంగళూరు హైవేగా మొదలు పెట్టినందున.. దీనిని ఏబీ రోడ్‌గా పరిగణనలోకి తీసుకోవాలి. గతంలో మేం అమరావతి నుంచి బెంగళూరుకు వంపులులేని రోడ్‌ను మొదలుపెట్టాం. వైకాపా ప్రభుత్వం రావడంతో ఎలైన్‌మెంట్ మారింది. మేం తలపెట్టిన రోడ్డుకు కర్నూలు, కడప నుంచి అనుసంధానం ఉండేలా చూశాం. ఈ అంశాన్ని మళ్లీ పరిశీలించాలి. నేను తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు... బొంబాయి–పుణె సిమెంట్ రోడ్ నిర్మించారు. దానిని స్ఫూర్తిగా తీసుకొని హైదరాబాద్ ఓఆర్ఆర్‌ను నిర్మించాం. ఇప్పుడది బెంచ్‌మార్క్‌గా నిలిచింది. మలేసియా వెళ్లినప్పుడు 8 వరుసల ఈస్ట్–వెస్ట్ కారిడార్‌ను పరిశీలించాను. భారత్ వచ్చాక అప్పటి ప్రధాని వాజ్‌పేయీని అభ్యర్థిస్తే.. అదే విధానాన్ని మన దేశంలో అమలు చేశారు. అప్పుడే స్వర్ణ చతుర్భుజి రోడ్ల నిర్మాణ మిషన్‌ను ఆరంభించారు. బీవోటీ కింద తొలి బిడ్ నిర్మాణాన్ని 2001 సెప్టెంబరులో ఆరంభిస్తే, 2003 సెప్టెంబరుకు పూర్తయింది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు బాగా చెబుతారు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలు బాగా చెబుతారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో నిన్న బీజేపీ జెండాను ఆవిష్కరించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన, రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్‌రెడ్డి విధిలేక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క డీఏ మాత్రమే ప్రకటించారని, అయితే ఉద్యోగుల పట్ల నిజమైన ప్రేమ మాత్రం లేదన్నారు. రాష్ట్రంలో ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండడం ఆర్థిక మాంద్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని ప్రభుత్వం బహిరంగంగా అంగీకరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ఎవరైనా కోర్టును ఆశ్రయిస్తే ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తైనా ఆరు గ్యారంటీలు అమలు కాలేదని బండి సంజయ్ విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులకు రూ.4,000 పింఛన్, నిరుద్యోగులకు రూ.4,000 ఇస్తున్నారా అని ప్రశ్నించారు. రెండేళ్ల పాలనలో ఒక్కరికైనా ఇల్లు ఇచ్చారా అని నిలదీశారు. ఎన్నికల సమయంలో రూ.5 వేలు ఇచ్చి ఓట్లు వేయించుకోవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అలాగే గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోనూ హామీలు అమలు కాలేదని గుర్తు చేశారు. ఆ పార్టీకి ఓటేస్తే డ్రైనేజీలో పడినట్టేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ఇస్తామంటూ చెప్పే డబ్బులకు అమ్ముడుపోతే వచ్చే ఐదేళ్లు ప్రజలకు నరకమేనని బండి సంజయ్ హెచ్చరించారు.

## 18న మేడారంలో తెలంగాణ మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## మేడారం జాతరకు ఈసారీ కేంద్రం నిధులిస్తుంది

, హైదరాబాద్: 'వీబీ–జీ రామ్ జీ' చట్టంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, ఈ కొత్త చట్టం అమలుతో తెలంగాణకు కేంద్రం అదనంగా రూ.340 కోట్లు ఇవ్వనుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మోదీ ప్రధాని అయ్యాక అనేక పథకాల్లో సంస్కరణలు తీసుకొచ్చారు. జీఎస్టీ పన్ను విధానాన్ని సులభతరం చేశారు. తాజాగా ఉపాధి హామీ చట్టానికి సాంకేతికతతో మెరుగులు దిద్ది, పనిదినాలు పెంచాలనే ప్రయత్నం చేస్తున్నారు. కూలీల పనిదినాలు 100 నుంచి 125 రోజులకు పెరగనున్నాయి. అడిగిన ప్రతి కూలీకి తప్పనిసరిగా పని కల్పించాల్సిందే. ఏ కారణంతోనైనా కల్పించలేకపోతే వారికి పరిహారం చెల్లించాలనే నిబంధనను చట్టంలో పొందుపరిచాం. అలాగే కూలి సకాలంలో జమకాకపోతే, బాధ్యులకు జరిమానా విధించే విధానం కూడా ఉంది. తాజా సంస్కరణలతో రాష్ట్రాలపై అదనపు భారం పడుతుందని అంటున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం కూడా అదనపు భారం మోస్తోంది. గతేడాదితో పోలిస్తే ఈసారి రూ.17 వేల కోట్లు అదనంగా ఖర్చు చేయబోతోంది. తెలంగాణకూ గతేడాది కంటే అదనపు నిధులు అందనున్నాయి. గతంలో దళారులు, రాజకీయ నాయకులు ఈ పథకం పేరుతో భారీగా దోపిడీ చేసేవారు. దానిని అరికట్టేందుకు డిజిటల్ లావాదేవీల ద్వారా చెల్లింపులు చేపట్టనున్నాం. పథకాల పేర్లకన్నా అమలే ముఖ్యం. వాల్మీకి అంబేడ్కర్ ఆవాస్ యోజనను మేమే ప్రారంభించాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాని పేరు మార్చింది. బేగంపేట విమానాశ్రయం ఎన్టీఆర్ పేరుతో ఉండేది. తర్వాత రాజీవ్‌గాంధీ పేరుతో కాంగ్రెస్ మార్చలేదా? యూపీఏ హయాంలో జరిగిన కోల్ స్కామ్‌ను దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు కోల్‌బ్లాక్స్, మైనింగ్ బ్లాక్స్ అన్నీ వేలం ద్వారా పారదర్శకంగా కేటాయిస్తున్నాం. రాబోయే మూడేళ్లలో అనేక రంగాల్లో మరిన్ని సంస్కరణలు తీసుకొస్తాం' అని పేర్కొన్నారు. రాష్ట్రంలో భాజపా ఎంపీల విజయం గాలివాటం అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు కిషన్‌రెడ్డి బదులిస్తూ.. 'రాష్ట్రంలో భారాస పని అయిపోయింది. భాజపా విజయం గాలివాటం ఎలా అవుతుంది? దేశంలో మూడుసార్లు అధికారంలోకి రావడం గాలివాటమా? పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కేంద్రాన్ని రాష్ట్రం అడగడంలో తప్పేమీ లేదు. మేడారం జాతరకు గతంలో నేను కేంద్ర పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం నిధులు వచ్చేలా కృషి చేశాను. ఈసారి కూడా జాతరకు నిధులిస్తాం' అని వెల్లడించారు.

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

అంతకుముందు రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జాతీయ యువజన దినోత్సవం వేడుకల్లో కిషన్‌రెడ్డి పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు, నాయకులు ఎన్.గౌతంరావు వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 2027 మార్చి నాటికి పోలవరం పూర్తి

మొదటి పేజి తరువాయి

ఈ విధానం అమలు చేయాలని ఆలోచిస్తున్నా ఆచరించలేకపోతున్నారు. భోగాపురం విమానాశ్రయం ట్రయల్ రన్ సక్సెస్ అయింది. జూన్‌లో ప్రారంభిస్తాం. ఎప్పుడో పూర్తి కావాల్సిన ఈ విమానాశ్రయం గత ప్రభుత్వం కారణంగా జాప్యమైంది. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీకి త్వరలో శంకుస్థాపన చేస్తాం. ఆరు నెలల్లో క్వాంటమ్ కంప్యూటర్ వస్తుంది' అని తెలిపారు.

పుష్కరాల నాటికి పోలవరం జాతికి అంకితం

పోలవరం ప్రాజెక్టు పనులు ఇప్పటికే 87% పూర్తయ్యాయని.. వచ్చే ఏడాది మార్చి నాటికి నిర్మాణం పూర్తవుతుందని చంద్రబాబు చెప్పారు. ప్రాజెక్టును పుష్కరాల నాటికి జాతికి అంకితం చేస్తామన్నారు. 'పోలవరం ప్రాజెక్టు పూర్తయితే దక్షిణాదిలోని ఏ రాష్ట్రం కూడా ఏపీతో పోటీపడలేదు. ఇతర రాష్ట్రాలకు మనమే నీళ్లిస్తాం. జూన్ నాటికి పోలవరం నుంచి కృష్ణా నదికి గ్రావిటీ ద్వారా నీరందుతుంది. గోదావరిలో మిగులు జలాలున్నాయి. అందుకే రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ కాళేశ్వరం నిర్మించినా ఏపీ అభ్యంతరం చెప్పలేదు. ఏటా 3వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోంది. అందులో 200 టీఎంసీల నీరు వాడుకుంటామంటున్నాం. దీంతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు' అని వివరించారు.

దేవుణ్ని అడ్డుపెట్టుకుని వైకాపా రాజకీయం

వైకాపా నేతలు దేవుణ్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం బాధాకరమని చంద్రబాబు పేర్కొన్నారు. 'తిరుమల కొండపై ఖాళీ మద్యం సీసాలు పెట్టి తితిదే విఫలమైందని పత్రికల్లో వేసి భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటే గగ్గోలు పెడుతున్నారు. తిరుమల పవిత్రత దెబ్బతీసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కల్తీ నెయ్యితో ప్రసాదం తయారు చేశారు. పరకామణిలో దొంగతనం జరిగితే సెటిల్‌మెంట్ చేయించారు. దాన్ని జగన్ సమర్థిస్తున్నారు' అని దుయ్యబట్టారు.

ట్యాంపరింగ్‌కు వీల్లేకుండా పాస్‌పుస్తకాలు

'రెవెన్యూ ప్రక్షాళన ప్రారంభించాం. 2026 చివరకు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తాం. రాజముద్రతో పాస్ పుస్తకాలిస్తున్నాం. వివాదానికి తావులేకుండా భూదస్త్రాల్ని పరిష్కరిస్తున్నాం. బ్లాక్ చైన్ ద్వారా ట్యాంపరింగ్‌కు వీలులేని విధానాలు అమలు చేస్తున్నాం. ఏపీలో పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తయిందని ఉత్తరాఖండ్ సీఈసీ పురుషోత్తం చెప్పారు. ఇందుకు రెవెన్యూ శాఖను అభినందిస్తున్నా. రిజిస్ట్రేషన్ విధానంలో సాంకేతికత ఉపయోగించి అవినీతికి తావులేకుండా చేస్తాం' అని చంద్రబాబు చెప్పారు. దస్త్రాల పరిష్కారం ఆన్‌లైన్‌లో జరగాలని నిర్దేశించారు.

60కి పైగా కార్యక్రమాల అమలు

'తల్లికి వందనం కింద 67 లక్షల మందికి తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు ఒకేసారి జమ చేశాం. స్త్రీశక్తి పథకం కింద 3.50 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణానికి రూ.1,144 కోట్లు ఖర్చు పెట్టాం. 46 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.6,310 కోట్లు ఇచ్చాం. ధాన్యం కొన్న 24 గంటల్లో డబ్బు చెల్లిస్తున్నాం. దీపం–2 కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చాం. పింఛన్ల కింద ఏడాదికి రూ.33 వేల కోట్లు అందిస్తున్నాం. పూజారులు, ఇమాంలు, పాస్టర్లకు ఆర్థికసాయం చేస్తున్నాం. విద్యారంగంలో ముస్తాబు, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ తదితర విధానాలు అమలు చేస్తున్నాం' అని సీఎం పేర్కొన్నారు.

## పోలవరం-నల్లమలసాగర్‌పై... రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదు

పిటిషన్‌పై ఈ నెల 5న విచారించినప్పుడే సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం దాని విచారణార్హతపై అనుమానం వ్యక్తంచేసింది. కావాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించింది. ఆ సూచనను పరిశీలించి అభిప్రాయం చెప్పడానికి వారం రోజుల గడువు ఇవ్వాలని తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్‌సింఘ్వీ కోరడంతో ధర్మాసనం కేసు విచారణను 12వ తేదీకి వాయిదా వేసింది. దాని ప్రకారం సోమవారం విచారణ ప్రారంభమైన వెంటనే అభిషేక్‌సింఘ్వీ జోక్యం చేసుకుంటూ తాము దాఖలు చేసిన పిటిషన్‌ను ఆర్టికల్ 32కింద విచారణకు స్వీకరించవచ్చని ధర్మాసనానికి విన్నవిస్తూ సంబంధిత వాదనలను లిఖితపూర్వకంగా సమర్పించారు. తమ నోట్‌ను పరిశీలించాక మీరు ఏ అభిప్రాయం వ్యక్తంచేస్తే దాని ప్రకారం నడుచుకుంటామని విన్నవించారు. "ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన పిటిషన్‌ను ఎందుకు విచారణకు స్వీకరించాలన్న కారణాలను ఇందులో వివరించాం. గోదావరి ట్రైబ్యునల్ 1979–80లో ఆవిర్భయ్యే నీటితో కలిపి ఏపీకి 484.5 టీఎంసీలు కేటాయించింది. వరద నీరనో, ఇంకో పేరో చెప్పి అంతకుమించి నీటిని మళ్లించడానికి ప్రయత్నిస్తే అది చట్టవిరుద్ధమవుతుంది. అప్పుడు ఆర్టికల్ 32కింద జోక్యం చేసుకోవడానికి కోర్టుకు అధికారం ఉంటుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమకు కేటాయించిన టీఎంసీలకు మించి నీటిని వాడుకోవడానికి అవసరమైన మౌలిక వసతులను సమకూర్చుకుంటోంది. ఇవన్నీ ఆర్టికల్ 32కిందికి వచ్చే అంశాలే. అలాగే విభజన చట్టంలోని సెక్షన్ 84(3)(ఐఐ), 85(8)(డి)లను ఏపీ బహిరంగంగా ఉల్లంఘిస్తోంది. ఆంధ్రప్రదేశ్ చేపట్టే ప్రాజెక్టులు అంతర్రాష్ట్ర అంశాలపై ప్రభావం చూపేట్లయితే తప్పనిసరిగా జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ, జలశక్తి శాఖ, పోలవరం ప్రాజెక్టు అథరిటీ, ఎపెక్స్ కౌన్సిల్, కేంద్ర పర్యావరణ అటవీశాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని ఈ సెక్షన్లు చెబుతున్నాయి" అని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. అప్పుడు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ జోక్యం చేసుకుంటూ "మీరు ఈ సెక్షన్లలోని అంశాలను సవాల్ చేయడం లేదు. ఆంధ్రప్రదేశ్ కొన్ని చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘిస్తోందని చెప్పడానికి మాత్రమే ఈ సెక్షన్లను ఉదాహరణగా చూపుతున్నారు. చట్ట ప్రకారం కేటాయించిన నీటికి మించి వాడుకోవడానికి ఏపీ ప్రయత్నిస్తోందని చెబుతున్నారు కదా" అని ప్రశ్నించారు. అందుకు అభిషేక్‌సింఘ్వీ బదులిస్తూ అది తమ వాదనల్లో ఒక భాగం మాత్రమేనని, మొత్తంగా ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్‌కు విచారణార్హత ఉందన్నదే తమ ప్రధాన అభిప్రాయమన్నారు. కేంద్ర జలసంఘం 2017, 2025లలో జారీ చేసిన మార్గదర్శకాలను ఆంధ్రప్రదేశ్ పూర్తిగా ఉల్లంఘిస్తోందన్నారు. సివిల్‌సూట్‌లో చాలా పరిమితులు ఉంటాయన్నారు. అందుకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ "సివిల్ సూట్‌కు విస్తృతి ఎక్కువగా ఉంటుంది. అక్కడ సాక్ష్యాధారాలను లోతుగా పరిశీలించవచ్చు" అని అన్నారు. జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి జోక్యం చేసుకుంటూ "గోదావరి ట్రైబ్యునల్ అవార్డులో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతోపాటు మహారాష్ట్ర, కర్ణాటకలూ వస్తాయి. మీ రిట్ పిటిషన్‌లో అవి పార్టీలుగా లేవు. సివిల్ సూట్‌లో ఇలాంటి వాటన్నింటినీ సంపూర్ణంగా పరిగణనలోకి తీసుకోవడానికి వీలవుతుంది" అని పేర్కొన్నారు. దాంతో "ఇప్పుడు మేం ఈ పిటిషన్‌ను ఉపసంహరించుకొని, వెంటనే సివిల్ సూట్ దాఖలు చేస్తాం. అది ఇప్పటికే దాదాపు తయారైంది. సూట్‌పైనా ప్రతివాదులు సాంకేతిక కారణాలతో అభ్యంతరాలు వ్యక్తంచేస్తే న్యాయమూర్తులే దాఖలు చేయాలని సూచించారంటూ మేం చెబుతాం. ఎందుకంటే మేం అన్నిచోట్లా పరిష్కారాలు లేనివారిగా మిగిలిపోలేం" అంటూ సింఘ్వీ విన్నవించారు. జస్టిస్ సూర్యకాంత్ జోక్యం చేసుకుంటూ పిటిషన్‌కు విచారణార్హత లేదని ప్రతివాదులు వ్యక్తంచేసిన అభ్యంతరంపై ఇక్కడ విన్నట్లుగానే అక్కడా వినాల్సి ఉంటుందన్నారు. అభ్యంతరాలు వ్యక్తం చేసే హక్కు అందరికీ ఉంటుందన్నారు. అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతూ... అలాగైతే కోర్టు సూచన మేరకు మేం ఉపసంహరించుకుంటున్నామని, తర్వాత సివిల్‌సూట్ దాఖలు చేస్తామని ఉత్తర్వుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. ఆ వినతిపై ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం వ్యక్తంచేశారు. కోర్టు చెప్పడంతోనే సివిల్ సూట్ దాఖలు చేశామని వారు ముందస్తు ఉత్తర్వులు (అడ్వాన్స్ రూలింగ్) కోరుతున్నారని, అలా చేయకూడదన్నారు. అందుకు జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ తాము ఎవరివైపూ ఎలాంటి అడ్వాన్స్ రూలింగ్ ఇవ్వడంలేదని నవ్వుతూ అన్నారు. సింఘ్వీ జోక్యం చేసుకుంటూ అలాగైతే ఎలాంటి అభిప్రాయాలూ వ్యక్తం చేయకుండా పిటిషన్ ఉపసంహరించుకోవడానికి తమకు అనుమతివ్వాలని ధర్మాసనానికి విన్నవించారు. ఇందులో సున్నితాంశాలు ఇమిడి ఉన్నందున డిస్మిస్ చేసినట్లు పేర్కొనవద్దని కోరారు. జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ "పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్లుగా భావిస్తూ డిస్మిస్ చేస్తున్నాం (డిస్మిస్డ్ యాజ్ విత్‌డ్రాన్). అయితే పిటిషనర్ రాష్ట్రం తగిన పరిష్కారాలు అందుకోవడానికి చట్టప్రకారం అన్ని వివాదాస్పద అంశాలు ప్రస్తావించడానికి స్వేచ్ఛనిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఉత్తర్వుల్లో పేర్కొన్న డిస్మిస్డ్ అన్న పదాన్ని తొలగించి డిస్పోజ్డ్ ఆఫ్ అని చేర్చాలని సింఘ్వీ విన్నవించగా... అందుకు ప్రధాన న్యాయమూర్తి అంగీకరించారు.

## జిల్లాల పునర్విభజనకు కమిషన్

మొదటి పేజి తరువాయి




గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన అప్పులను, తప్పులను కప్పిపుచ్చుకుంటూ వెళ్తున్నాం. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపు మొత్తాన్ని పెంచుతాం. గతంలో మీకు వేతనాలు ఎప్పుడొచ్చేవి.. నేను వచ్చాక ఎలా వస్తున్నాయో గమనించాలి. ఉద్యోగుల డీఏ దస్త్రాలపై సంతకం పెట్టి ఇక్కడికి వచ్చాను. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి రూ.కోటి బీమా ఇవ్వాలని నిర్ణయించాం. మీ ఆరోగ్య భద్రత పథకంపైనా చర్చిస్తున్నాం. గతంలో బకాయిలకు సంబంధించి నెలకు రూ.200 కోట్లు ఇచ్చేవారు కాదు.. ఇప్పుడు రూ.750 కోట్లు ఇస్తున్నాం. ప్రభుత్వోద్యోగులకు రూ.12 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి బకాయిల చెల్లింపు పెంచుతాం. ఆదాయం పెంచుకోవడానికి పన్నులు పెంచాల్సిన అవసరం లేదు. జీఎస్టీ, ఎక్సైజ్, ఇసుక, భూమి తదితరాల్లో అవకతవకలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టాలి. నగరాల్లో ఇంటి పన్ను సరిగ్గా వసూలు చేస్తే ఆర్థిక పరిస్థితే మారుతుంది. దేశంలోనే ఆదర్శంగా ఉండేలా టీజీఓలు హైదరాబాద్‌లో కార్యాలయం నిర్మించుకోవాలి.

ఉద్యోగులే ప్రభుత్వ సారథులు.. వారధులు

గత ప్రభుత్వం పదవీ విరమణ వయసు పెంచడం వల్ల ఉద్యోగులకు చెల్లించని రూ.11 వేల కోట్ల భారాన్ని మాకు ఇచ్చి వెళ్లారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు రూ.42 వేల కోట్లు.. సింగరేణి, విద్యుత్తుశాఖ.. ఇలా మొత్తం 1.11 లక్షల కోట్ల బకాయిలు.. వీటికి బ్యాంకు రుణాలు అదనం. అందుకే అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రవేశపెట్టాం. ప్రభుత్వం నడవాలంటే ప్రతి నెలా రూ.30 వేల కోట్లు అవసరం. కొన్ని పథకాలను పక్కనబెట్టినా రూ.22,500 కోట్ల ఖర్చు ఉంటుంది. ఆదాయం మాత్రం రూ.18 వేల కోట్లే. ప్రభుత్వంలో ఉన్న 200 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరు. 10.50 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులే నడిపిస్తారు. ఈ సర్కారు వచ్చిన తర్వాత మారింది కేవలం 15 మంది మంత్రులే. ఉద్యోగులు అప్పటివారే ఉన్నారు. వారే ప్రభుత్వ సారథులు, వారధులు. వారి సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యమిస్తాం.

'అంతులేని కథ' సినిమాలా నా పరిస్థితి..

ముఖ్యమంత్రి అయిన రెండేళ్లలో ఒక్కరోజు కూడా నేను సెలవు తీసుకోలేదు. నేను చిన్నప్పుడు అంతులేని కథ సినిమా చూశా. అందులో జయప్రద కుటుంబ బాధ్యతల కారణంగా తన ఆనందాన్ని పక్కనపెట్టి కష్టపడుతూనే ఉంటుంది. నేను కూడా సీఎం పదవి వస్తే సంతోషంగా ఉండొచ్చని అనుకున్నా. ఇప్పుడు మరింత బాధ్యత పెరిగింది. అంతకుముందు పార్టీ అధ్యక్షుడిగా 12 గంటలు పనిచేస్తే చాలు. ఇప్పుడు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవడం లేదు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, కోశాధికారి సహదేవ్, సహాధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## మన జెన్-జెడ్‌లో ఎంతో సృజనాత్మకత నిండి ఉంది

మొదటి పేజి తరువాయి



'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ వేదికను స్థాపించినట్లు తెలిపారు. వినూత్న ఆలోచనలు, లక్ష్యాలు, ఉత్సాహంతో దేశ నిర్మాణంలో జెన్–జెడ్ ముందు వరుసలో ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో యువత కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను తీసుకువచ్చిందని చెప్పారు. ఈ క్రమంలోనే దేశంలో స్టార్టప్ విప్లవం ఊపందుకుందని అన్నారు. గత దశాబ్ద కాలంలో ప్రారంభించిన సంస్కరణల పరంపర ఇప్పుడు సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా మారిందని, వీటికి కేంద్ర బిందువు యువతే అని ఆయన స్పష్టం చేశారు. దేశ యువతకు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య భాగస్వామ్యాన్ని సులభతరం చేయడానికి 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ వేదికను రూపొందించారు. ఈ నెల 9 నుంచి 12 వరకు నిర్వహించిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ణ కార్యక్రమాల్లో దేశవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా యువత పాల్గొన్నారు.

## ఇస్రో 'నమ్మకానికి' అగ్నిపరీక్ష!

మొదటి పేజి తరువాయి



పీఎస్ఎల్‌వీ విజయపరంపర కొనసాగేలా చూడటం ఇప్పుడు ఇస్రో ముందున్న లక్ష్యం.

ఎన్నో విజయాలు..

పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్‌వీ) 1993లో అందుబాటులోకి వచ్చింది. ఈ రాకెట్‌తో చేపట్టిన ప్రయోగాలు వరుసగా 50కిపైగా విజయవంతమయ్యాయి. నేవిగేషన్, భూపరిశీలన ఉపగ్రహాలు, చంద్రయాన్–1, మంగళయాన్ వ్యోమనౌకలను ఇదే రోదసిలోకి మోసుకెళ్లింది. పెద్ద సంఖ్యలో విదేశీ శాటిలైట్లను కక్ష్యలో ప్రవేశపెట్టింది. 2017లో ఒకేసారి 104 ఉపగ్రహాలను ప్రయోగించి చరిత్ర సృష్టించింది. తాజా ప్రయోగంతో కలుపుకొని ఇప్పటివరకూ 64సార్లు ఈ రాకెట్‌ను ప్రయోగించగా.. అందులో నాలుగుసార్లు మాత్రమే ఇది విఫలమైంది.

వరుసగా రెండు ఎదురుదెబ్బలు

2025 మే 18న పీఎస్ఎల్‌వీ–సి61 ద్వారా చేపట్టిన ఈవోఎస్–09 అనే నిఘా ఉపగ్రహ ప్రయోగం విఫలమైంది. ఆ తర్వాత ఇప్పుడు పీఎస్ఎల్‌వీ–సి62 వైఫల్యం చెందడంతో 8 నెలల వ్యవధిలో వరుసగా రెండు వైఫల్యాలను చవిచూడాల్సి వచ్చింది. ఆ రెండూ రాకెట్ మూడో దశలోనే చోటుచేసుకోవడం గమనార్హం. లోపం డిజైన్‌లోనా.. తయారీలోనా.. నాణ్యత నియంత్రణలోనా అన్నది నిపుణులు శోధించాల్సి ఉంది.

పీడనం పడిపోయి..

పీఎస్ఎల్‌వీ నాలుగు దశల రాకెట్. ఇందులో రెండేసి చొప్పున ఘన, ద్రవ దశలు ఉన్నాయి. తాజా ప్రయోగంలో మూడో దశ వరకూ రాకెట్ పనితీరు బాగానే ఉంది. ఆ దశ దాదాపుగా ముగిసిపోతున్న తరుణంలో సమస్య ఉత్పన్నమైంది. వాహకనౌక దారిమళ్లుతున్నట్లు టెలిమెట్రీ తెరలు చూపాయి. ఇంతలోనే రాకెట్ నియంత్రణ కోల్పోయి, అనూహ్యంగా బొంగరంలా గిరిగిరా తిరగడం మొదలైంది. శూన్యంలో.. గంటకు 8వేల కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే సమయంలో చిన్నపాటి ఊగిసలాట వల్ల కూడా రాకెట్ నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. పీఎస్ఎల్‌వీ–సి62 విషయంలోనూ ఇదే జరిగింది. నాజిల్ జాయింట్‌లో ఒకవైపు నుంచి గ్యాస్ లీక్ కావడం వల్ల రాకెట్ తిరిగిపోయి ఉంటుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఘన ఇంధన మోటర్ చాంబర్‌లో పీడనం పడిపోవడంతో.. రాకెట్ ముందుకు సాగడానికి అవసరమైన శక్తి లభించలేదని ప్రాథమిక విశ్లేషణలో వెల్లడైంది. దీంతో అది ఉపగ్రహాలను నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టలేని పరిస్థితి ఉత్పన్నమైంది. గత ఏడాది పీఎస్ఎల్‌వీ–సి61 వైఫల్యానికీ ఇదే పీడన సమస్య కారణమైంది.

నిఘా సామర్థ్యానికి ఎదురుదెబ్బ

తాజా వైఫల్యం వల్ల అన్వేష ఉపగ్రహాన్ని కోల్పోవడం రక్షణ నిఘా సామర్థ్యానికి పెద్ద నష్టం. ఇది హైపర్‌స్పెక్ట్రల్ నిఘా ఉపగ్రహం. సాధారణ ఆప్టికల్ ఇమేజింగ్ ఉపగ్రహాలు పసిగట్టలేని అంశాలనూ ఇది పట్టుకోగలదు. భూ ఉపరితలంపై సూర్యకాంతి పడినప్పుడు భిన్న వస్తువులు (నేల, నీరు, లోహాలు, చెట్లు, కాంక్రీటు నిర్మాణాలు వంటివి) భిన్న తరంగదైర్ఘ్యాల్లో దాన్ని పరావర్తనం చెందిస్తాయి. అన్వేషలోని హైపర్‌స్పెక్ట్రల్ సెన్సర్ వీటిని ఒడిసిపడుతుంది. వాటిని వర్గీకరించి, అవి ఏ పదార్థాలతో తయారయ్యాయన్నది గుర్తిస్తుంది. జాతీయ భద్రత, సరిహద్దుల పర్యవేక్షణ, వ్యూహాత్మక మ్యాపింగ్ సేవలను ఇది అందిస్తుంది. కృత్రిమ ఆకులతో కూడిన కమోఫ్లాజ్ తెరల మాటున దాచి ఉంచే శత్రు ట్యాంకులు, శతఘ్నులను పసిగడుతుంది. నీటి నాణ్యత, నేల తీరుతెన్నులు, పంటల ఆరోగ్యం, పట్టణ ప్రణాళిక వంటివాటిని కూడా విశ్లేషిస్తుంది.

అంకుర పరిశ్రమలపై ప్రభావం..

పీఎస్ఎల్‌వీ–సి62లో విశ్వవిద్యాలయాలు, అంకుర పరిశ్రమలకు చెందిన క్యూబ్‌శాట్‌లు, చిన్న ఉపగ్రహాలున్నాయి. కమ్యూనికేషన్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), భూపరిశీలన, ఏఐ ప్రాసెసింగ్, రేడియేషన్ డేటా సేకరణ, కక్ష్యలో ఉపగ్రహాలకు ఇంధనం నింపడం వంటి అవసరాలకు ఇవి ఉపయోగపడాల్సింది. ఇవన్నీ కొంతకాలానికి భూవాతావరణంలోకి తిరిగి ప్రవేశించి, తారాజువ్వల్లా మండిపోతాయి.

# శివ యాదవ్ కు లక్ష్మారెడ్డి పరామర్శ

## మొహబత్ నగర్ లో కాంగ్రెస్ కార్యకర్త ఇంట్లో కేఎల్ఆర్





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని మొహబత్ నగర్ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ... పార్టీ కోసం నిరంతరం శ్రమించే యువ నాయకుడు, దివ్యాంగుడు శివ యాదవ్ ను పరామర్శించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇటీవల మూడు చక్రాల బండి స్లీప్ కావటంతో మణికట్టు వద్ద గాయమైనది. కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కిచ్చెన్నగారు... శివ యాదవ్ నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో శివ యాదవ్ బాగా కష్టపడి పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశారని కేఎల్ఆర్ కితాబు ఇచ్చారు.త్వరగా కోలుకోవాలని... మళ్లీ పార్టీకి తనదైన సేవ చేయాలని యాదవ్ ను లక్ష్మారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జంబియా జాతీయ అసెంబ్లీ స్పీకర్ నెల్లీ బుటేట్ కషుంబా ముట్టిని, ఆమె బృందనికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఘన స్వాగతం



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: న్యూఢిల్లీ పర్యటనకు వచ్చిన జాంబియా జాతీయ అసెంబ్లీ స్పీకర్ నెల్లీ బుటేట్ కషుంబా ముట్టిని, ఆమె ప్రతినిధి బృందాన్ని మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి హృదయపూర్వకంగా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, కామన్వెల్త్ శాసనసభల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం, పాలన, శాసన విధానాలలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడం లక్ష్యంగా ఉన్న ఒక ముఖ్యమైన వేదిక అయిన కామన్వెల్త్ స్పీకర్లు, అధ్యక్షత వహించే అధికారుల 28వ సమావేశంలో పాల్గొనడానికి ప్రతినిధి బృందం భారతదేశాన్ని సందర్శిస్తోందని, అందులో భాగంగా ఢిల్లీకి వచ్చిన జాంబియా జాతీయ అసెంబ్లీ స్పీకర్ నెల్లీ బుటేట్ కషుంబా ముట్టిని, వారి ప్రతినిధుల బృందాన్ని భారత దేశం తరుపున తాను స్వాగతం పలికినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

# నాలుగోసారి వాత తప్పదు

## ఒళ్లంతా విషం నింపుకొని బీఆర్ఎస్ నేతలు కారుకూతలు కూస్తున్నారు

## అప్పటి 'ప్రభువుల'కు ప్రజలే బుద్ధి చెబుతారు : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## అశ్వారావుపేటలో కాంగ్రెస్ సర్పంచుల సన్మాన సభలో బి ఆర్ ఎస్ పార్టీ పై ధ్వజం



అశ్వారావుపేట, నేటి శుభోదయ ::: అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా, గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లుమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం



చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు ఆనందంగా పండుగ జరుపుకోవాలి

## కైట్ ఫెస్టివల్ లో జాగ్రత్తలు పాటించాలి .

## లేమూర్ గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని లేమూరు గ్రామంలో.. గ్రామ సర్పంచ్ ఎలుక మెఘనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు పతంగులు ఎగరవేసే సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని లేమూరు గ్రామ సర్పంచ్ ఎలుక మేఘనాథ్ రెడ్డి కోరారు. ముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజను ఉపయోగించకుండా, సాధారణ దారంతోనే భద్రంగా పతంగులు ఎగరవేయాలని సూచించారు. అలాగే విద్యుత్ వైర్లు, భవనాల సమీప ప్రాంతాలకు దూరంగా ఉండి పతంగులు ఎగరవేయాలని, చిన్నారులను పెద్దలు తప్పనిసరిగా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు. అందరూ జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా, ప్రశాంతంగా, ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకుందాం అని విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు.

# చెడు అలవాట్లను వదిలివేసి శక్తిని స్వాగతించడం భోగి పేరు "భోగం"

## భోగి అంటే రైతులకు చక్రం ముగింపు= కొత్త పంటలకు ఆశలు కలిగించే సమయం

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): భోగి పండుగ అనేది దక్షిణ భారతదేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు మరియు కర్ణాటకలలో జరుపుకునే ముఖ్యమైన సంప్రదాయ పండుగ. ఇది సంక్రాంతి (మకర సంక్రాంతి) పండుగలో మొదటి రోజు, మరియు పొంగల్ పండుగలో భాగం. 2026లో భోగి జనవరి 14వ తేదీన జరుపుకుంటారు, మరియు ఇది పాతదాన్ని వదిలేసి కొత్త జీవితాన్ని స్వాగతించడాన్ని సూచిస్తుంది. ఈ పండుగ హిందూ సంప్రదాయాలలో రైతులు మరియు కుటుంబాలకు ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉంటుంది, ఎందుకంటే ఇది పంటల సమృద్ధికి కృతజ్ఞతలు తెలిపే సమయం.

### చరిత్ర మరియు ప్రాధాన్యత

భోగి పండుగ హిందూ పురాణాలతో ముడిపడి ఉంది. ఇది శీతాకాలం ముగింపును మరియు ఉత్తరాయణం (సూర్యుడు ఉత్తర దిశకు ప్రయాణం) ప్రారంభాన్ని సూచిస్తుంది. పురాణాల ప్రకారం, భోగి రోజున ఇంద్రుడు (వర్షాల దేవుడు)ను పూజిస్తారు, ఎందుకంటే ఆయన పంటలకు వర్షాలు కురిపించి సమృద్ధిని ఇస్తాడు. రైతులకు భోగి అంటే ఒక వ్యవసాయ చక్రం ముగింపు మరియు కొత్త పంటకు ఆశలు కలిగించే సమయం. ఈ పండుగ సాంస్కృతికంగా కుటుంబ ఐక్యత, శుభ్రత మరియు పర్యావరణ సమతుల్యతను ప్రోత్సహిస్తుంది. పాత ఆలోచనలు, చెడు అలవాట్లు మరియు అనవసర వస్తువులను వదిలేసి, సానుకూల శక్తిని స్వాగతించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. భోగి పేరు "భోగం" (ఆనందం లేదా వినోదం) నుండి వచ్చింది, మరియు ఇది శీతాకాలం ముగింపును జరుపుకునే ఉత్తర భారతదేశంలోని లోహ్రి పండుగతో సమానంగా ఉంటుంది.



### ఆచారాలు మరియు సంప్రదాయాలు

భోగి రోజున ప్రజలు తెల్లవారుజామునే లేచి ఇంటిని శుభ్రం చేస్తారు. ముఖ్యమైన ఆచారాలు ఇలా ఉంటాయి:

భోగి మంటలు (బొంఫైర్) పాత చెక్కలు, పాత వస్తువులు మరియు అనవసర వస్తువులను కాల్చి, పాతదాన్ని నాశనం చేసి కొత్తదాన్ని స్వాగతిస్తారు. ఈ మంటలు చలిని తరిమికొట్టడానికి మరియు సానుకూల శక్తిని తీసుకురావడానికి ఉపయోగపడతాయి. కుటుంబ సభ్యులు మంటల చుట్టూ చేరి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తారు.

### పిల్లలపై రెగ్గు పండ్లు చల్లడం:

పిల్లలను చెడు దృష్టి నుండి రక్షించడానికి రెగ్గు పండ్లు, నాణేలు మరియు ఇతర చిన్న వస్తువులను వారిపై చల్లుతారు. ఇది ఒక ముఖ్యమైన సంప్రదాయం, మరియు పిల్లలు దీనిని ఆనందంగా ఆస్వాదిస్తారు.

### పూజలు మరియు డెకరేషన్లు

ఇంటి ముందు రంగవల్లులు (ముగ్గులు) వేస్తారు. ఇంద్రుడికి పూజ చేసి, ప్రసాదాలు సమర్పిస్తారు. ఇంటిని శుభ్రం చేసి, కొత్త బట్టలు ధరిస్తారు.

### వంటలు మరియు భోజనాలు

భోగి రోజున ప్రత్యేక వంటలు చేస్తారు. పొంగల్, ఉగాది పచ్చడి వంటి తియ్యని మరియు కారంగా ఉండే పదార్థాలు తయారు చేస్తారు. ఇది సంక్రాంతి పండుగలో భాగం కాబట్టి, ఆ తర్వాత రోజులలో పొంగల్, కానుకలు జరుపుకుంటారు. భోగి పండుగ గ్రామీణ ప్రాంతాలలో మరింత ఉత్సాహంగా జరుపుకుంటారు, ఎందుకంటే రైతులు పంటలకు కృతజ్ఞతలు చెప్పుతారు.నగరాలలోకూడా ఈ సంప్రదాయాలు కొనసాగుతున్నాయి, కానీ పర్యావరణ కాలుష్యం కారణంగా మంటలు తక్కువగా కాలుస్తున్నారు. ఈ పండుగ జరుపుకోవడం ద్వారా మనం మన సంస్కృతిని మరియు సంప్రదాయాలను కాపాడుకుంటాం. (జనవరి 14, 2026) భోగి కాబట్టి, మీకు భోగి శుభాకాంక్షలు! సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

# శ్రీరాం నగర్ ఎల్ ఐ జి ఫ్లాట్లకు జనవరి 20 వరకు దరఖాస్తుల స్వీకరణ

## 23 వ తేదీన లాటరీ ద్వారా కేటాయింపు

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక శ్రీరాం నగర్ లో సుప్రభాత్ ఇన్ ఫ్రా ప్రాజెక్టు వారి భాగస్వామ్యంతో హౌసింగ్ బోర్డు నిర్మించిన ఎల్ ఐ జి ఫ్లాట్ల కోసం జనవరి 20 వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామని, 23 వ తేదీన లాటరీ ద్వారా కేటాయిస్తామని హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ జి.వి.రమణా రెడ్డి తెలిపారు. ఈ ఫ్లాట్లను అల్పాదాయ వర్గాల ప్రజలకు మాత్రమే కేటాయించాలన్న ప్రభుత్వం నిర్ణయం మేరకు, ప్రజల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ డిసెంబర్ నెలలో నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ నెల 10 వ తేదీన వీటికి లాటరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ అనివార్య కారణాల వల్ల వాయిదా వేశారు. ఈ ప్రాజెక్టు లోని ఎల్ ఐ జి ఫ్లాట్లకు సంబంధించిన అప్రోచ్ రోడ్డు విషయంలో ఏర్పడిన సమస్య కారణంగా , అనేక మంది దరఖాస్తు చేయడానికి ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలో ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసి, సుప్రభాత్ ప్రాజెక్టు నుంచే ఎల్ ఐ జి బ్లాక్ లకు రాకపోకలు సాగించేందుకు వీలుగా, కొన్ని కట్టడాలను అధికారులు కూల్చి వేశారు. ఈ ఫ్లాట్లకు సంబంధించిన ప్రధానమైన సమస్య పరిష్కారమైనందున,తాజాగా అర్హులైన వారి నుండి మరోసారి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని చీఫ్ ఇంజనీర్ పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు జనవరి 20 వరకు మీ - సేవా కేంద్రాల్లో తమ దరఖాస్తులను సమర్పించవచ్చన్నారు. కేటాయింపు ప్రక్రియకు సంబంధించిన లాటరీని బ్లాక్ ల వారీగా కాకుండా ఈ ప్రాజెక్టులోని అన్ని ఫ్లాట్లకు కలిపి ఒకేసారి నిర్వహిస్తామన్నారు. తమకు నచ్చిన బ్లాక్ పేరును దరఖాస్తులో పొందుపరచాల్సిన అవసరం లేదని తెలియచేశారు. సుదీర్ఘ కాలం తరువాత అల్పాదాయ వర్గాల ప్రజల కోసమే ప్రత్యేకంగా అందుబాటులోకి తెచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వీబీ-జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

## సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

## మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు కూడా అమలు చేయాలి

## సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం




వైరా, నేటి శుభోదయ ::: వీబీ--జీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, గ్రామీణ పేదలకు జీవనాధారంగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి, పూర్తి స్థాయిలో అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయం బోడెపూడి భవనంలో డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని కోరారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న పేదలకు కూడా ఉపాధి హామీ పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలు లేక పట్టణ పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి కనీసం 100 రోజుల ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ సిపిఎం శ్రేణులు ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేసి సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, దుగ్గి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, కె. నరేంద్ర, తోట నాగేశ్వరావు, ఏర్పుల రాములు, బాదావత్ శ్రీనివాస్, బోయినపల్లి శ్రీనివాసరావు, మాంగంటి తిరుమలరావు, తూము సుధాకర్, వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాప్ లో బియ్యం కేంద్ర ప్రభుత్వం ది.సోకు మాత్రం రాష్టానిది

## రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): రాష్ట్రంలో రేషన్ షాపుల గురించి కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి సరికాదని పేర్కొన్నారు,రేషన్ షాప్ లలో ఇస్తున్నటువంటి బియ్యం కేంద్ర ప్రభుత్వానిది 5 కిలోల బియ్యం, రాష్ట్ర వాట కేవలం 1కిలో మాత్రమే. ఈరోజు రేషన్ షాప్ లో బ్యాగుల పంపిణీ చేస్తున్నారు అందులో కేవలం ముఖ్యమంత్రి ఫోటో, ఉత్తంకుమార్ రెడ్డి ఫోటో మరియు ఉప ముఖ్యమంత్రి ఫోటోలు మాత్రమే పెట్టడం కరెక్ట్ కాదని హెచ్చరిస్తున్నాం రేషన్ షాపులలో నరేంద్ర మోడీ గారి ఫోటో పెట్టాల్సిందే అని కూడా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో తగిన పరిణామాలు మీరు ఎదుర్కోవాల్సి వస్తుందని కూడా హెచ్చరిస్తున్నాం. రైతులను మభ్యపెట్టి రైతుబంధు ఎగనాము పెట్టిన నీకు మున్సిపల్ ఎలక్షన్లలో తగిన గుణపాఠం చెప్తారని కూడా హెచ్చరిస్తున్న ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది**

# పోలింగ్ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో పోలింగ్ కేంద్రాలు చేర్పులు, మార్పులపై మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, పట్టణ నాయకులు కొంగర సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు వైరా మున్సిపాలిటీలోని 20 వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలను సమగ్రంగా పరిశీలించారు. అందులో 5, 6, 9 వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాలు ప్రజలకు దూరంగా ఉండేలా ప్రతిపాదించబడినట్లు గుర్తించి, అలా చేస్తే ఓటర్లకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రత్యేకించి 5, 6, వార్డుల పరిధిలో సుందరయ్య నగర్, ఇందిరమ్మ కాలనీ, రాజశేఖర్ నగర్ ప్రాంత ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా అక్కడే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేని చోట, ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేటు విద్యాసంస్థల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. సీపీఎం ప్రతిపాదనలపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ గురులింగం మాట్లాడుతూ 5, 6 వార్డుల పోలింగ్ కేంద్రాల విషయాన్ని ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించి, పోలింగ్ కేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ రవిచంద్రను సత్కరించిన ట్రాన్స్ కో ఎస్ఈ



ఖమ్మం, నేటి శుభోదయ ::: బుర్హాన్ పురంలోని తన క్యాంపు కార్యాలయం లో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను మంగళవారం ఖమ్మం ట్రాన్స్ కో ఎస్ఈ శ్రీనివాసచారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మల్లు భట్టి విక్రమార్క స్వయంగా పంపిన దసరా శుభాకాంక్షల లేఖ ను అందజేశారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, వినియోగదారులకు అందిస్తున్న సౌకర్యాలను ఆ లేఖ లో వివరించారు.అనంతరం ఎస్ఈ తన సిబ్బంది తో కలిసి ఎంపీ రవిచంద్ర ను షాలువాతో సత్కరించి, మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏడీఈ నాగార్జున, ఏఈ రవికుమార్ పాల్గొన్నారు.

# మున్సిపల్ ఓటర్లు 51,92,220 మంది

## తుది జాబితా విడుదల చేసిన ఈసీ




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ వేగవంతంగా జరుగుతోంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే రాజకీయ పార్టీలతో సమావేశం, కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ కూడా నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన వార్డుల వారీగా తుది ఓటరు జాబితాను విడుదల చేశారు. ఎన్నికలు నిర్వహించే 117 మున్సిపాలిటీలు, ఆరు మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించిన ఓటర్లు 51,92,220 మంది ఉన్నారు. వీరిలో మహిళలు 25,37,136, పురుషులు 26,54,453, ఇతరులు 631 మంది ఉన్నారు. దీంతోపాటు పోలింగ్ కేంద్రాల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను మంగళవారం విడుదల చేయనున్నారు. ఈనెల 16న ఫైనల్ ఓటరు లిస్టును ప్రచురించనున్నారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే 117మున్సిపాలిటీలు, ఆరు మున్సిపల్ కార్పొరేషన్లలో 2011 జనాభా లెక్కల ప్రకారం 57,41,111 మంది ఉన్నారు. వీరిలో ఎస్టీలు 2,46,764 మంది, ఎస్సీల జనాభా 7,75,653 మంది ఉన్నారు. అయితే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన ఖరారు చేయనున్నారు. బీసీల రిజర్వేషన్లను మాత్రమే డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఆధారంగా ఖరారు చేయనున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఇక, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్టార్ క్యాంపెయినర్ల లిస్టు ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీచేసింది. దీనికి సంబంధించిన లెటర్ ను అన్ని రాజకీయ పార్టీలకు పంపించింది. ఎన్నికల నోటిఫికేషన్ కు ముందుగానే ఎన్నికల ప్రచారంలో పాల్గొనే స్టార్ క్యాంపెయినర్లను లిస్టు అందజేయాలని కోరింది. అయితే స్టార్ క్యాంపెయినర్ కు సంబంధించిన బయోడేటాతో పాటు ఏదైనా ఐడెంటి కార్డుతో కూడిన కాపీని అందజేయాలని కోరింది. దీంతో పాటు స్టార్ క్యాంపెయినర్ వినియోగించే వాహనానికి సంబంధించిన పాస్ కూడా జారీ చేయనున్నారు. అయితే, రాష్ట్ర ఎన్నికల సంఘంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు 20 మంది, ఎన్నికల సంఘంలో రిజిస్ట్రర్ కాని రాజకీయ పార్టీలకు ఐదు మందికి మాత్రమే అవకాశమున్నట్టు ఎన్నికల సంఘం పేర్కొన్నది. స్టార్ క్యాంపెయినర్‌లకు సంబంధించిన ప్రచారంలో పోటిచేసే అభ్యర్థి ఉన్నా, అభ్యర్థి లేకపోయినా ఆయనకు సంబంధించిన బ్యానర్, పోస్టర్, కరపత్రాలు ఉన్నా ఈ ఖర్చును అభ్యర్థి ఖాతాలో జమచేయనున్నట్టు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# కట్టా గాంధీ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

## మంచి ప్రజా నాయకుడిని కోల్పవడం బాధాకరం

## కట్టా పూర్ణ, కట్టా సుధీర్ ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ మృతి పట్ల ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. గాంధీ మరణ వార్త తెలియగానే వారి కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందు లతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. కమ్యూనిస్ట్ యోధుడుగా గాంధీ ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని భౌతికంగా మన మధ్య లేకపోయినా మధిర ప్రజల మనసుల్లో చిరస్థాయిగా ఉంటారని కొనియాడారు. మధిర రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నిత్యం బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన మంచి ప్రజా నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సకల శుభాలను ప్రసాదించే ' పెద్ద పండుగ ' సంక్రాంతి

జనవరి 15 మకర సంక్రాంతి



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: తెలుగు రాష్ట్రాలలో అత్యంత వైభవంగా జరుపుకునే ' పెద్ద పండుగ ' సంక్రాంతి సకల శుభములను ప్రసాదిస్తుందని, ఈ పర్వదినం వెనుక వేల సంవత్సరాల చరిత్ర ఉందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. మకర సంక్రాంతి పండుగ విశిష్టత ను సూర్యనారాయణ ఈ పత్రికా ప్రతినిధికి తెలియజేసారు. సూర్యుడు ధనూరాశి నుండి మకర రాశిలోకి ప్రవేశంచటాన్ని మకర సంక్రమణం అంటారని, మకరసంక్రమణ పుణ్యకాలం చాలా పవిత్రమైనదని , అత్యంత ప్రాధాన్యత గలదని ఆయన స్పష్టంచేశారు. సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణం నుండి ఉత్తరం వైపుకు తన ప్రయాణాన్ని ప్రారంభిస్తాడని, దీనినే ఉత్తరాయణ పుణ్యకాలం అంటారని ఆయన తెలిపారు. జ్యోతిశాస్త్రం ప్రకారం మకర రాశికి అధిపతి శని దేవుడని, సూర్యుడు తన కుమారుడైన శని ఇంటికి వెళ్లే రోజే సంక్రాంతి అని, ఈ రోజు తండ్రీ కొడుకుల మధ్య విభేదాలు తొలిగి ఆనందంగా గడుపుతారని పేర్కొన్నారు. సంక్రాంతి ప్రస్తావన ఋగ్వేదం, యజుర్వేదం వంటి గ్రంథల్లో ఉందని, సూర్యుడిని జీవదాత గా ఆరాధించే సంప్రదాయం అప్పటినుంచే మొదలైందని, దక్కన్ ప్రాంతాన్ని పరిపాలించిన శాతవాహనులు సంక్రాంతిని వ్యవసాయపండగ గా ప్రోత్సహించారని, విజయనగర సామ్రాజ్యకాలంలో ఈ పండుగ. మరింత వైభవం గా కళలు, నాట్యప్రదర్శనలతో నిర్వహించబడిందని ఆయన వివరించారు. ఈ పండుగ నాలుగు రోజుల వేడుకని, మొదటి రోజు భోగి నాడు భోగిమంటలు వేస్తారని, రెండవ రోజు సంక్రాంతి ని పంటల పండుగ గా భావిస్తూ కొత్త ధాన్యం ఇంటికి వచ్చే సందర్భంగా రైతులు సూర్యుడికి కృతజ్ఞతలు తెలుపుతూ పొంగలి వండుతారని, మూడవ రోజు కనుమ నాడు వ్యవసాయం లో తమకు తోడుగా వున్న పశువులను పూజిస్తారని, ఎద్దులను, ఆవులను అలంకరించి వాటిపట్ల కృతజ్ఞతలు తెలుపుతారని, నాలుగో రోజును ముక్కనుమ గా పిలుస్తారని ఆయన వివరించారు. ' అయ్యగారికి దండంపెట్టు ' అంటూ గంగిరెద్దులను ఆడించేవారు గొబ్బెమ్మలు, హరినామసంకీర్తన చేసే హరిదాసులు ఈ పండుగలో అంతర్భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. సంక్రాంతి పండుగనాడు నువ్వులు, బెల్లం, కొత్త వస్త్రాలు దానంచేయటం వల్ల పుణ్యం లభిస్తుందని సీనియర్ జర్నలిస్ట్, జ్యోతిష్య పండితులు ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు.

# 30 మంది ఏఈవోల సస్పెన్షన్

## అగ్రివర్సిటీలో 'ప్రశ్నపత్రాల లీకేజీ'పై సీఐడీ విచారణ?

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మూడో సంవత్సరం బీఎస్సీ సెమిస్టర్ పరీక్షల్లో లీకైన ప్రశ్నపత్రాలతో పరీక్షలు రాసిన 30 మంది వ్యవసాయ విస్తరణాధికారు(ఏఈవో)లను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. జగిత్యాలలో 8 మంది, వరంగల్, పాలెంలలో ఐదుగురు చొప్పున, ఆదిలాబాద్‌లో ఇద్దరు, రాజేంద్రనగర్‌లో నలుగురు, సిరిసిల్ల, అశ్వారావుపేటల్లో ముగ్గురి చొప్పున ఏఈవోలపై ప్రభుత్వం వేటు వేసింది. నవంబరులో జరిగిన పరీక్షల సందర్భంగా వరంగల్ కళాశాలలో లీకైన ప్రశ్నపత్రాలను వాట్సప్ గ్రూపుల్లో అందరూ పంచుకొని, ఏఐ పెన్నుల సాయంతో పరీక్షలు రాసినట్లు వర్సిటీ అధికారులు విచారణలో గుర్తించి సదరు ఏఈవోల ప్రవేశాలను రద్దు చేశారు. వారిపై శాఖాపరమైన చర్యలూ తీసుకోవాలని వ్యవసాయశాఖను కోరుతూ లేఖ రాశారు. ఈ క్రమంలోనే వారిని సస్పెండ్ చేస్తూ వ్యవసాయశాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఒకేసారి ఇంతమంది ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేయడం ఇదే ప్రథమం. ప్రభుత్వ ఇన్‌సర్వీసు కోటా కింద ప్రవేశాలు పొంది అక్రమాలకు పాల్పడ్డారనే కారణంతోనే వ్యవసాయశాఖ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### డీజీపీకి రిజిస్ట్రార్ ఫిర్యాదు

లీకేజీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలని వర్సిటీ రిజిస్ట్రార్ విద్యాసాగర్ సోమవారం డీజీపీ శివధర్‌రెడ్డిని కలిసి ఫిర్యాదుపత్రం అందజేశారు. దీనిపై సీఐడీ విచారణ జరుపుతామని, ఒకట్రెండు రోజుల్లో ప్రత్యేక బృందాన్ని పంపుతామని డీజీపీ వెల్లడించారు.

# పంచాయతీ పాలకవర్గం చొరవతో విద్యుత్తు దీపాలతో బోనకల్ గ్రామం కళకళ

**ప్రభుత్వం నుండి పంచాయతీకి నిధులు రాకపోయినా సొంత పెట్టుబడితో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సర్పంచ్ బానోత్ జ్యోతి ,కొండ**

**బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని , ఎలక్ట్రిషన్ గిరిని అభినందిస్తున్న గ్రామ ప్రజలు**




బోనకల్ :: **(నేటి శుభోదయ):** బోనకల్ గ్రామం పంచాయతీ పాలకవర్గం తీసుకున్న సత్వర నిర్ణయాలతో రాత్రివేళల్లో విద్యుత్తు దీపాల వెలుగులతో నూతన శోభను సంతరించుకుంది. గ్రామంలోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, కాలనీలు, బస్టాండ్ పరిసరాలు, దేవాలయాల వద్ద వీధి దీపాలను ఏర్పాటు




చేయడంతో గ్రామం మొత్తం వెలుగులతో కళకళలాడుతోంది. గ్రామంలో చీకటి కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సమిష్టిగా చర్యలు చేపట్టి నూతన వీధి దీపాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇచ్చారు. తక్కువ సమయంలోనే పనులు పూర్తి కావడంతో గ్రామస్థులకు ఉపశమనం లభించింది.





వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రివేళల్లో మహిళలు, వృద్ధులు, విద్యార్థులు నిర్భయంగా సంచరించగలుగుతున్నారు. అలాగే ప్రమాదాలు, దొంగతనాలు తగ్గే అవకాశం ఉందని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న పంచాయతీ పాలకవర్గం చొరవను ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... ప్రభుత్వం నుండి సమయానికి నిధులు రాకపోయినా సొంత పెట్టుబడితో గ్రామ అభివృద్ధి కొరకు పలు కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగానే పూర్తిస్థాయిలో గ్రామంలో వీధి దీపాలు వెలిగించినట్లు వారు పేర్కొన్నారు. వీధి దీపాలు వెలిగించడం కొరకు గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ షేక్ దస్తగిరి అనునిత్యం కష్టపడుతున్నాడని , పంచాయతీ పాలకవర్గం గిరికి అభినందన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని పాలకవర్గ సభ్యులు హామీ ఇచ్చారు.

# 18న వందేళ్ళ సిపిఐ సభ

## మాజీ జడ్ పి టి సి సభ్యులు దొండపాటి



ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: భూమికోసం భుక్తి కోసం సమ సమాజ స్థాపన కోసం సుదీర్ఘ పోరాటాల ద్వారా ప్రజలకు ఫలాలు అందించిన సిపిఐ ఈనెల 18వ తారీకు ఖమ్మంలో వందేళ్ళ సిపిఐ చారిత్రక సభ జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ జడ్ పి టి సి సభ్యులు దొండపాటి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల చిలక గ్రామంలో జరిగిన సిపిఐ సమావేశంలో ఆయన పాల్గొన్ని మాట్లాడా . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం ఉపాధి అవకాశాలు కూలిపోయి పేద ప్రజలు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వైద్యం మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి వారు ఆరోపించారు. ప్రచారాలే ప్రాణాపాయమని భావించి పరిపాలన సాగించడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు గిరిజనలు మహిళలు విద్యార్థులు యువతి యువకులు కార్మికులు పెద్ద ఎత్తున కదిలి జనవరి 18న ఖమ్మం లో జరిగే సిపిఐ సభకు కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బాణావతి భరత్, తోటపల్లి సీతారాములు, గుగులోతు రమేష్, బుఖ్యసక్రు ,భద్ర నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ మొట్టమొదటి ఎయిర్‌సైడ్ రీఫర్ ట్రక్కును ప్రారంభం

## - జీఎంఆర్ ఏరో కార్గో లాజిస్టిక్స్ ఇక కోల్డ్-చైన్ కార్గో హ్యాండ్లింగ్‌లో విప్లవాత్మక మార్పులు

రాజేంద్రనగర్,13 జనవరి(నేటి శుభోదయ): 2026 ఉష్ణోగ్రత నియంత్రిత కార్గో కార్యకలాపాలలో ఒక విప్లవాత్మక మైలురాయిని నెలకొల్పుతూ,హైదరాబాద్ విమానాశ్రయంలో భారతదేశంలోనే మొట్టమొదటి ఎయిర్‌సైడ్ రీఫర్ ట్రక్కును ప్రారంభించినట్లుగా జీఎంఆర్ ఏరో కార్గో,లాజిస్టిక్స్ ప్రకటించింది.ఎయిర్‌సైడ్ రీఫర్ ట్రక్కు అనేది కార్గో టెర్మినల్,విమానం మధ్య ఉష్ణోగ్రతకు స్పందించే





సున్నితమైన కార్గో యొక్క క్లిష్టమైన ఎయిర్‌సైడ్ రవాణా సమయంలో కోల్డ్-చైన్ సమగ్రతను నిర్వహించడానికి ప్రత్యేకంగా ఇంజ నీరింగ్ చేయబడింది.ఇది ర్యాంప్ బదిలీల సమయంలో ఆయా వస్తువులు ఉష్ణోగ్రతలకు గురికావడాన్ని తొలగిస్తుందన్నారు.త్వరగా పాడైపోయే వస్తువులు (పెరిషబుల్స్),ఔషధాలు,బయోలాజికల్ రవాణాలో ఈ అంశం ఒక నిరంతర సవాలుగా ఉంటోంది.o2ళీసి నుండిం25ళీసి వరకు ఉష్ణోగ్రత నియంత్రణ పరిధిని నిర్వహించడం ద్వారా, ఎయిర్‌సైడ్ రీఫర్ ఔషధాలు,తాజా పండ్లు,కూరగాయలు, పువ్వులు, సముద్ర ఆహారోత్పత్తులు,పాల ఉత్పత్తులు,మాంసం,నిర్దిష్ట ఉష్ణోగ్రత నియంత్రణ అవసరమయ్యే ఇతర పెరిషబుల్స్‌తో సహా విస్తృత శ్రేణి ఉత్పత్తులకు తన సేవలను సమర్థంగా అందించగలుగుతుంది.10-టన్నుల పేలోడ్ సామర్థ్యంతో టాటా ఛాసిస్‌పై నిర్మించబడిన ఈ ట్రక్



అధునాతన పీయూఎఫ్ ఇన్సులేషన్‌తో 22 అడుగులు ఐ9 అడుగులు ఐ6.6 అడుగుల అంతర్గత పెట్టెను కలిగి ఉంటుంది.ఇది రెండు లోయర్-డెక్ యూఎల్డీలను కలిగి ఉండి,కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు.విమా నం లోడ్ అయ్యే సమయంలో పలు సార్లు అటూ ఇటూ తిరగడాన్ని తగ్గిస్తుంది.ఈ సందర్భంగా జీహెచ్ఐఏఎల్ సీఈఓ ప్రదీప్ పనికర్ మాట్లాడుతూ..ఈ మార్గదర్శక ఎయిర్‌సైడ్ రీఫర్ ట్రక్ అనేది కార్యాచరణ నైపుణ్యాలు పెంచుకోవడంపట్లమా నిబద్ధతను సూచిస్తుందన్నారు. హైదరాబాద్‌ను ప్రముఖ ప్రపంచ కార్గో హబ్‌లతో సమం చేస్తుందన్నారు. టెర్మినల్ నుండి విమానం వరకు నిరంతర కోల్డ్-చైన్ సమగ్రతను నిర్ధారించడం ద్వారా పెరిషబుల్,ఫార్మాస్యూటికల్ లాజిస్టిక్స్‌లో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తున్నాం.ప్రపంచ ఫార్మా తయారీ,పెరిషబుల్ వస్తువుల కేంద్రంగా భారతదేశం యొక్క పెరుగుతున్న పాత్రకు మద్దతు ఇవ్వడానికి మా అంకితభావాన్ని ప్రదర్శిస్తున్నాం.ఈ సామర్థ్యం అత్యంత కీలకమైన,ఉష్ణోగ్రత-సున్నితమైన షిప్‌మెంట్లను నిర్వహించడంలో మా కస్టమర్ల విశ్వాసాన్ని గణనీయంగా పెంచుతుంది" అని అన్నారు."ఈ కార్యక్రమం హైదరాబాద్‌లో ఒక మార్గదర్శక ప్రయత్నాన్ని సూచిస్తుంది.మా అన్ని విమానాశ్రయాలలో కస్ట మర్లకు ఉత్తమ అనుకూలీకరించిన పరిష్కారాలను అందించడం మా ప్రాధాన్యతగా ఉంది"అని జీఎంఆర్ ఏరో కార్గో,లాజిస్టిక్స్ సీఈఓ సంజీవ్ ఎడ్వర్డ్ అన్నారు.కార్యకలాపాల ఉత్కృష్టత,అంతర్జాతీయ ప్రమాణాలు,ఈ మౌలిక సదుపాయాల మెరుగుదల కార్గో కస్టమర్లకు,ఎయిర్‌లైన్ భాగస్వాములకు నేరుగా ప్రయోజనం చేకూర్చే బహుళ కార్యాచరణ ప్రయోజనాలను అందిస్తుందన్నారు.ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు,ఉత్పత్తి రిస్క్‌ను తగ్గించడం ద్వారా,ఇది పెరిషబుల్, ఫార్మాస్యూటికల్,లైఫ్-సైన్స్ షిప్పర్లకు ప్రాథమిక ఆందోళనను పరిష్కరిస్తుందన్నారు.ఈ సామర్థ్యం ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు తక్కువగా ఉండేలా,ఉత్పత్తి క్షీణత గణనీయంగా తగ్గించి,ఉత్పత్తి క్షీణతను నిరోధిస్తుందన్నారు.తద్వారా కార్గో తుది వినియోగదారుల వరకు ఫార్మ్-ఫ్రెష్ నాణ్యతను కాపాడుతుంది.ఈ కేంద్రం హైదరాబాద్ విమానాశ్రయాన్ని ప్రముఖ ప్రపంచ కార్గో హబ్‌లతో పాటు ఉంచుతూ నిర్వహణ సామర్థ్యాన్ని, విమానాల టర్న్‌అరౌండ్ సమయాన్ని మెరుగుపరుస్తుంది.ఇది అధిక-విలువైన పెరిషబుల్,ఫార్మా స్యూటికల్ కార్గోను నిర్వహించే ఎగుమతిదారులు, దిగుమతిదారులు,లాజిస్టిక్స్ భాగస్వాములకు బలమైన పోటీ ప్రయోజనాన్ని సృష్టిస్తుంది.ఈ ట్రక్కు డిజైన్ సమగ్ర భద్రత,నిర్వహణ ఫీచర్లను అందిస్తుంది.సుమారు 18.5 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గైడ్ రోలర్లతో కూడిన మాన్యువల్ బాల్ డెక్,డ్యూయల్ హైట్స్‌లో అంతర్గత భద్రతా బోల్లార్డ్‌లు,కార్గో సెక్యూరింగ్ మెకానిజమ్స్,యాంటీ-స్లిప్ ఫ్లోరింగ్ వంటివి వీటిలో ఉన్నాయి.థర్మల్ స్ట్రిప్ కర్టెన్లు అనేవి డోర్ ఆపరేషన్ల సమయంలో ఉష్ణోగ్రత నష్టాన్ని తగ్గిస్తాయి.ఇక,తాజా గాలి వెంటిలేషన్ వ్యవస్థ అనేది గాలి నాణ్యతను నిర్వహిస్తుంది.రియల్-టైమ్ డిజిటల్ ఉష్ణోగ్రత,తేమ పర్యవేక్షణ,అంతరాయం లేని శీతలీకరణ కోసం బ్యాకప్ విద్యుత్ సరఫరా,అగ్నిమాపక భద్రతా పరికరాలు కార్గో రక్షణ అత్యున్నత ప్రమాణాలను నిర్ధారిస్తాయి. అధునాతన భద్రతా ఉపకరణాలలో ఫ్లాషింగ్ లైట్లు కలిగిన బజర్లు,తిరిగే బీకాన్ లైట్లు (నిమిషానికి 135 ఫ్లాష్‌లు,65,000 క్యాండిల్ పవర్),ఎల్ఈడీ ఇంటీరియర్ లైటింగ్,ఎయిర్‌సైడ్ కార్యకలాపాల సమయంలో




మెరుగైన దృశ్యమానత కోసం అన్ని వైపులా సమగ్ర రేడియం స్టిక్కరింగ్ వంటివి ఉన్నాయి.ఈ సామర్థ్యం హైదరాబాద్ విమానాశ్రయాన్ని ప్రముఖ ప్రపంచ కార్గో హబ్‌లతో పాటు,ఇలాంటి ఎయిర్‌సైడ్ రిఫ్రిజిరేటెడ్ మౌలిక సదుపాయాలను నిర్వహించే ఎంపిక చేసిన అంతర్జాతీయ విమానాశ్రయాల సరసన ఉంచుతుంది.ఔషధ తయారీదారులు,క్లినికల్ ట్రయల్ సంస్థలు,లైఫ్-సైన్స్ కంపెనీలకు, కార్గో గేట్‌వేలను ఎంచుకునేటప్పుడు ఈ సౌకర్యం కీలకమైన తేడాను సూచిస్తుంది.భారతదేశ వ్యవసాయ ఎగుమతులు, ఔషధ పరిశ్రమ అభివృద్ధి చెందడం,దక్షిణ భారతదేశం నుండి పెరిషబుల్ వస్తువులకు, ప్రధాన తయారీ కేంద్రంగా హైదరాబాద్ వ్యూహాత్మక గేట్‌వేగా పనిచేస్తుండటంతో,ఈ మౌలిక సదుపాయాల పెట్టుబడి అనేది ఉష్ణోగ్రత-నియంత్రిత కార్గో కదలికలు, కదలికలు, మెరుగైన నాణ్యత, విశ్వసనీయత, సేవా నైపుణ్యం ద్వారా కొలవగల విలువను అందించడానికి హైదరాబాద్ విమానాశ్రయాన్ని ప్రాధాన్య ఎంపికగా చేస్తుందన్నారు.

# ఇంటింటికి బిఆర్ఎస్ కార్యక్రమం

నేటి శుభోదయ వికారాబాద్ 13 జనవరి : ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు: డాక్టర్ మెతుకు ఆనంద్. వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు ఇంటింటికి బిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ మున్సిపాలిటీ లోని 19 వ వార్డు రామయ్యగూడ లో ఉదయం 08:00 గంటల నుండి ఇంటింటికి తిరుగుతూ.. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులను అందరిని కలుస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కే సి ఆర్ గారి పాలనలో పట్టణ ప్రగతి ద్వారా పట్టణాలకు నిధులు విడుదల చేసి, ట్రాక్టర్లు కొనుగోలు, హరితహారం కింద మొక్కలు నాటడం, ఇంటింటికీ చెత్త సేకరణ,





వీధులు, మురికి కాల్వలను శుభ్రం చేయడం, పాత ఇండ్ల శిథిలాలను తొలగించడం, ఖాళీ ప్రదేశాలు శుభ్రం చేయడం, పాత, పనిచేయని బోర్లను మూసివేయడం, నీరు నిల్వ ఉండే గుంతలను పూడ్చివేయడం, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలను శుభ్రంచేయడం, మార్కెట్లు, సంతలు నిర్వహించే ప్రదేశాలను శుభ్రం చేయడం వంటి పనులు చేపట్టేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడో సంవత్సరం నడుస్తున్న సరే వికారాబాద్ పట్టణాన్ని గాలికి వదిలేసింది. నిధులు లేక పట్టణాలు విలవిలాడుతున్నాయి. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త వల్ల కొన్ని చోట్ల రోజుల తరబడి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. చెత్తను తొలగించకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి... పందులు, కుక్కలకు ఆవాసాలుగా మారిపోయాయి. కాంగ్రెస్ పాలనలో పట్టణాల్లో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి అంతా శూన్యం. పారిశుద్ధ్య పనులు సక్రమంగా నడవక పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలకు ఇచ్చిన హామీ మేరకు కల్యాణలక్ష్మి పథకం కింద రూ.లక్షతోపాటు ఇస్తామన్న తులం బంగారం ఏమైందని ప్రజలు నిలాదీస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం అని గొప్పలకు పోయిన రేవంత్ రెడ్డి.. ఖజ= గారి హయాంలో ప్రారంభమై, సమర్థవంతంగా సాగిన సంక్షేమ పథకాలను కూడా నిలిపివేశారు. మహిళలకు ప్రతి నెలా ఇస్తామన్న రూ.2,500 హామీ ఏమైంది? వృద్ధులకు ఇస్తామన్నా రూపాయలు 4000 పెన్షన్ ఎగ్గొట్టారు.

### ఇలా చెప్తూ పోతే కాంగ్రెస్ చేస్తున్నవన్ని మోసాలే...

బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు చేసిన ఘనత కే సి ఆర్ గారిది. వికారాబాద్ పట్టణ ప్రజలు ఒకసారి గమనించండి. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎన్నో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లో తీసుకెళ్లాం. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం అధికారం లోకివచ్చి 3 సంవత్సరాలు నడుస్తున్న ఏ ఒక్క నాయకుడు ప్రజలకు అందుబాటులో లేరు. ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు. ప్రజలను ఇంత దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ప్రభుత్వంపైన ప్రజల్లో క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నది రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ మంచి విజయం నమోదు చేయాలని నాయకులకు సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ జెండా ఎగురుతుంది అనే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చి ప్రేలాపనలు

## బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి ధ్వజం

## సత్తుపల్లిలో 81 మంది నూతన సర్పంచులకు ఘన సన్మానం

ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా పిచ్చి కుక్కల్లా మాట్లాడు





తున్నారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన 81 మంది సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

### గులాబీ నేతలకు మైండ్ బ్లాక్ అయ్యింది

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొన్నటి పంచాయతీ ఎన్నికల ఫలితాలు చూశాక బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది.ఓటమినిజీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రోడ్డు మీద పిచ్చి కుక్క కరిస్తే ఎలా పిచ్చెక్కినట్లు వాగుతారో అదే పద్ధతిలో గత పదేళ్లు పాలించిన వారు బ్లఫ్ చేస్తున్నారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తలందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

### మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే గతి

గతంలో ఎన్నికల ఫలితాలను సెమీఫైనల్స్‌గా అభివర్ణించిన మాజీ మంత్రులపై పొంగులేటి నిప్పులు చెరిగారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 69 శాతం సీట్లు గెలిచి కాంగ్రెస్ తన జైత్రయాత్రను చాటింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇది 80 శాతానికి మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామన్న హెచ్చరికలు ప్రజల ముందు సాగవు. గతంలో అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజనను సరిచేసి, శాస్త్రీయంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రక్తాన్ని చెమటగా మార్చి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను పొట్టలో పెట్టుకుని కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే ఈ విజయానికి నాంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన కోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్లపడకల్ నివాసి మోటం సాయిలమ్మ అనారోగ్యం కారణంగా స్వర్గస్తులయ్యారు. సాయిలమ్మ మరణ వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ వెంటనే స్పందించారు. వారి నివాసానికి చేరుకుని సాయిలమ్మ భౌతిక కాయానికి నివాళు లర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారిని ఓదార్చారు.నిరుపేద కుటుంబానికి చెందిన సాయిలమ్మ అంత్యక్రియలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో, సర్పంచ్ ప్రవీణ్ మానవత్వాన్ని చాటుకున్నారు. తన వంతు సాయంగా రూ.10,000 నగదును తక్షణ ఆర్థిక సాయం క్రింద కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ కి సాయిలమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేదల పక్షపాతి, కమ్యూనిస్టు యోధుడు కట్ట గాంధీ మృతి




### – పార్టీకి తీరని లోటు
### మాజీ జడ్పిటిసి బానోతు కొండ

బోనకల్ :: (నేటి శుభోదయ): పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ వీరుడు కట్ట గాంధీ గారు కన్ను మూయడం. ఆయన మృతి సిపిఎం పార్టీకిమాత్రమే కాకుండా ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటుగా మారిందని బోనకల్ మాజీ జెడ్పిటిసి బానోతు కొండ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కట్ట గాంధీ గారు సాధారణ జీవనం, సాదాసీదా అలవాట్లతో ప్రజల్లో ఒకడిగా జీవించిన ఆయన అన్యాయానికి, అణచివేతకు వ్యతిరేకంగా ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహించేవాడని, ముఖ్యంగా పేదల భూమి సమస్యలు, కార్మికుల వేతనాలు, రైతుల హక్కుల కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారనీ, ఎటువంటి పదవులు ఆశించకుండా, సిద్ధాంతానికి కట్టుబడి పనిచేసిన కమ్యూనిస్టు యోధుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందనీ , ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటమే ఆయన జీవన లక్ష్యంగా కొనసాగిందనీ, కట్ట గాంధీ గారు చూపిన మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరచిపోలేమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అని బానోతు కొండ పేర్కొన్నారు.

## తోట కుటుంబం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న గణేష్ నగర్ –మహిళా మణులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల 48వ డివిజన్లోని గణేష్ నగర్ ప్రాంతంలో డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ ముగ్గుల పోటీలలో స్థానిక మహిళలు ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను వేస్తూ విభిన్న రకాల కళలతో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొని ముగ్గులు వేసిన మహిళా మణులకు డివిజన్ కార్పొరేటర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ కళా నైపుణ్యంతో ప్రదర్శించిన ముగ్గులను మహిళా జడ్జిలతో పరివేక్షించి ప్రతిభ కనబరిచిన ముగ్గులకు ప్రధమ, ద్వితీయ తృతీయ బహుమతులను జిల్లా బిఆర్ ఎస్ నాయకులు ఆర్ జే సి కృష్ణ, బచ్చు విజయకుమార్, పగడాల నాగరాజు, సి హెచ్ కిరణ్ ముఖ్య అతిథులుతో విజేతలకు బహుమతులను అందించారు. అదే విధంగా ప్రత్యేక 10 బహుమతులను పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతిని అందించి ప్రత్యేక పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శాబాసు రమణ,తోకల ప్రభాకర్, రాయల్ నరసింహారావు, రాము, నరసింహ వెంకటప్పయ్య వెంకటేశ్వరరావు వీరస్వామి, విక్రం తదితరులు పాల్గొన్నారు.



## క్రైస్తవ మైనార్టీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### ఎంసిపిఎఫ్ అధ్యక్షులుఐతు డేవిడ్




మంథని, జనవరి–13 నేటి శుభోదయ: క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిల అలంకరణ (పెయింటింగ్ అండ్ లైటింగ్) కొరకు నిధులు కేటాయిస్తామని క్రైస్తవ మైనారిటీలకు తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చి మాట నెరవేర్చింది.సోమవారం రాత్రి శివ కిరణ్ గార్డెన్ లో నిర్వహించిన సమావేశం లో ? 30 వేల చెక్కును రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల మంత్రివశ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకున్న క్రైస్తవ మైనారిటీ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఎం సి పి ఎఫ్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఐ .ఎలీషా, అధ్యక్షులు ఐ. డేవిడ్ , ఉపాధ్యక్షులు ఎస్. జయరాజ్ , కార్యదర్శి కన్నూర్ అశోక్, జాయింట్ కార్యదర్శి జోషి, కోశాధికారి ఆరుమల్ల దైవ కృపాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సిహెచ్. సుదర్శన్, కె.జోసెఫ్ మంథని నవీన్ కుమార్, జిల్లా సంక్షేమ మైనారిటీ సీనియర్ సహాయకులు ఆఫ్సన్ ఆభరర్, మంథని నియోజకవర్గ పాస్టర్లు మధుసూదన్, రవీందర్, జక్కయ్య, దూడపాక మహేష్ లు ఉన్నారు. రూ. 30 వేల చెక్కును అందజేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు క్రైస్తవ మైనారిటీ లు కృతజ్ఞతలు తెలిపారు.

## మధిరలో జనవరి 20న ఉచిత మెగా డయాబెటిస్ స్క్రీనింగ్, గాయాల చికిత్స అండ్ న్యూరోపతి శిబిరం : డాక్టర్ జి వి



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో, ప్రముఖ సినీ నటుడు కృష్ణంరాజు వారి కుటుంబ సభ్యుల సహకారంతో, జనవరి 20న మధిరలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఉచిత ప్రత్యేక డయాబెటిస్ స్క్రీనింగ్, డయాబెటిక్ గాయాల చికిత్స, న్యూరోపతి స్క్రీనింగ్, చికిత్స శిబిరం నిర్వహించబడుతోంది. ఈ శిబిరంలో డయాబెటిస్ పూర్తి పరీక్షలు, డయాబెటిక్ గాయాల (ఫుట్ అల్సర్లు) ఆధునిక చికిత్స. న్యూరోపతి (నరాల బలహీనత) స్క్రీనింగ్, అవసరమైన వైద్య, శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉంటాయి అని తెలిపారు. ఈ శిబిరానికి ముందు భాగంగా మంగళవారం బాణిగన్లపాడు, దెందుకూరు, మాతూరు పేట, బోనకల్, చింతకాని, ముడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మధిర ఏరియా హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, ఆశా వర్కర్లతో అవగాహన సమావేశాలు నిర్వహించబడ్డాయి. దీని ద్వారా గ్రామస్థాయిలో డయాబెటిస్ సమస్యలపై అవగాహన పెంచడం, బాధితులను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. శిబిర సమన్వయకర్త డాక్టర్ జి. వెంకటేశ్వర్లు (జివి) మాట్లాడుతూ డయాబెటిస్ ఉన్నవారిలో గాయాలు, మైకం, చేతులు-కాళ్లలో చిమ్మటల మాదిరి మంట, గుచ్చుకుపోయే భావన, చాలా రోజులుగా మానని గాయాలు ఉన్న ప్రతి రోగికి సంపూర్ణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఆధునిక చికిత్సలు, శస్త్రచికిత్సలు పూర్తిగా ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ వేణు మాధవ్ (యుకే ) వారి బృందం, అలాగే ఖమ్మం, మధిరకు చెందిన సీనియర్ వైద్యులు పాల్గొని నైపుణ్యంగా సేవలు అందించనున్నారు. డయాబెటిస్ బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఈ లింబ్ సేవింగ్ (చేతులు-కాళ్లు కాపాడే) చికిత్స అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమాల్లో డాక్టర్ యెడు కొండలు, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అశ్విని, డాక్టర్ పృథ్వి, డాక్టర్ వీరబాబు, డాక్టర్ శ్రావంతి, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ అల్తాఫ్, డాక్టర్ నాగేంద్ర ప్రసాద్, డాక్టర్ ధర్మేంద్ర, వేణుగోపాల్ , రాయల శ్రీకాంత్, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.






## ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలి

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార ,చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
### నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగు నీటీ ఆకాంక్ష తీర్చాం
### సంవత్సర కాలంలో గోదావరి జలాలతో చెరువులను నింపేందుకు చర్యలు
### రఘునాథపాలెం మండలం వి.వెంకటాయ పాలెం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర రైతాంగానికి అండగా ఉంటూ కార్యక్రమాలు చేస్తున్నామని, మూడు సంవత్సరాలలో ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి,




సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం మంచు కొండలో ప్రాజెక్టు నీటి డెలివరీ సిస్టం వద్ద పూలతో కృష్ణ నీటికి మంత్రి ఘన స్వాగతం పలికి నిర్వహించిన బహిరంగ సభలో రైతులనుద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాది ఇదే రోజు మంచుకొండ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన చేస్తున్న సందర్భంగా ఏడాది నాటికి సాగు నీరు విడుదల చేస్తామని హామీ ఇచ్చామని, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ ల సహకారంతో ఈ పనులను సకాలంలో పూర్తి చేశామని అన్నారు. రఘునాథపాలెం మండలంలో అధికంగా గిరిజనులు, చిన్న, సన్న కారు రైతులు అధికంగా ఉంటారని, వీరికి కృష్ణ నీరు అందించేందుకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగు నీటీ ఆకాంక్ష తీర్చామని అన్నారు.

#### తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటినుండి

ఇప్పటి వరకు 300 వరకు లిఫ్టు ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేసుకున్నారు. ఎన్ఎస్పీ మీద మంచుకొండ ఎత్తిపోతల పథకం చివరి లిఫ్ట్ అని, సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేసుకుంటే గోదావరి జలాలు పుష్కలంగా మనకు లభిస్తాయని అన్నారు. ప్రస్తుతం నాగార్జున సాగర్ లో ఉన్న నీటితో రైతులు పంటలు పండించేందుకు తాత్కాలికంగా ఈ లిఫ్ట్ ఏర్పాటు చేశామని అన్నారు. బుగ్గవాగు ప్రాజెక్టు పనులు పూర్తి చేసుకుంటే ఎటువంటి లిఫ్ట్ లేకుండా గ్రావీటీ ద్వారా చెరువులు నింపుతామని అన్నారు. రఘునాథపాలెం మండలానికి కృష్ణా జలాలు, బుగ్గవాగు జలాలు, వర్షాధారంతో నీళ్ళొచ్చిన, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా నీళ్ళు వస్తాయని తెలిపారు. ప్రజలు తమ పిల్లలను బాగా చదివించేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ విద్యాసంస్థలు, యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణం, వైద్య కళాశాల ఇక్కడే ఏర్పాటు అవుతున్నాయని అన్నారు. రాజమండ్రి, నాగపూర్, అమరావతి, హైదరాబాద్, ఎక్కడికి వెళ్ళాలన్నా రఘునాథపాలెం మండలం చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారుల ద్వారా మాత్రమే వెళ్ళాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఖమ్మం జిల్లాను ఉమ్మడి రాష్ట్రం పరిధిలో నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని అన్నారు. రఘునాథపాలెం మండల కేంద్రం, పోలీస్ స్టేషన్, ఇతర



సౌకర్యాలు కల్పించామని, ప్రతిపక్షంలో ఉన్న రోజుల్లో కూడా అప్పటి పాలకులపై ఒత్తిడి పెంచి ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం, త్రాగు నీటి సరఫరా సౌకర్యం కల్పించామని అన్నారు. వ్యవసాయానికి అవసరమైన గోదాములు, ఇతర మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నరకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నామని అన్నారు. రైతులకు ఎటువంటి యూరియా కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు, విద్యుత్ సరఫరా, సాగునీటి సమస్య లేదని మంత్రి తెలిపారు. గత పాలకులు చేసిన నష్టాలను భరిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ విద్య, వైద్య సౌకర్యాలు మెరుగుపరుస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించక పోయినా అనేక ఆర్థిక ఆటంకాలు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రైతులు లాభసాటి ఆయిల్ పామ్ పంట సాగు వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. విదేశాలకు నేడు చెల్లిస్తున్న లక్ష కోట్లు మన రైతులకు దక్కాలని మంత్రి అన్నారు. ప్రస్తుతం కృష్ణ నీటితో నింపిన చెరువులను వచ్చే సంవత్సరం నాటికి సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి గోదావరి జలాలతో నింపడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ప్రజలకు భోగి, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఒక సంవత్సరం వ్యవధిలో ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర చాలా కీలకమని అన్నారు. అధికారులు స్థానిక రైతులు సమన్వయంతో పనిచేయడం వల్ల పనులు వేగవంతంగా పూర్తి చేసుకున్నామని తెలిపారు. సాగు నీరు రావడంతో ఇక్కడి రైతుల జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సాగునీరు అందించేందుకు మంత్రివర్యులు అనేక ఇబ్బందులు వచ్చినప్పటికీ మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేశారని తెలిపారు. రఘునాథ పాలెం మండలంలో ఉన్న సర్పంచ్ లు, ఇతర ప్రజాప్రతినిధులు మరింత ఉత్సాహంగా పని చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం స్ఫూర్తిగా తీసుకొని గ్రామాలలో ప్రజాప్రతినిధులు పని చేయాలని, అధికారులు సంపూర్ణ సహకారం నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అందిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో రైతులకు ఉన్న సాగునీటి కష్టాలను గుర్తించిన మంత్రి వర్యులు 33 చెరువులను నింపుతూ 2400 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించేలా 66 కోట్ల వ్యయంతో మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేశారని తెలిపారు. నేషనల్ ఎడిబుల్ ఆయిల్ మిషన్ కార్యక్రమం క్రింద ఆయిల్ పామ్ సాగును మంత్రివర్యులు స్వయంగా ప్రోత్సహిస్తున్నారని, రైతులకు సాగునీటి కష్టాలు తొలగినందున వారు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ వంటి పంటలు సాగు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఎన్.పి.డి.సి.ఎల్. ఎస్.ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏఐఎఫ్టిపి దక్షిణ భారత విభాగం లో మంథని వాసికి చోటు

### సంయుక్త కార్యదర్శి గా నగేష్ రంగి

మంథని, జనవరి-13, నేటిశుభోదయ : హైదరాబాద్ లో ప్రముఖ టాక్స్ అడ్వకేట్ నగేష్ రంగి ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ టాక్స్ ప్రాక్టిషనర్స్ (ఏఐఎఫ్టిపి) దక్షిణ భారత విభాగం నిర్వాహణ కమిటీలో సంయుక్త కార్యదర్శిగా 2026 గా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఈ పదవికి మంథనికీ చెందిన న్యాయవాది జాతీయ స్థాయిలో ఎంపిక కావడం విశేషం. దేశవ్యాప్తంగా వేలాది



టాక్స్ ప్రాక్టిషనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏ ఐ ఎఫ్ టి పి వంటి ప్రతిష్టాత్మక జాతీయ సంఘంలో దక్షిణ భారత విభాగంలో సంయుక్త కార్యదర్శి గా పదవి పొందటం ఆనందంగా ఉందని రంగి నగేష్ తెలిపారు. ఈ ఎన్నిక ద్వారా వృత్తిపరమైన నైపుణ్యం, సంస్థాగత అనుభవం, నాయకత్వ ప్రతిభకు జాతీయ స్థాయిలో సంపూర్ణ గుర్తింపు లభించినట్లు భావిస్తున్నారు. గతంలో నగేశ్ రంగి తెలంగాణ టాక్స్



ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా వరుసగా రెండు పర్యాయములు బాధ్యతలు చేపట్టి, సంఘాన్ని సుస్థిరమైన మార్గంలో ముందుకు నడిపించారు. 2025లో సదరన్ జోన్ తెలంగాణ సమన్వయకర్త గా బాధ్యతలు నిర్వర్తించారు. వీరు సంఘ సభ్యుల సంక్షేమం, వృత్తి పరమైన సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో నిరంతర కృషి చేస్తున్నారు. సంఘ అభివృద్ధికి విశేష సేవలు అందించారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల టాక్స్ ప్రాక్టిషనర్ల సమస్యలను ఉన్నత వేదికలపై ప్రస్తావించారు. జీఎస్టి అమలు, చట్టపరమైన మార్పులు, ప్రొఫెషనల్స్ ఎదుర్కొంటున్న సవాళ్లపై అనేక అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. వృత్తి పట్ల అపారమైన అంకితభావం, నాయకత్వ సామర్థ్యం, క్రమశిక్షణతో కూడిన నిరంతర సేవలను పరిగణనలోకి తీసుకున్న ఏఐఎఫ్టిపి జాతీయ నాయకత్వం రంగి నగేష్ తో పాటు తెలంగాణకు చెందిన ఖమ్మం జిల్లా వాసి ఉల్లిబోయిన సైదులు 2026--27 కాలానికి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోఆప్టెడ్ సభ్యులుగా వసంత కుమార్ రెడ్డి నియమితులయ్యారు. ఈ ఎన్నిక ద్వారా తెలంగాణ నుండి, జాతీయ స్థాయిలో మరింత ప్రాధాన్యం లభించిందని వృత్తి వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. సదరన్ జోన్ లో వీరితో పాటు తెలంగాణ నుండి టి వి సుబ్బారావు సమన్వయకర్తగా, మేనేజింగ్ కమిటీ సభ్యులుగా హైదరాబాద్ నుండి విఠల్ రామరాజు, కాట్రగడ్డ నరేంద్రబాబు, కె.నర్సింగ రావు, రమణమూర్తి, బాలకృష్ణ, సమ్మయ్య, దుర్గాప్రసాద్ రావు ఖమ్మం, మల్లికార్జున్ దేవ్ కరీంనగర్, వెంకటరమణ, నల్గొండ తదితరులు ఎన్నికైన్నారు. ఈ నియామకం యువ టాక్స్ ప్రాక్టిషనర్లకు స్ఫూర్తిగా నిలుస్తుందని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర టాక్స్ ప్రాక్టీషనర్ల సమస్యలను జాతీయ వేదికపై మరింత బలంగా ప్రస్తావించేందుకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నియామకంతో కష్టపడి పనిచేస్తే జాతీయ స్థాయిలోనూ గుర్తింపు సాధ్యమేనన్న నమ్మకాన్ని బలపరుస్తోందని తెలియజేసారు.

## క్రాంతి కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




వైరా, నేటి శుభోదయ ::: స్థానిక ఠాగూర్ విద్యా సంస్థలైన శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని మహిళలు వేసే ముగ్గులు భారతదేశ ఔన్నత్యాన్ని సంస్కృతిని సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, వాటికి కుల మత వర్ణ వర్గ బేధం ఉండదని అలా నిర్వహించుకునే పండుగ సంక్రాంతి పండుగ అని పేర్కొంటూ విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరెస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, ఎన్ఎస్ ఎస్ పి ఓ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, నాగలక్ష్మి, మజీద్, వేణు, అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు




నేటి శుభోదయ ప్రతినిధి : రాజేంద్రనగర్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అఖిల భారత ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గణేష్ నగర్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో యువతులు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల రంగవల్లులు వేశారు. పోటీలలో విజయం సాధించిన వారికి మెమొటోలు, సర్టిఫికెట్లు బహుమతులుగా అందజేశారు. టింగ్లికార్ లహరిక ,హిరేకార్ సంజన,టింగ్లికార్ శరణ్య,మల్తుంకార్ విష్ణుప్రియ,హిరేకార్ లోకేశ్వరి,హిరేకార్ వర్శిత,హిరేకాదు భవ్యశ్రీ లు బహుమతులు పొందారు. కార్యక్రమంలో మురరికార్ ప్రశాంత్, డాక్టర్ అండేకార్ శ్రీనివాస్,డాక్టర్ మల్లెకిడికార్ మురళి,నడికుడేకార్ రాజేంద్రప్రసాద్, హరీష్ నాగేశ్వరావు, శంకర్ బాబులాల్,హిరేకార్ నాగేశ్వర్ రావు,వాన్ కార్ బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది సంబురం- సబ్బండ వర్గాల పండుగ

## బాగం హేమంతరావు
## కూరగాయల మార్కెట్లో బెలూన్లను ఎగురవేసిన సిపిఐ నాయకులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవ సంబురం సబ్బండ వర్గాల సంబురమని సిపిఐ జాతీయ సమితి -సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. వందేళ్ల



కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడింది సిపిఐ మాత్రమేనని అటువంటి సిపిఐ శతాబ్ది సంబురం ప్రజలందరి సంబురమని ఆయన తెలిపారు. మంగళవారం బైపాస్ రోడ్డులోని కూరగాయల మార్కెట్ వద్ద ఐసిపిఐ శతాబ్ది ముగింపు బహిరంగ సభ ప్రచారంలో భాగంగా ఎర్ర బెలూన్లను ఎగురవేశారు. బెలూన్లకు సిపిఐ



జెండాలు కట్టి గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేసిందన్నారు. చేసేందుకు సిద్ధంగా ఉన్నారని హేమంతరావు తెలిపారు. మా త్యాగాలు వృథ కాలేదని వందేళ్ల పోరాటంలో దున్నే వానికి భూమి దక్కిందని, బ్యాంకుల జాతీయ కరణ జరిగిందని, శ్రమ దోపిడీ నుంచి కార్మికులకు విముక్తి కలిగిందని, ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు ప్రజల హక్కులను, స్వేచ్ఛను కాపాడగలిగామని ఆయన తెలిపారు. మళ్లీ మతోన్మాద శక్తులు ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని "అందుకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు ప్రజలను సంసిద్ధులను చేసేందుకే శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. 18 జరిగే బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జనవరి 18న జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాలకులు ఎవరైనా ప్రజల పక్షాన ప్రశ్నించడమే లక్ష్యంగా సిపిఐ వందేళ్ల ప్రయాణం సాగిందన్నారు. కార్మికులు, రైతులు, మహిళలు, విద్యార్థి, "యువజనులు, నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన కమ్యూనిస్టు పార్టీ బహుముఖ పోరాటాలు చేసిందని ఆయన తెలిపారు. ఈ పోరాట క్రమంలో -అనేక మంది అమరులయ్యారని అమరుల త్యాగాలను శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మననం చేసుకోనున్నామని వారి త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్తు పోరాటాలకు పునరంకితం కానున్నామని హేమంతరావు తెలిపారు. అధికారం కోసం, సీట్ల కోసం, ఓట్ల కోసం కమ్యూనిస్టు పార్టీ పుట్టలేదని కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం సమసమాజమేనని ఆ లక్ష్య సాధనలో మరో వెయ్యేళ్లయినా కమ్యూనిస్టులు త్యాగాలు పాల్గొనాలని హేమంతరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి ఈ కార్యక్రమ బాధ్యులు మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లైమెంట్, శింగు నర్సింహారావు, పోటు కళావతి, -తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, యానాలి సాంబశివరెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా నాయకులు తాటి నిర్మల, నూనె శశిధర్, వరదా నర్సింహారావు, బోడా వీరన్న, జ్వాలా -నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆరెకటికల కులదేవతల జాతర కరపత్రం విడుదల



నేటి శుభోదయ రాజేంద్రనగర్ : అనంతపూర్ జిల్లా గుత్తి పట్టణంలో వెలసిన ఆరెకటికల కులదైవాలైన శ్రీ సునామ జకినీమాత , శ్రీ మల్కామ జకినీ మాత అమ్మవార్ల జాతర 23వ వార్షికోత్సవ కరపత్రాన్ని మంగళవారం గణేష్ నగర్ లో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. జనవరి 29,30 తేదీలలో జరిగే జాతరకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర,కర్ణాటక రాష్ట్రాల నుంచి ఆరె కటికల తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మురరికార్ ప్రశాంత్, డాక్టర్ అండేకార్ శ్రీనివాస్,డాక్టర్ మల్లెకిడికార్ మురళి,నడికుడేకార్ రాజేంద్రప్రసాద్, హరీష్ నాగేశ్వరావు, శంకర్ బాబులాల్,హిరేకార్ నాగేశ్వర్ రావు,వాన్ కార్ బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 25వ సిల్వర్ జూబ్లీ కబడ్డీ పోటీల ప్రారంభం

### - పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### భారతదేశానికి అపారమైన యువశక్తి ఉంది...ఆ యువశక్తి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుంది - కిషన్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో నిర్వహించిన 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ చాలెంజ్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని, ఆ యువశక్తే 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను



ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తోంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం...పోటీల నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, గ్రామ సర్పంచ్ జగ్గిరెడ్డి, టోర్నమెంట్ ఫౌండర్ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామస్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని సన్మానించిన పడమటి తండా సర్పంచ్ వినోద్ రాథోడ్

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, శ్రీరాములు యాదవ్, జిల్లా అధ్యక్షులను సన్మానించిన వినోద్ రాథోడ్





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెండ్యాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ ఘనంగా స్వాగతం పలికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మరియు శ్రీరాముల యాదవ్, జిల్లా అధ్యక్షులకు శాలువాతో సన్మానం చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, దేశ్య నాయక్, రవి నాయక్, భాస్కర్, సురేష్, మోహన్, తో పాటు గ్రామంలో ఉన్న బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు : కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.భోగభాగ్యాలనిచ్చే భోగి,సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలందరికీ ఆనందం పంచాలని ఆకాంక్షించారు.నూతన సంవత్సరంలో శుభాలు సమకూరాలని,అనుకున్న కార్యాలన్నీ నెరవేరాలని, ఏడాది పొడుగునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని అభిలషించారు.

## ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుభాకాంక్షలు తెలిపారు. మూడు రోజుల పండుగలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు.ప్రజలందరూ నిండు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. పండుగ సమయంలో సురక్షితంగా ప్రయాణించాలని, ఇంట్లో విలువైన వస్తువులు ఉంచవద్దని, అనుమానాస్పద విషయాలను వెంటనే డయల్ 100కి తెలియజేయాలని కోరారు, అదేవిదంగా చైనీస్ మాంజా వాడొద్దని సూచించారు.

## యంత్ర లక్ష్మి పథకంలో మంథని డివిజన్ కు 703 యూనిట్లు పంపిణీ

### ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు



మంథని, జనవరి -13, నేటి శుభోదయ : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 10 సంవత్సరాల తరువాత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆలోచనతో సంక్రాంతి పండగ సంద్భంగా యంత్ర లక్ష్మి పథకంలో మంథని సబ్ డివిజన్ (మంథని, ముత్తారం,రామగిరి,కమాన్పూర్) రైతులకు రూ.58.38 లక్షల వ్యయంతో 703 యూనిట్లను సోమవారం రాత్రి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శివకిరణ్ గార్డెన్స్ లో లబ్ధి దారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, వ్యవసాయ సహాయ సంచాలకులు అంజని మిశ్రా,మంథని,కమాన్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు కుడుదుల వెంకన్న, వైనాల రాజు,టిజిఇఆర్సి సలహ కమీటి సభ్యులు శశిభూషణ్ కాచే, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ప్రజా ప్రతినిధులు, మంథని మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, రావికంటి సతీష్ కుమార్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పౌర హక్కులు, అత్యాచార నిరోధక చట్టాలపై అవగాహన పెంపొందాలి




**(నేటి శుభోదయ):** నూజివీడు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం డివిజనల్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డీఎస్పీ కే వి వి ఎన్ వి ప్రసాద్ లు మాట్లాడుతూ పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచారాల నిరోధక చట్టం అమలుపై ప్రణాళికతో ముందడుగు వేయాలన్నారు. హాస్టల్లో వసతులను మెరుగుపరచాలన్నారు. ఈ చట్టానికి సంబంధించి నమోదైన అన్ని కేసులు త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలన్నారు. సంక్షేమ వసతి గృహాల సౌకర్యాలు మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. పోలీస్ మరియు రెవెన్యూ శాఖల అధికారులు వసతి గృహాలను సందర్శించి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించడం ద్వారా మెరుగైన సౌకర్యాలను అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నేటి విద్యార్థులకు ఈ చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించే రీతిగా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, ఎస్ హెచ్ ఓ లు పాల్గొన్నారు.



## హెూరా హెూరీగా బాస్కెట్ బాల్ టోర్నమెంట్ పోటీలు



**(నేటి శుభోదయ):** నూజివీడు పట్టణంలోని ధర్మ అప్పారావు కళాశాల ఆవరణములో గల క్రీడా ప్రాంగణంలో కళా ప్రపూర్ణ శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహదూర్ 49వ స్మారక బాస్కెట్ బాల్ టోర్నమెంట్ పోటీలు మంగళవారం హోరాహోరీగా కొనసాగాయి. తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరానికి చెందిన స్వస్తిక్ టీం, గుంటూరు జిల్లాకు చెందిన పల్నాడు మహిళా టీములు తలపడ్డాయి. బాస్కెట్ బాల్ టోర్నమెంట్, నూజివీడు ఎక్రో బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ, సీనియర్ కోచ్, పిడి గణేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి 32 పురుషుల జట్లు, 11 మహిళల జట్లు టోర్నమెంట్ పోటీలలో పాల్గొన్నట్లు చెప్పారు. టోర్నమెంటులో పాల్గొంటున్న క్రీడాకారులు, కోచ్ లు, సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. రేపటితో టోర్నమెంట్ ముగుస్తుందన్నారు. టోర్నమెంట్ నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

## 18న సిపిఐ శతాబ్ది సభకు తరలిరండి

### రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మంలో ట్రాక్టర్ ర్యాలీ



ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 18న జరిగే ముగింపు సభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రైతులను కోరారు. పార్టీ ఆవిర్భావం నుంచి రైతాంగ సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం నగరంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ కార్యాలయం వద్ద గోవిందరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ బైపాస్ రోడ్డు, బస్టో, మయూరిసెంటర్, వైరా రోడ్డు, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం, బైపాస్ మీదుగా పార్టీ కార్యాలయంకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో గోవిందరావు మాట్లాడుతూ భారతదేశ



వ్యవసాయ రంగం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందన్నారు. రైతుల పోరాట ఫలితంగా నల్ల చట్టాలకు వెనక్కి తగ్గినట్లే తగ్గి దొడ్డిదారిన ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ పరిరక్షణకు, రైతాంగ శ్రేయస్సుకు పోరాడిన సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఖమ్మంలో జరుపుకుంటుందని ఈ -సందర్భంగా రైతుల ప్రత్యేక ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో రైతు వేషధారణలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలని గోవిందరావు విజ్ఞప్తి చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణ కమ్యూనిస్టు పార్టీ పోరాటాలతోనే సాధ్యమవుతుందని -ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభకు విదేశీ ప్రతినిధులు, సిపిఐ జాతీయ నాయకులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సైతం పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్, ఏలూరి భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

## మితిమీరిన వేగం ప్రమాదాలకు కారణం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




మంచిర్యాల జనవరి 13, నేటి శుభోదయ బ్యూరో: రహదారులపై మితిమీరిన వేగంతో వాహనాలు నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉంటుందని, వాహనం నడిపేటప్పుడు నిర్దేశిత వేగాన్ని పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రహదారి భద్రతా నిబంధనలపై అవగాహన సదస్సుకు డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాహనదారులు రహదారి భద్రత నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపకూడదని, రహదారులపై నిర్దేశిత వేగంతో మాత్రమే వాహనాలను నడపాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండి అర్హత కలిగిన వారు లైసెన్స్ పొందాలని, వాహనాలకు సంబంధించిన అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ తనిఖీలలో కట్టుబడినట్లైతే లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని, అయినప్పటికీ వాహనాలు నడిపినట్లయితే సదరు వ్యక్తికి సంబంధించిన లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు రహదారి భద్రత నిబంధనలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని, కుటుంబ సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన మహిళ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో బాధితురాలి కూతురు స్వాతికి బెల్లంపల్లి శాసనసభ్యులు 10 వేల రూపాయలు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్లో కాంగ్రెస్ నాయకుడు వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



నేటి శుభోదయ బాలానగర్ : మూసాపేట్ సర్కిల్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్లో కాంగ్రెస్ నాయకుడు కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు సందడిగా జరిగాయి. మంగళవారం ఫతేనగర్ పైప్ లైన్ రోడ్, రామాలయం టెంపుల్ సమీపంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఇందులో 60 మంది మహిళలు అభ్యర్థులు పోటాపోటీగా పాల్గొన్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు ఉదయాన్నే ఈ కార్యక్రమానికి చేరుకున్నారు. వయోబేధం లేకుండా వారంతా అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ అందమైన రంగవల్లులు వేశారు. ఒక్కొక్కరు పోటాపోటీగా వేసిన ఈ ముగ్గులు ఎంతో ముచ్చట గొలిపాయి. రకరకాల రంగులతో వేసిన చుక్కల ముగ్గులు, పూల అలంకరణలు ఆ ప్రాంతాన్ని నేలపైన హరివిల్లులా మార్చాయి. పండుగల ప్రాముఖ్యత, సంస్కృతి, సంప్రదాయాలు, దేశభక్తి వంటి వివిధ కాన్సెప్టులతో మహిళలు వేసిన ముగ్గులు స్థానికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ (టీపీసీసీ) ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులను ఆయన తిలకించి వారి కళా నైపుణ్యాన్ని ఎంతగానో ప్రశంసించారు. బండి రమేష్ మాట్లాడుతూ.. సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడంతో పాటు, మహిళల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయం అని వినయ్ ముదిరాజ్ను ప్రత్యేకంగా అభినందించారు. సదరు కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన బండి రమేష్, మహిళల సృజనాత్మకతను, ముగ్గుల అందాన్ని పరిశీలించి ముగ్గురిని విజేతలుగా ఎంపిక చేశారు. అనంతరం, బండి రమేష్ విజేతలను ప్రకటించి, వారి చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, కే. అశోక్ ముదిరాజ్, హమీద్, అశోక్, క్యాసరాజు, అనిల్, మధు, జ్యోతి, రజని, శాంతి ఇతరులు పాల్గొన్నారు.




## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



ఖమ్మం, నేటి శుభోదయ ::: భోగి, సంక్రాంతి,కనుమపండుగల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులతో పండుగ సంబరాలు వెల్లివిరియాలని, ప్రజలంతా ఆనందాన్ని పంచుకుంటూ ఈ పర్వదినాలను ఘనంగాజరుపుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు సంతోషంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో భోగభాగ్యాలు పొందాలని కోరుకున్నారు. సాంప్రదాయ పూజలు, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుంటూ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, శాంతి, సమృద్ధి నిండాలని ఆకాంక్షిస్తూ మాజీ ఎంపీ నామ తన శుభాకాంక్షలను తెలిపారు.

# సంక్రాంతి సంబరాలకు గ్రామగ్రామాన ముగ్గుల వెలుగు......

### అలియాబాద్, మూడుచింతలపల్లిలో మల్లారెడ్డి ప్రత్యేక చొరవ గ్రామాల్లో పండుగ శోభను మహిళల కు ముందే అందించిన మాజీమంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి....

శామీర్ పేట, జనవరి 13:(నేటి శుభోదయ): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాలిటీల పరిధిలో గ్రామగ్రామాన ముగ్గుల పోటీలు ఘనంగా





నిర్వహించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో పండుగ వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేశాయి. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడంతో ప్రతి వీధి, ప్రతి వార్డ్ పండుగ శోభతో కళకళలాడింది. అలియాబాద్ మున్సిపాలిటీలోని 20 వార్డులు, మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో ఉదయం నుంచే పోటీలు కొనసాగగా, గ్రామాలన్నింటిలోనూ ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సంప్రదాయ సంస్కృతి, వ్యవసాయ జీవనశైలిని ప్రతిబింబించే ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అలాగే కె సి ఆర్ చిత్ర పటాలతో వేసిన ముగ్గులు పలువురిని అల్లరింప చేసాయి. పోటీలు జరిగిన గ్రామాలను మల్లారెడ్డి స్వయంగా సందర్శించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కీలకమని అన్నారు. మహిళల సృజనాత్మకతను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. విజేతలకు బహుమతులు అందుకోవడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ మల్లారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు ఆయన ఎప్పుడూ ముందుంటారని స్థానికులు ప్రశంసించారు. స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా సంక్రాంతి పండుగ ఆనందాన్ని రెట్టింపు చేశాయని గ్రామస్తులు పేర్కొన్నారు. కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సంక్రాంతి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళా మణులకు బహుమతులు ప్రధానం

### - రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి.



రాజేంద్రనగర్,జనవరి13 (నేటి శుభోదయ): మకర సంక్రాంతి పండగ ఉత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి స్థానిక మహిళల కల నైపుణ్యాన్ని పరీక్షించడం జరిగిందని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి తెలిపారు.మంగళవారం సంక్రాంతి పండుగ ముగ్గుల పోటీలు రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు గడిల పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన దానికి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి,రామయ్య క్లినిక్ అధినేత డాక్టర్ అమరేందర్,గోల్కొండ గోషమాయిల్ జిల్లా ఇన్చార్జి వై శ్రీధర్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి ముగ్గుల పోటీలో ఉత్తమ ముగ్గులు వేసిన మహిళా మణులకు బహుమతి ప్రధానం చేశారు.ఇందులో దాదాపు 100 మంది మహిళలు,చిన్నారులు, విద్యార్థులు ఉదయం 10 గంటలకు దేవాలయం ముందు వారి కలలు ప్రదర్శించడం జరిగిందన్నారు. రంగురంగుల ముగ్గులతో గొబ్బెమ్మలతో చుక్కల ముగ్గులు,రథల ముగ్గులు పండుగకు సంబంధించిన సంక్రాంతి ప్రత్యేక ముగ్గులను వేసి సాంప్రదాయాన్ని ధర్మాన్ని కాపాడే విధంగా ముగ్గులు వేయడం జరిగిందనన్నారు.ప్రతి సోదరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగిందన్నారు.ఇందులో ప్రత్యేకంగా జిహెచ్ఎంసి సిబ్బంది ఉదయం నుండి మన ఊరిని శుభ్రపరిచి తర్వాత ప్రత్యేకంగా మంచి సంప్రదాయం ముగ్గు వేసి వలకు కూడా బహుమతి తీసుకోవడం జరిగిందన్నారు.అనంతరం డాక్టర్ అమరేందర్ టాప్ టెన్ పది మందిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.అందులో మొదటి బహుమతి అనిత, రెండవది పల్లవి,మూడవ అమూల్య,4వది సరిత,ఐదువది సునీత,ఆరు సాయి సరిత,7 కె కవిత,ఎనిమిది ఇందిరా,లావణ్య,9 శాలిని,10 కృష్ణవేణి వీరికి డాక్టర్ శిల్పా రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి మాజీ అధ్యక్షులు జి బాబురావు, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి వినితరెడ్డి,ఎస్సీ మూర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్,బీసీ మోర్చా కార్యదర్శి అనురాధ,డివిజన్ బిజెపి ఉపాధ్యక్షురాలు సరిత రెడ్డి,కార్యదర్శి కవిత అంబికా,పెంటయ్య,వై హరగోపాల్,జ్యోతి,తృప్తి సతీష్ దయాకర్ శ్రీకాంత్,బి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.




# జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో రోబోటిక్ మిషన్ ను ప్రారంభించిన

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి జలగం ప్రసాద్

### హాజరైన పలువురు ప్రముఖులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ లో ఉన్న జాబిశెట్టి ఆర్థోపెడిక్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మోకాళ్లు, తొంటి మార్పిడి రోబోటిక్ మిషన్ ను బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఖమ్మం మాజీ మంత్రి జలగం ప్రసాదరావు లు సంయుక్తంగా మంగళవారం ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలో ప్రథమంగా మోకాళ్ళు,తొంటి మార్పిడి సమయంలో రోగులకు నొప్పి తెలియకుండా సులువైన మార్గంలో సర్జరీ చేసేందుకు రోబోటిక్ మిషన్ ను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,డాక్టర్ జాబిశెట్టి గౌతమ్(ఎంఎస్),డాక్టర్ రేణుక కు అభినందనలు తెలియజేశారు.మోకాళ్ళు, తొంటి సమస్యతో బాధపడే రోగులు రోబోటిక్ సహాయంతో మార్పిడికి హైదరాబాద్ వంటి పెద్ద నగరాలకు కార్పొరేట్ వైద్యం కోసం వెళ్లేవారు.ఇప్పుడు రోబోటిక్ సహాయంతో చేసే మోకాళ్లు, తొంటి మార్పిడి మన ఖమ్మంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు డాక్టర్ గౌతమ్ తెలిపారు.దింతో సామాన్య,మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద నగరాలకు వెళ్లే ప్రయాస లేకుండా,తక్కువ ఖర్చుతో కూడిన మోకాళ్ళు మార్పిడి సౌకర్యం అందుబాటులోకి తీసుకు రావడం సంతోషంగా ఉందన్నారు.రోబోటిక్ సహాయంతో మార్పిడి చేసుకున్న రోగులకు ఖచ్చితత్వం, తక్కువ నొప్పి,వేగంగా కోలుకోవడం,దీర్ఘకాలికంగా మన్నిక లభిస్తాయన్నారు.మోకాళ్ళ మార్పిడి తో బాధపడే రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రారంభోత్స కార్యక్రమంలో జాబిశెట్టి హాస్పిటల్ మేనేజ్మెంట్ పార నాగేశ్వరరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురువెళ్ల ప్రవీణ్,భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి,ఆర్టీసీ వెంకటేశ్వరరావు మరియు ప్రముఖ వైద్యులు,వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.



# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: భీంగల్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు.అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి,ఇంకనూ ఏమైనా సౌకర్యాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.బాలికలకు ఏకరూప దుస్తులు,టెక్ట్స్ బుక్స్,నోట్ బుక్స్,ఇతర మెటీరియల్ పంపిణీ జరిగిందా అని వాకబు చేశారు.పెండింగ్ లో ఉన్న సివిల్ వర్క్స్ వేగవంతంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రహరీ గోడ తక్కువ ఎత్తులో ఉండడాన్ని గమనించిన కలెక్టర్,బాలికల భద్రత కోసం వెంటనే ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని సూచించారు.అన్ని కేజీబీవీలకు మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేలా చూడాలన్నారు.కస్తూర్బా పాఠశాల ప్రాంగణంలో కుక్కలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగాధర్ ను ఆదేశించారు.బోధన,బోధనేతర సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ,పక్కాగా విధులు నిర్వహించాలని సూచించారు.నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్,జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తదితరులు ఉన్నారు.



# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తుప్రాఖుర్దు గ్రామ సర్పంచ్ రాజు గొల్లూరి

### వీధి దీపాల ఏర్పాట్ల లో నిమగ్నమైన పాలకవర్గం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుప్రాఖుర్దు గ్రామ సర్పంచ్ రాజు గల్లూరి మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీరుస్తాం అంటూ డ్రైనేజ్ సమస్యలు, రోడ్ల సమస్యలు, ఎలాంటివి మా దృష్టికి వచ్చిన వెంటనే మా పాలకవర్గం పూర్తిగా వార్డులలో తిరుగుతూ సమస్యలు పరిష్కారం చేయడమే గ్రామ లక్ష్యంగా ముందుకు కొనసాగుతాం మండల కేంద్రంలోని ఆదర్శ గ్రామంగా నిలుపుతామని గ్రామ సర్పంచ్ తెలియజేశారు అదేవిధంగా వీధి దీపాలు ఏర్పాటు పనులలో.. గ్రామ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు దగ్గరుండి పనులు చూసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో యూరియా ఎరువులు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ డ్రోన్ ద్వారా నానో యూరియా వినియోగం ప్రయోగాత్మక పరిశీలన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు



అందుబాటులో ఉన్నాయని,ఎరువుల విషయంలో ఎవరు కూడా



ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి భరోసా కల్పించారు.ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు.గిడ్డంగిలో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను,స్టాక్ రిజిస్టర్,ఈ పాస్ యంత్రం ద్వారా ఎరువుల అమ్మకాల వివరాలు పరిశీలించారు.ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి,సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు.యాసంగి సీజన్ కు సంబంధించి జిల్లాలో పూర్తి స్థాయిలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని,కోరిన మేరకు ఎరువుల స్టాక్ ను జిల్లాకు పంపుతున్నారని,ప్రస్తుత యాసంగిలోనే కాకుండా వచ్చే ఖరీఫ్ సీజన్ కు సైతం ఎరువుల కొరత ఉండబోదని కలెక్టర్ రైతులకు సూచించారు.అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని,సహకార సంఘాలు లేని చోట రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేసేలా,పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎరువులు అందేలా చూస్తామని స్పష్టం చేశారు.అయితే రైతులు ఒకేసారి ఎరువులను కొనుగోలు చేసి అట్టిపెట్టుకోకుండా,తమ అవసరాలకు అనుగుణంగా దశల వారీగా ఎరువులు తీసుకోవాలని హితవు పలికారు.మోతాదుకు మించి ఎరువులు వాడవద్దని హితవు పలికారు.నానో యూరియా వాడకంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ శివారులో ఓ ఆదర్శ రైతు పంట పొలంలో డ్రోన్ ను వినియోగిస్తూ నానో యూరియా ఎరువును పిచికారీ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కలిసి ప్రయోగాత్మకంగా పరిశీలించారు.నానో యూరియా వినియోగంపై ఆసక్తి కలిగిన రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్,జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి,జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ రావు,మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ,స్థానిక అధికారులు ఉన్నారు.

# వికారాబాద్ లో బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం. డాక్టర్ మెతుకు ఆనంద్

నేటి శుభోదయ వికారాబాద్ 13 జనవరి : కేసిఆర్ గారి సైనికులుగా పనిచేద్దాం, వికారాబాద్ లో బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం: డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం లో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారితో కలిసి పాల్గొన్న వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మున్సిపాలిటీ ఎన్నికల్లో 24 మంది బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గెలవడానికి కారణం మాజీ



మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి ప్రత్యేక చొరవ. అందుకు గాను సబితమ్మ గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఇకనుండి వికారాబాద్ పైన ఎల్లవేళలా మీ ప్రత్యేక దృష్టి ఉండాలని కోరుతున్నాను. నేను మొదలు పెట్టిన ఇంటింటికి బిఆర్ఎస్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం... ప్రతి ఇంటికి వెళ్లి కే సిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ ఇంటికి అందిన సంక్షేమ



ఫలాలు గుర్తు చెయ్యటం. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన 420 హామీలలో నెరవేర్చలేని హామీలను ప్రజలకు గుర్తు చేయటం. గతంలో మీతో నేను అనే కార్యక్రమం ద్వారా మున్సిపాలిటీలోని అన్ని గల్లీలు తిరిగి ప్రజా సమస్యలు క్షుణ్ణంగా తెలుసుకోవడం జరిగింది. ఏ వార్డు అయిన, రిజర్వేషన్ ఏది వచ్చిన పార్టీ నుండి బీ- ఫారం ఇచ్చేది ఒక్కరికే కాబట్టి బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరు సమన్వయంతో పనిచేయాలి. ఎన్నికల ప్రచారాస్త్రాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారెంటీల అమలు పూర్తిగా విఫలం అయిందనే విషయంతో పాటు.. ఆయా వార్డుల్లో ఉన్న సమస్యల మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నాను. రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ కే సి ఆర్ గారి ఆనవాళ్లు తీసేసే పనిలో మాత్రమే ఉంటాడు. ఒకప్పుడు మనం రంగారెడ్డి జిల్లాలో ఉన్నప్పుడు కలెక్టర్ కార్యాలయంలో ఉండే ప్రతి పనికి హైదరాబాద్ కు వెళ్లి పడిగాపులు పడాల్సిన అవసరం ఉండేది. కేసిఆర్ గారు వచ్చాక వికారాబాద్ జిల్లా ఏర్పాటుతో ఆ కష్టాలన్నింటికీ తెర పడింది. కే సి ఆర్ గారి వల్లే వికారాబాద్ జిల్లా ఏర్పడింది అనే అక్కసుతో ఆయన ఆనవాళ్లు లేకుండా చెయ్యటానికి వికారాబాద్ జిల్లాను తీసెయ్యాలి అని రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నాడు.కేసిఆర్ గారి హయాంలో గర్భవతులకి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అలాగే తల్లి బిడ్డ సంరక్షణ కోసం కెసిఆర్ కిట్ అందించి వారి ఆరోగ్యం మీద దృష్టి సారించారు. అవ్వి కూడా కేసిఆర్ గారి ఆనవాళ్లుగా ఉన్నాయని వాటిని సైతం ఆపేసిన రేవంత్ రెడ్డి. మనకెందుకులే అనుకుంటే భవిష్యత్ లో కలెక్టర్ కార్యాలయంలో ఏదైనా అవసరం ఉంటే మళ్ళీ ఎక్కడో హైదరాబాద్ కు వెళ్ళాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. వికారాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి బలాన్ని అందించే నాయకులు మాత్రమే ప్రస్తుతం పార్టీలో ఉన్నారు. రాబోయే ఎన్నికల్లో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి నాయకత్వంలో గతంలో కన్నా ఎక్కువ సీట్లు గెలువబోతున్నాం. పార్టీలో సమన్వయంతో ముందుకు సాగుదాం. కే సి ఆర్ గారి సైనికులుగా పనిచేద్దాం, వికారాబాద్ లో బిఆర్ఎస్ జెండా ఎగురవేద్దాం. ఈ కార్యక్రమంలో టీ ఎస్ ఇ డబ్ల్యూ ఐ డి సి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్ గారు, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ గారు మరియు వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# త్రిపురనేని జానకి బోస్ సేవా తత్పరుడు



ఖమ్మం, నేటి శుభోదయ ::: విశ్రాంత ప్రధానోపాధ్యాయులు స్వర్గీయ త్రిపురనేని జానకి బోస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పిఆర్పిఏ జిల్లా కన్వీనర్, పిఆర్ టి యు మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు(వైవి) మాట్లాడుతూ" ఇబ్బందుల్లో ఉన్న వారిని చూసి వెంటనే స్పందించే గుణం చాలా తక్కువ మందికి ఉంటుంది. అలాంటి తత్వం స్వర్గీయ త్రిపురనేని జానకి బోస్ కి ఉద్యోగం చేసుకునే రోజుల్లోనే మిత్రులకు , పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారంటే వారు ఎంత మహోన్నతులో మనకు తెలుస్తుంది. ప్రతి మనిషి ఇబ్బందుల్లో ఉన్న వారికి చేయూత నిచ్చినప్పుడే జానకి బోస్ కి నిజమైన నివాళి సమర్పించిన వాళ్ళం అవుతాం. వారు మన హెల్పింగ్ హాండ్స్ లో సభ్యులు కావటం మనందరికీ మార్గదర్శకం కావడం గర్వకారణం" అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోత్కూరి మధు , కందుల వెంకట్ నర్సయ్య , డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ల లక్ష్మీ నాగేశ్వరరావు, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ రావు , జిల్లా మాజీ అధ్యక్షులు జి శంకరయ్య , కొంగర పురుషోత్తం రావు కొంగర పురుషోత్తమరావు , మద్దినేని ప్రసాదరావు , కొత్త శ్రీనివాసరావు , దండా గురవయ్య , చంద్రశేఖర్ , సాదు లక్ష్మణరావు , నల్లమోతు సురేష్ బాబు , సిరిపురం మోహన్ రావు శ్రీమతి వి నాగేంద్రమ్మ , కమల , వెంకటరత్నమ్మ ,జానకి బోస్ బాల్యమిత్రులు సహ ఉపాధ్యాయ మిత్రులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు




(నేటి శుభోదయ): నూజివీడు పట్టణంలోని స్వామి వివేకానంద 163 వ జయంతి ఉత్సవాలు చత్రపతి సదన్ నందు న్యాయవాది పరిషత్ నూజివీడు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభలో ప్రధాన వక్తగా డాక్టర్ సూరి సీతారామయ్య మాట్లాడుతూ చికాగో సదస్సులో స్వామి వివేకానంద భారతదేశపు ఔన్నత్యాన్ని గురించి ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా ప్రసంగించారని, వారిని ఆదర్శంగా తీసుకొని మన న్యాయవాదులు కూడా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దీక్ష పట్టుదలతో వృత్తిలో నైపుణ్యాలు సాధించి ముందు సాగుతారని అలాగే వివేకానంద జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో న్యాయవాదిపరిషత్తు జిల్లా అధ్యక్షులు వై హరి బాబు, నూజివీడు 15వ జిల్లా జడ్జి కోర్టు పరిధిలోని యూనిట్ అధ్యక్షులు రామినేని రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు రామిశెట్టి సత్యనారాయణ, వైయస్ దొరై, పలగాని రాంబాబు, కేహెచ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ వితరణ



ఏన్కూరు, (నేటి శుభోదయ):: ఏన్కూరు మండలం రాజలింగాల గ్రామానికి చెందిన మోతుకూరి పుల్లయ్య జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ ను కుమారుడు గోపాలరావు మంగళవారం గ్రామానికి వితరణగా అందజేశారు. సుమారు 80 వేల విలువైన ఫ్రీజర్ బాక్స్ ను గ్రామ సర్పంచ్ ధనసరి నవీన్, ఉపసర్పంచ్ గోగుల తిరపయ్య చేతుల మీదుగా గ్రామపంచాయతీ కార్యాలయానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నల్లమోతు వెంకట బాబు,కొంగర వీరయ్య, నరుకుళ్ల వెంకటేశ్వర్లు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, రెడ్డి బోయిన లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్టు అందించిన పోట్ల సురేష్ అన్నకు
# జల్లేపల్లి యూత్ ధన్యవాదాలు



తిరుమలాయపాలెం జనవరి 13 ( నేటి శుభోదయ): జల్లేపల్లి గ్రామ యువకులకు సోమవారం నాడు క్రికెట్ కిట్టు అందజేసిన మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్ జల్లేపల్లి గ్రామ యువతకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గుర్తించి, మా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పోట్ల కిరణ్ కుమార్ సోదరుడు మరియు అమ్మ కన్స్ట్రక్షన్ అధినేత అయిన పోట్ల సురేష్ అన్న మాకు అందించిన క్రికెట్ కిట్ ఎంతో అమూల్యమైనది, వెలకట్టలేనిది.ఆశయం మాది.. ఆయుధం మీది! మా గ్రామ యువత క్రీడా కలలను నిజం చేస్తూ, మీరు అందించిన క్రికెట్ కిట్ కేవలం ఆట వస్తువు మాత్రమే కాదు.. అది మాపై మీరు చూపిన బాధ్యత, నమ్మకం. క్రీడా స్ఫూర్తిని నింపుతూ, మైదానంలో మేము సాధించే ప్రతి పరుగులో మీ ఆశయ సాధన గుర్తు ఉంటుంది. ఈ గొప్ప సహాయానికి మా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని గ్రామ యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ తేజావత్ ఉపేందర్, గ్రామ యువకులు తురక వేణు, రమేష్, హరీష్, దిలీప్, గోపి, గోపిక్రిష్ణ, ప్రణయ్, రమేష్, ప్రవీణ్, వెంకన్న, రఘు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రభావిత ప్రాంతాల ప్రజలను ఆదుకుంటాం: మంత్రి వివేక్



మంచిర్యాల జనవరి 13, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: సింగరేణి ప్రభావిత ప్రాంతాల ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆర్కేపీ ఉపరితల గని ప్రభావిత వార్డుల్లో ఆయన పర్యటించారు. బాధిత వార్డు ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గనిలో పేలుళ్ల ధాటికి ఇల్లు పగుళ్లు తేలుతున్నాయని దీంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పేలుళ్ల ప్రభావం తక్కువగా ఉండేలా చూడాలని సింగరేణి జీఎం రాధాకృష్ణను ఆదేశించారు. వాయు కాలుష్యం పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## నామకరణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని రూరల్, జనవరి-13, నేటిశుభోదయ : మంథని మండలం విలోచవరం గ్రామంలో మంగళవారం సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాజేశం మనువని నామకరణ మహోత్సవం లో పాల్గొని బాబు ను ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. అయన వెంట బిఆర్ఎస్ నాయకులు కొండ రవీందర్, శంకర్ తదితరులు ఉన్నారు.

## రాజేంద్రనగర్ డిసిపిగా ఎస్ శ్రీనివాస్ నూతనంగా
## బాధ్యతలు చేపట్టినందుకు సత్కరించిన గుఱ్ఱంపల్లీ శామల్ రాజ్




రాజేంద్రనగర్,జనవరి13(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ డిసిపిగా ఎస్ శ్రీనివాస్ తిరిగి నూతనంగా బాధ్యతలు చేపట్టిన దానిని పురస్కరించుకొని మర్యద పూర్వకంగా కలిసి మొక్కను అందజేసి శాలువాతో సత్కరించడం జరిగిందని బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుఱ్ఱంపల్లీ శామల్ రాజ్ తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..సామాన్యుడు నిర్భయంగా కంటినిండా కునుకు తీయాలంటే అది పోలిసుల వల్లనే సాధ్యము అవుతుందన్నారు. రౌడీలు,గుండాలు, అక్రమార్కులు, దోపిడీ దారుల బారి నుండి ప్రజలను కాపాడేది పోలీసులే అని సూచించారు.అలాంటి ఉత్తమ బాధ్యతాయుతమైన పోలీసు ఉన్నతాధికారి(డిసిపి)గా రాజేంద్రనగర్ కు బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సమాజంలో మహిళలపై అత్యచారాలు,హత్యలు రోజురోజుకు పెరిగి పోతున్నాయన్నారు.ముక్కు పచ్చలారని చిన్నారులను కూడా అత్యాచారాలు చేసి హత్యలు చేస్తున్న ఘోరాలు చూస్తన్నామన్నారు.అలాంటి మానవ మృగాలను జనం చూస్తుండగా కాల్చివేస్తే భయం కలిగి అత్యాచార నేరాలు తగ్గే అవకాశం ఉందన్ని అభిప్రాయం వ్యక్తం చేసిన బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుఱ్ఱంపల్లీ శామల్ రాజ్.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి
# అనువైన స్థలాలను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: అన్ని హంగులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు.ఆర్మూర్ శివారులోని పిప్రి రోడ్డులో గల స్థలంతో పాటు,అంకాపూర్ శివారులోని స్థలాన్ని స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు,అనుకూల వాతావరణం,రవాణా సదుపాయం,విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుంది,నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు.సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి,సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ,ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోందని అన్నారు.ఇప్పటికే మంజూరీలు తెలుపబడిన ఆయా నియోజకవర్గాలలో వీటి నిర్మాణాలు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, రెవెన్యూ,ఇంజినీరింగ్ విభాగం సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## జూపెడ సబ్ సెంటర్ పరిధిలో ఉన్న గ్రామాల్లో
## ప్రజలందరూ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి
### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి వసుంధర






తిరుమలాయపాలెం జనవరి 13 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలంలో జూపెడ సబ్ సెంటర్ పరిధిలో ఉన్న గ్రామాల్లో ప్రజలందరూ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి వసుంధర తెలిపారు. మంగళవారం జూపెడ పల్లె దవాఖాన లో ఎన్ సి డి ఫాలో అప్ క్యాంపులో భాగంగా బీపీ షుగర్ పేషెంట్లు వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి, గ్రామ ప్రజలందరికీ మెరుగైన వైద్యం వందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి వసుంధర, గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి, ఎం ఎల్ హెచ్ పి ఓ జోత్స్న ఏఎన్ఎం లు రాణి ఎల్లమ్మ ఆశ వర్కర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్విటేషన్ జిల్లా కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించిన
### - ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: అంకాపూర్ గ్రామంలో ఇన్విటేషన్ జిల్ల కబడ్డీ టోర్నమెంట్ ను ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అంకాపూర్ అంటే ప్రపంచ దేశాలకు తెలిసే విధంగా ఆదర్శ గ్రామంగా ఉండడం చాలా సంతోషకరమని అంకాపూర్ గ్రామానికి 10 లక్షలతో మినీ స్టేడియం,6 లక్షలతో ఓపెన్ జిమ్ ని మంజూరు చేయించినట్లు తెలిపారు.ఆటలనేవి మానసికంగా,శారీరకంగా ఉత్తేజ పరుస్తాయని,ఆటలో గెలుపు ఓటమి లు సహజమని గ్రామంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని సర్పంచ్ దేవేందర్ రెడ్డి కి ఎల్లవేళలా తన తోడ్పాటు అందిస్తానని గ్రామ అభివృద్ధి కమిటీ ఎల్లవేళలా అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ,గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## రాచులూరు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని రాసులూరు గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ తీగమల సుమలత కృష్ణ ఆధ్వర్యంలో బాల బాలికలకు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది అనంతరం క్రికెట్ కబడ్డీ ఆట పోటీలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం పెద్దలు యువత గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది

# చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
### కల్లూరు. సి ఐ జయరామయ్య



పులిచెర్ల, జనవరి 13,(నేటి శుభోదయ) :సంక్రాంతి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కల్లూరు సీఐ జయరామయ్య ప్రజలకు సూచించారు. పండుగ రోజులలో కోడి పందేలు, జూదాలు వంటి చట్టవిరుద్ధ కార్యక్రమాలు నిర్వహిస్తే సంబంధితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ, గ్రామాలు మరియు పట్టణ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమ కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని, ప్రజల సహకారంతోనే పండుగను ప్రశాంతంగా నిర్వహించవచ్చని ఆయన అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపులు ఉండవని సీఐ సుబ్బరాయుడు స్పష్టం చేశారు.

## గోదా అమ్మవారి సేవలను తెలుగు మాడవీధుల్లో ఊరేగింపు





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 13 ( నేటి శుభోదయ): ధనుర్మాస వ్రత మహోత్స వములలో భాగంగా ఆఖరి 5 రోజులు గోదా అమ్మవారి నీరాట్టోత్సవము లు యాదగిరి దేవస్థానం నందు అంగరంగ వైభవముగా నిర్వహింప బడుతున్నది అందులో భాగంగా గోదా అమ్మవారికి పంచామృతాలతో నవ కలశ సన్నపనం నిర్వహించారు తదుపరి లక్ష్మి నరసింహ స్వామి మరియు గోదా అమ్మవారి సేవలను తిరు మాడవీధులలో ఊరేగింపు చేశారు.మధ్యాహ్నం తిరుప్పావై మంటపములో తిరువారాధన ఆరగింపు తీర్థప్రసాద గోష్టి నిర్వహింప బడుతాయి అమ్మవారికి శ్రీ స్వామివారికి గోదాకళ్యాణము. మరియు ఒడిబియ్యకార్యక్రమముతో ఈ నీరాట్టోత్సవములు జరుపబడును కాండూరి వేంకటాచార్యులు ప్రధానార్చకులు

## కామ్రేడ్ అనసూయక్కకు ప్రజాపంథ విప్లవ నివాళి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ (ప్రజాపంథ)పార్టీ నాయకురాలు కామ్రేడ్ అనసూయక్క ప్రథమ వర్ధంతి సందర్భంగా పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి,ఎన్.ఆర్ భవన్ లో కామ్రేడ్ అనసూయక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ అనసూయక్క సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు,మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కర్నాటి యాదగిరి జీవిత సహచరిగా,పార్టీ కార్యకర్తగా నిబద్ధతతో జీవించారన్నారు.పెళ్లయిన కొద్దిరోజులకే కామ్రేడ్ యాదగిరి పార్టీకోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేసినా,అనసూయక్క ఎదురు చెప్పలేదన్నారు.1975 ఎమర్జెన్సీ సమయంలో కామ్రేడ్ యాదగిరి రహస్య జీవితంలోకి వెళ్ళారని,అటు పోలీసు నిర్బంధాన్ని ఇటు ఆర్థిక కష్టాలను ఓర్చుకొని,కుటుంబాన్ని పోషించిందన్నారు.ఇద్దరు కూతుళ్లు,కొడుకు కులాంతర,ఆదర్శ వివాహాలను అనసూయక్క సంపూర్ణంగా స్వాగతించారన్నారు.ఎప్పుడూ ఆడంబరాలకు పోలేదన్నారు.పార్టీ ఇచ్చిన అలవెన్స్ లతోనే సర్దుకుంటూ,అతి సాధారణ జీవితం గడిపారన్నారు.జీవితాంతం పార్టీనీ కుటుంబంగా భావించి,పార్టీ పద్ధతిలోనే జీవించారని కొనియాడన్నారు.చనిపోయిన తర్వాత కూడా తన కళ్ళను లయన్స్ క్లబ్ కు,వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తన శరీరాన్ని దానం చేసి ఆదర్శమయ్యారన్నారు.కామ్రేడ్ యాదగిరన్న జీవిత సహచరిగా,పార్టీ సభ్యురాలిగా కామ్రేడ్ అనసూయక్క జీవితం పార్టీ కుటుంబాల్లోని మహిళలకు ఆదర్శనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్,జిల్లా నాయకులు ఎం.వెంకన్న,డి.రాజేశ్వర్ప్రజాసంఘాలనాయకులుఏ.రవీందర్, వి.గోదావరి,కే.సంధ్యారాణి, కే.భాస్కరస్వామి, రాధ,మేఘన,వర్ష,కే.గణేష్,డి.నవీన్,ఎం.సాయిబాబా,సాయరెడ్డి,సునంద,నర్సక్క,నితిన్,లలిత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కుటుంబ సభ్యులను కలిసిన తహశీల్దార్ జయసింహ



పులిచెర్ల, జనవరి 12,(నేటి శుభోదయ) : తిరుపతి జిల్లా. చంద్రగిరి మండలం నారావారిపల్లెలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులను. చిత్తూరు జిల్లా . పులిచెర్ల తహసిల్దార్ జయసింహ మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తహసిల్దార్ జయసింహను సీఎం కుటుంబ సభ్యులు ఆప్యాయతగా పలకరించారు. సినీ హీరో నారా రోహిత్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన
# ధర్పల్లి బిజెపి అధ్యక్షుడు మహిపాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ : నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన కురుమ బిరయ్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయనకు జిల్లా బిజెపి అధ్యక్షుడు దినేష్ కులాచారి ఆదేశాలతో సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేయగా మంగళవారం ధర్పల్లి మండల అధ్యక్షులు జిర్రా మహిపాల్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షులు జీర్రా మహిపాల్,సీనియర్ నాయకులు కర్క గంగారెడ్డి,కొట్టాల నరేష్ గౌడ్,మంద నరసయ్య,మంగలి కిషన్,సదానంద్ గౌడ్,బీజేవైఎం అధ్యక్షులు దోర్నాల రాజశేఖర్,మంద శ్రీకాంత్ అచ్యుతరాజ్,నితిన్ పాల్గొనడం జరిగింది.

## జాగృతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో
# సంక్రాంతి పండుగ సంబరాలు





నేటి శుభోదయ ప్రతినిధి 13 జనవరి : జహీరాబాద్ పట్టణంలోని శ్రీ జాగృతి జూనియర్ & డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగను ఉత్సాహంగా, సంప్రదాయ బద్ధంగా జరిపారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక అభిరుచి, భారతీయ సంప్రదాయాల పట్ల గౌరవం పెంపొందించేలా రూపొందించబడ్డాయి. కళాశాల ఆవరణను విద్యార్థులు మరియు అధ్యాపకులు రంగవల్లులతో, పతాకాలతో అలంకరించి పండుగ శోభను చాటారు. ముగ్గుల పోటీలతో పాటు, ఆటలు, పాటలపై నృత్యాలు, పాటల ప్రదర్శనలు, లాంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ముద్దడి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ – "యువతలో భవిష్యత్‌కు కావలసిన విద్యతో పాటు మన సంస్కృతి పట్ల గౌరవం కూడా ఉండాలి. ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో రుగ్మతగలిగిన విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో తోడ్పడతాయి" అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ సూరిశెట్టి ఉదయభాను విద్యార్థులను ప్రోత్సహిస్తూ, "ఈ తరం విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సంప్రదాయాల్ని స్థాయిగా నేర్చుకోవాలి" అన్నారు. డైరెక్టర్లు శ్రావణి, నవీన్ కుమార్, అనిల్, రాకేష్ మరియు అధ్యాపక బృందం ఈ వేడుకల ఏర్పాట్లలో కీలకపాత్ర పోషించారు. పూర్తి కార్యక్రమమంతా ఉత్సాహవంతంగా సాగి, విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. చివరగా ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ వేడుకలు కళాశాలలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి.

## శరీరం కాలిపోయి చికిత్స పొందుతున్న
## బాలికకు వైరా లయన్స్ క్లబ్ రూ 10,000ల ఆర్థిక సాయం




వైరా నేటి శుభోదయ: వైరాలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన మునగాల సింహాద్రి సరోజినీ దంపతుల మూడేళ్ల కుమార్తె దురదృష్టవశాత్తు వేడివేడి పప్పు గిన్నె లోని పప్పు మీద పడటంతో శరీరం కాలిపోయింది.. ప్రస్తుతం హైదరాబాదులో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆ కుటుంబానికి చిన్నారి వైద్య ఖర్చులు నిమిత్తం వైరా లయన్స్ క్లబ్ స్పందించారు.. వైరాలోని శిరిడి సాయి మందిరంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల నగదు సహాయాన్ని బాధిత కుటుంబ బంధువుడుమునగాల పుల్లయ్యకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు, సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు, కోశాధికారి గద్దె నీరజ రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు, క్లబ్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ చింతలపూడి వెంకటేశ్వరరావు మాదినేని దుర్గాప్రసాద్ సాయిబాబా మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోసు తదితరులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోగి మంటలు



వైరా నేటి శుభోదయ: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు లో వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భోగి మరియు సంక్రాంతి సందర్భంగా బ్రహ్మీ ముహూర్తంలో ఉదయం 4 గంటలకు భోగిమంటల కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ భోగి మంటలు కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని లయన్ కొమిరిశెట్టి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయంలు తెలిపే విధంగా ప్రతి ఒక్కరు ఎంతో ఆనందంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే సంక్రాంతి పండగ సందర్భంగా భోగి శుభాకాంక్షలు ఆయన తెలిపారు. ఈ భోగిమంటల కార్యక్రమంలో ప్రతి లయన్ మెంబర్ ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా నిలవాలి
### మన వంతు ఆర్థిక చేయూతను అందించాలి -: ఏనుగు హనుమంతరావు



వైరా నేటి శుభోదయ: ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడి మన వంతు ఆర్థిక చేయూత అందించాలని డాక్యుమెంట్ కన్సల్టెన్సీ నిర్వాకుడు లయన్ ఏనుగు హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ ముందుగా భోగి మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఎంతోమంది వివిధ కారణాల ద్వారా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని చదువుకునే నాలెడ్జ్ ఉండి ఆర్థిక స్థోమత లేక ఎంతో మంది విద్యార్థులు వెనకబడుతున్నారని అలాంటి వారికి మన వంతు చేతనైనంత ఆర్థిక సాయం అందించి వారికి అండగా నిలబడితే వారి భవిష్యత్తు మంచిగా ఉంటుందని ఆయన అన్నారు, రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని డాక్యుమెంట్ రైటర్ ఏనుగు హనుమంతరావు తెలిపారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఇలా త్రిపాఠి ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్‌తో చర్చించారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి,ప్రజా సంక్షేమ పథకాల అమలు,మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు.జిల్లా అభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ దిశగా తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

## ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ):: ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణానికి మోతుగూడెంలో ఏర్పాటుచేసిన శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మరియు జెకెసి ట్రస్ట్ చైర్మన్ టిడిపి చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రి నిర్మాణం 30 లక్షలతో చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఆయుర్వేదం అందరికీ అందుబాటులో ఉండేలా ఎటువంటి దుష్ఫలితాలు లేకుండా దీర్ఘకాలిక రుగ్మతలను అరికట్టేలా దోహదపడుతుందని ఆయుర్వేదానికి ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు ఆసుపత్రులు సంబంధిత వైద్యులను నియమించేందుకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయటం పట్ల చాలా ఆనందకరంగా ఉందని ఆరోగ్యానికి మించిన ఆస్తి ఏది లేదని ఆరోగ్యకరంగా ఉంటే అంతకంటే మించిన భాగ్యం ఉండదని ఆయుర్వేదాన్ని అందరూ ఆదరించి సద్వినియోగం చేసుకోవాలని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుండం శ్రీనివాస్ దొర. సర్పంచ్ ఆకేటి సీత, ఎంపీటీసీ వేగి చిన్న, వైద్యులు విజ్ఞు, షఫీ, వార్డు సభ్యులు దేవుడు, ముంద్రేటి వెంకటేశ్వర్లు. కార్యదర్శి గుంపెనపల్లి మోహన్, మార్కెట్ కమిటీ సభ్యుడు పి సాల్మన్ రాజు, గ్రామ పెద్దలు ఉలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ లపై అత్యవసర సమీక్షా సమావేశం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని / పెద్దపల్లి, జనవరి-13, నేటిశుభోదయ: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా సమీకృత భవనాల సముదాయం కార్యాలయం లో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ అత్యవసర విభాగంలో 108 అంబులెన్స్ లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సమక్షంలో ఉమ్మడి ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108 మేనేజర్ భూమా నాగేందర్, పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్



జంపాల కుమారస్వామి తో పెద్దపల్లి జిల్లాలో జూలపల్లి, రాగినేడు, రామగిరి, కాల్వ శ్రీరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 108 అంబులెన్స్‌ను కేటాయించాలని సూచించారు. గత కొద్దిరోజులుగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ప్రపోజల్స్ ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రస్తుతము జిల్లాలో పనిచేస్తున్న అంబులెన్స్ సేవలపై హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , జిల్లా స్పెషల్ అధికారి డాక్టర్ వాణిశ్రీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108 మేనేజర్ భూమా నాగేందర్, జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా లక్ష్మీ నియామకం



మంచిర్యాల జనవరి 13, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్గా కాసిపేట మండలానికి చెందిన రత్నం లక్ష్మిని నియమిస్తూ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె. సురేంద్ర మోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 11 మంది సభ్యులను నియమించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మార్కెట్ కమిటీ రేసులో దాదాపు అన్ని మండలాల నుంచి తీవ్రమైన పోటీ ఎదురైంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ మార్కెట్ కమిటీనీ నియమించేందుకు సమయం తీసుకున్నారు. ఇటీవల దేవపూర్ ఓరియంట్ ఎన్నికల్లో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వర్గం పైచేయి సాధించింది. ప్రేమ్ సాగర్ రావు వర్గాన్ని గట్టిగా ఎదుర్కొనేందుకు ఎమ్మెల్యే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేకు నమ్మకంగా ఉన్న యువ నాయకుడు రత్నం ప్రదీప్ తల్లి లక్ష్మిని ఎంపిక చేశారు.

## ఒక లక్ష ఎల్వో సి మంజూరు చేయించిన

### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

### అనారోగ్య బాధితులకు భరోసాకల్పిస్తున్న మంత్రి



మంథని, జనవరి-13, నేటిశుభోదయ: మంథని నియోజకవర్గంలోని మహాదేవ పూర్ మండలం నాగేపల్లి కి చెందిన ఎలాది ఇంద్రసేను అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ సహాయం కొరకు ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తశీ వీరికి ఒక లక్ష మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. చికిత్స కోసం ఒక లక్ష మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అధికార ప్రతినిధి ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గారు..

### మేయర్ పీఠం కోసమే ఓట్ల గందరగోళం..

### అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందనే భయంతోనే పాలక పక్షం ఓటర్ల జాబితాను తారుమారు చేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు.మంగళవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దిలీప్ కుమార్‌తో భేటీ అయ్యారు.ముసాయిదా ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న అక్రమాలు,పొరపాట్లపై చర్చించి,అభ్యంతరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఒక వార్డులోని ఓటర్లను కావాలనే మరో వార్డులోకి మార్చారని,అర్హులైన వేలాది మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.స్థానిక అధికార ప్రతినిధి కనుసైగల్లోనే అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ ముసాయిదాను 'తప్పుల తడక'గా తయారు చేయించారని విమర్శించారు."మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని సర్వేలు చెబుతుండటంతో, ఓటమి భయంతో అధికార పార్టీ అడ్డదారులు తొక్కుతోందని,ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగకుండా అధికారులు పాలక పక్షానికి తొత్తులుగా మారడం సరికాదు" అని ఎమ్మెల్యే మండిపడ్డారు.క్షేత్రస్థాయిలో మరోసారి విచారణ జరిపి,తప్పులను సరిదిద్దాలని,వార్డుల వారీగా ఓటర్ల విభజన శాస్త్రీయంగా ఉండాలని,ఓటర్ల జాబితాను సరిదిద్దకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని,అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# పల్లెల్లో సంక్రాంతి పండుగ సందడి..

### పిండి వంటకాలు..ఘుమఘుమలు

### గ్రామాలకు చేరిన పట్నం వాసులు

వైరా నేటి శుభోదయ: సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు రంగురంగుల ముగ్గులు..వాకిట్లో గొ బ్బిళ్లు..కోడి పందేలు.. అరిసెలు.. సకినాలు.. బూరెలు.. గారెలు.. చకినాలు.. మురుకులు..వంటి సంప్రదాయ పిండి వంటలతో ప్రతి ఒక్కరి ఇల్లు పండగ శోభతో వెలిగిపోతుంది.అనేక విశేషాలు కలిగి ఉన్న సంబరాల సంక్రాంతి పం డుగతో..పల్లెలన్నీ కళ కళ లాడుతున్నాయి.అంతేకాదు



హరిదాసు కీర్తనలు.. గాలిపటాలు..డుడు బసవన్నల ఆటపాటలతో ప్రారంభం కానుంది.మూడు రోజుల సంక్రాంతి పండుగలో భాగంగా..నేడు భోగి పండుగ..15.సంక్రాంతి..16 కనుమ పండుగ జరగనుంది.భోగి పండుగ రోజు ఉదయాన్నే భోగి మం టలతో పండుగ ప్రారంభమవుతుంది.పండుగ మూడు రోజులు ఉండడంతో.. పాటు మరో రెండు రోజులు అదనంగా సెలవులు రావడంతో పట్టణలలో నివ సించే వారితో పాటు విద్యార్థులు..ఉద్యోగ.. వ్యాపారాల కోసం ఇతర ప్రాంతా లలో ఉన్న వారంతా కుటుంబ సమేతంగా ఈ పండుగకు పల్లెకు చేరుకున్నా రు.దీంతో పల్లెలన్నీ సందడిగా మారాయి.పల్లెల్లో చిన్న..పెద్ద..యువతీ..యు వకులు సందడి చేస్తున్నారు..కాలేజీలకు మోడ్రన్ డ్రస్సులతో వెళ్లే వారంతా పండగరోజుసంప్రదాయంబట్టలు ధరించి పండుగ చేసుకుంటున్నారు.

### రెండో పెద్ద పండుగ సంక్రాంతి..

సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యం ఇంటికి చేరు కుంటుంది.చేతికి వచ్చిన పంటను చూసి అన్నదాతలు ఆనందం తో చిరు న వ్వులు చిందిస్తుంటారు.ఇంటికి చేరిన కొత్త ధాన్యంతో అన్నం వండుకొని తిన రు..ఎందుకంటే కొత్త బియ్యం తొందరగా అరగదు.అందుకే ఆ బియ్యానికి బె ల్లం జోడించి పరమాన్నం..అప్పాలు..అరిసెలు..సకినాలు తయారు చేస్తారు. ఇలా చేస్తే పిండి వంటలు చేసుకున్నట్లు ఉంటుంది.జీర్ణ సమస్యలు కూడా



రా వు.తమిళనాడులో కొత్త బియ్యంతో పొంగలి చేసి..నైవేద్యం పెడతారు.అం దుకే అక్కడ పొంగల్ అని పిలుస్తారు.పంట చేతికి అందించిన దేవుడికి ధన్య వాదాలు తెలుపుతూ అన్ని రకాల వంటలు చేసి నైవేద్యం సమర్పిస్తారు.అం దుకే ప్రకృతిని పూజించడంతోపాటు పశువును కూడా పూజిస్తుంటారు.

### నువ్వుల ప్రత్యేకత గురించి..

సంక్రాంతి పండుగ రోజు చేసే పిండి వంటలు అన్నింటిలోనూ నువ్వులు ఉప యోగిస్తారు.చాలా గ్రామాలలో నువ్వులతోనే పిండి వంటలు చేస్తుంటారు.కొం దరు నువ్వులను శని దేవుడికి రూపంగా భావిస్తారు.చాలా ప్రాంతాలలో సం క్రాంతి పండగ సమయాలలో నువ్వులను తప్పని సరిగా వినియోగిస్తారు.ను వ్వుల వాడకం వెనక ఆరోగ్య రహస్యాలు చాలా ఉన్నాయి.నువ్వుల ఉండే అధిక పోషకాలు వల్ల ఒంటికి వేడి చేస్తుంది.అందుకే ఆహారంలో నువ్వులు పెద్దగా ఉపయోగించరు.కానీ సంక్రాంతి పండుగ సమయంలో సూర్యుడు..ది శ మారడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.ఈ సమయములో నువ్వులను తి నడం వల్ల మారుతున్న వారానికి..శరీరానికి అలవాటు చేసినట్లు అవుతుం ది.

### రంగు రంగుల ముగ్గులు.

సంక్రాంతి పండగకి రకరకాల ముగ్గులు లోగిళ్లు ముందు దర్శనం ఇస్తాయి. రం గురంగుల రంగవల్లికలు మనసును ప్రశాంతంగా ఉంచుతాయి.గాలిపటా లు..గొబ్బిళ్లు..ఇలా సంక్రాంతికి ఎన్నో పాటిస్తుంటారు.మూడు రోజులు ఎక్క డ చూసినా వాకిళ్లలో ముగ్గులు కనిపిస్తాయి.హరిదాసులు..బుడబుక్కల వా రు గంగిరెద్దులు ఇలా వీధిలో సందడి చేస్తుంటారు.వీరికి తోచినంత సహాయ ము చేస్తే భగవంతుడికి సహాయం చేసినట్లుగా గ్రామాలలో ప్రజలు భావిస్తుం టారు.

### సందడిగా మారిన పల్లెలు..

సంక్రాంతి పండుగ సందర్భంగా పల్లెలన్నీ సందడిగా మారాయి.మూడు రోజు లు ఉండటంతో పాటు మరో రెండు రోజులు అదనంగా సెలవులు రావడంతో విద్యార్థులు..పట్టణాలలో నివసించే వారితో పాటు ఉద్యోగ వ్యాపారాల కోస ము ఇతర ప్రాంతాలలో ఉన్న వారంతా ఈ పండుగకు పల్లెకు చేరుకున్నారు. మారుతున్న కాలానికి తగ్గట్లుగా పనుల ఒత్తిడిలో నిత్యం బిజీగా ఉండే వా రంతా కొంత ప్రశాంత వాతావరణము కోసం కూడా పల్లెలు రావడానికి అవకా శం కలిసి వచ్చింది.అంతే కాకుండా ఆడపడుచులు..అల్లుళ్లు..కొత్తగా పెళ్లి చే సుకున్న దంపతులు కూడా సంక్రాంతి పండుగకు వచ్చేశారు.ఆడపడుచులు.. కొత్త అల్లుళ్లు..కోడళ్లతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమయ్యారు.సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ముగ్గులు పోటీలు..ఆట పాటలతో సంక్రాంతి సంబరాలను అంబరానంటేలా జరుపు కుంటున్నారు. సంక్రాంతి పండుగకు అమ్మాయిలు అందంగా ముస్తాబయ్యారు.లంగా ఓణీల లో అందంగా సింగారించుకుని..అందంగా సంక్రాంతిని సెలబ్రేట్ చేసుకుంటు న్నారు. అందంగా రెడీ అయ్యి..స్నేహితులతో కలిసి మూడు రోజులు పండగ జరుపుకుంటున్నారు.రంగవల్లుల సంక్రాంతిలో అమ్మాయిలదే హవా అంటే ఒప్పుకోక తప్పదు.

## మేడారం జాతరకు ఈసారి దాదాపు 3 కోట్ల మంది హాజరయ్యే అవకాశం

### సమ్మక్క--సారలక్క జాతరను కుంభమేళాకు మించి ఘనంగా నిర్వహించాలి

### రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు,

### సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ

### రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క



హైదరాబాద్/ములుగు జనవరి 13 (నేటి శుభోదయ ప్రతి నిది): ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి దాదాపు మూడు కోట్లమంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై నేడు డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో రాష్ట్ర గిరిజన, ఎస్సి సంక్షేమ, ... శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్, రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి దనసరి అనసూయ (సీతక్క) లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సవ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు



జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క--సారలక్క జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు--సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్సులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్బంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్బంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణ రావు లు ఆవిష్కరించారు.

# సంక్రాంతి సంబరాల్లో దేప సురేఖ భాస్కర్ రెడ్డి

( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 13:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం, రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ లిదేప సురేఖ భాస్కర్ రెడ్డి లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి లిసంక్రాంతి శు భాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా దేప సురేఖ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను అందరూ కలిసికట్టుగా





జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. కాలనీలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంక్రాంతిని 'కోతల పండుగ' అని కూడా పిలుస్తారు. చేతికి వచ్చిన పంటను చూసి మురిసిపోతూ, ఆ ఆనందాన్ని ప్రకృతితో పంచుకుంటారు. రైతులు తమ శ్రమ ఫలించినందుకు కృతజ్ఞతగా సూర్యభగవానుడికి నైవేద్యాలు సమర్పిస్తారు. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి, వాటి మధ్యలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పూలతో అలంకరిస్తారు. ఇది లక్ష్మీ దేవికి ఆహ్వానం పలుకుతుందని నమ్మకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో



వాసవి కాలనీ ప్రెసిడెంట్, చంద్రశేఖర్ , టి ఎన్ జి ఓ ఎస్ ప్రెసిడెంట్ చిలక నరసింహారెడ్డి, తోట శ్రీనివాస్, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఐతరాజు అంజయ్య, ప్రెసిడెంట్ సెక్రటరీలు, వంశీ, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, రామారావు ,సంజీవరెడ్డి, గట్ల రవీంద్ర,మధు, తలాటి రమేష్ నేత, ముప్పిడి లింగా స్వామి గౌడ్, రామకృష్ణ గౌడ్, సైదులు, మరియు తదితరులు పాల్గొన్నారు...

## షాద్ నగర్ వేదికగా బహుజనుల ఆత్మగౌరవ బహిరంగ.

### విలేకరుల సమావేశంలో పల్లాటి రాములు.

### బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోరుతున్నాం.





ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)జనవరి 13: భావి భారత ప్రధాని ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు బడుగు బలహీన వర్గాల దిక్సూచి అక్క బెహేన్ జి కుమారి మాయావతి 70 వ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల ఆత్మగౌరవ సభ ఈ నెల 15వ తేదిన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలని ఎల్ బి నగర్ బీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఇంచార్జి పల్లాటి రాములు మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ వేదిక గా 15వ తేది నాడు జరిగే బహిరంగ సభ తెలంగాణ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా జనసమీకరణ జరగాలని పిలుపునిచ్చారు ప్రతీ నాయకుడు జనసమీకరణ చేసి సభను జయప్రదం చెయ్యాలి అని కోరారు ఈ కార్యక్రమం లో రంగా రెడ్డి జిల్లా ఇంచార్జి బండారు రవి కుమార్ ముదిరాజ్, జిల్లా జనరల్ సెక్రటరీ నితిన్ కిషోర్ జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్ జిల్లా మహిళ కన్వినర్ కంబాలపల్లి శాంత జిల్లా సోషల్ మీడియా కన్వినర్ యంజాల ప్రహ్లాద్ బీఎస్పీ ఎల్ బి నగర్ ఇంచార్జ్ లు మంత్రి జగన్ సాయిరాం కృష్ణ ముదిరాజ్ అధ్యక్షులు వి సంపత్ సెక్రటరీ కుమార్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ లు వంగాల కృష్ణ ప్రసాద్, బంగరిగళ్ళ మహేందర్ లు,అధ్యక్షులు గుండె శ్రీనివాస్ బి వి ఎఫ్ కన్వినర్ అజయ్ కుమార్ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కేతావత్ బహుగుణ నాయక్ అధ్యక్షులు లట్వి రాజు ప్రధాన కార్యదర్శి సురేందర్ సీనియర్ నాయకులు చిత్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాటేదాన్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు ప్రధానం:పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

### ముగ్గులకు సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత ఉంది:పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.



రాజేంద్రనగర్,జనవరి13(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి మైలార్దేవపల్లి డివిజన్ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మైలార్దేవపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలు ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరయ్యారు.ముగ్గుల పోటీలు సందర్భంగా



మన సంప్రదాయాలను గౌరవిస్తూ,మహిళలు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు.ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి,ముగ్గల పోటీలో పాల్గొన్న అందరికి కార్తీక్ రెడ్డి బహుమతులు అందిచడం జరిగింది.అత్యుత్తమ ముగ్గులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల జీవితంలో నిత్యం వెలుగు వెరిజిల్లాలని ఆ దేవుని కటాక్షం ప్రజలపై ఉండాలని,ఆనందంగా పండగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధముగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల వెంకటేష్ ను అభినందించారు.బహుమతులు గెలుచుకున్న విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా సోదరీమణులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి,డి.రమేష్ ముదిరాజ్,నోముల రాము యాదవ్,అక్కేమం రఘు యాదవ్,బండ రాజేష్ యాదవ్,ఉప్పల్ శ్రీను,ప్రవీణ్,సన్నీ,సునీల్,పోతరాజు రమేష్,కే.లక్ష్మీ,సరిత,భూదేవి రెడ్డి,సుగుణమ్మ,లక్ష్మి ప్రసన్న, పుష్ప,లలిత,శిరీష,సారిక,కృష్ణవేణి,మైసిరెడ్డి గంజి రాజు,సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ఎర్రపల్లి ప్రవీణ్,మహేందర్ ముదిరాజ్,కొంపల్లి జగదీష్, నరేష్ యాదవ్,అశోక్,నానీ, మధు చారి,కృష్ణ ముదిరాజ్, నాయకులు కార్యకర్తలు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు విద్యుత్ భారాన్ని తగ్గించడానికే గృహజ్యోతి పథకం

### ఆరుట్లలో 1700 కుటుంబాలకు గృహజ్యోతి ద్వారా లబ్ధి

### ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి జనవరి 13: మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో పేదలకు విద్యుత్ భారాన్ని తగ్గించడానికే ప్రభుత్వం గృహజ్యోతి పథకం తీసుకొచ్చిందని గృహజ్యోతి పథకం ద్వారా లక్షలాది నిరుపేదల ఇంట్లో వెలుగులు నిండుతున్నాయని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు మంగళవారం రోజున తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ వారు పేదప్రజలకు అందజేస్తున్న సున్నా బిల్లు ప్రొసీడింగులను లబ్దిదారులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి సామాన్యులపై ఆర్థిక భారం తగ్గించిందని వాడే ఆరుట్ల గ్రామంలో 1700 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ చెరుకు సర్పంచ్ కంబాలపల్లి జగ్గారాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేగవత్ లక్ష్మానాయక్ దాసరవాని రమేష్ వెదిరే రమణారెడ్డి మార సురేష్ అంతటి రాజుగౌడ్ కావలి రమేష్ మానిపాటి వెంకటేష్ ఎన్నిదల సురేష్ సుంకరి ప్రవీణ్ గౌడ్ మద్దెల బాలరాజు సూకం బాలరాజు మంద దసరథ్ రెడ్డి సూకం మల్లేష్ ఆర్ల శ్రీకాంత్ మార వర్కతాలు ఆదెప్ప మధు దండ వెంకన్న మరియు విద్యుత్ శాఖ అధికారులు వెంకటేష్ గృహజ్యోతి లబ్దిదారులు ప్రజాగులు భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన టీఎన్జీవో అధ్యక్షుడు సుమన్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్,టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ఆధ్వర్యంలో ఐడీఓసి కార్యాలయంలో జిల్లా మెజిస్ట్రేట్,కలెక్టర్ ఇలా త్రిపాఠి మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించి,వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ కి టీఎన్జీవోస్ పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యవర్గ బృందం,టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్,జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి,టీఎన్జీవో ముఖ్య సహచరులు వనమాల సుధాకర్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ప్రారంభమైన నిరి9 అంతర్జాతీయ చలన చిత్రోత్సవం 2025 ..

### రెండు రోజుల సినిమా వేడుకలు ప్రారంభం




నేటి శుభోదయ: హైదరాబాద్ ప్రతినిధి.. సినిమా, సృజనాత్మకత శక్తివంతమైన కథనం లకు సంబంధించిన రెండు రోజుల ఉత్సాహభరితమైన వేడుకకు నాంది పలుకుతూ, హైదరాబాద్‌లోని రాజ్ భవన్ సంస్కృతి ఆడిటోరియంలో నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం యొక్క మూడవ ఎడిషన్ ఈరోజు విజయవంతంగా ప్రారంభించబడింది. ఈ గొప్ప ప్రారంభోత్సవ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న చలన చిత్రనిర్మాతలు, కళాకారులు, సాంస్కృతిక ప్రముఖులు, సినిమా ప్రేమికులను ఒకచోట చేర్చి, ఉత్సవానికి స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని అందించింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ జాతీయ అవార్డు గ్రహీత, బాలీవుడ్ నటి సీమా బిశ్వాస్, తెలుగు చిత్ర దర్శకుడు ఎస్.వి.కృష్ణారెడ్డి, ప్రముఖ గాయని , సాంస్కృతిక చిహ్నం లౌ మాజా,అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన నటి కార్లిటామౌహిని, గౌహతి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అజిత్ బోర్తాకూర్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, తెలుగు, అస్సామీ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ చిత్రనిర్మాతలు, దర్శకులు, సృజనాత్మక నిపుణులు పాల్గొన్నారు. తద్వారా, ఈ ఉత్సవం




ప్రారంభ దినోత్సవానికి అపారమైన గౌరవమును జోడించారు.ఈ సందర్భంగా నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం యొక్క అధికారిక సావనీర్‌ను సినిమాటోగ్రఫీ మంత్రి కె. వెంకట్ రెడ్డి వీడియో సందేశం ద్వారా విడుదల చేశారు, ఈ సావనీర్‌ను జితు రాయ్‌మేధి ఎడిట్ చేశారు. ఈ ఉత్సవాలు ఒక అద్భుతమైన సాంస్కృతిక అనుభవాలు. ప్రారంభోత్సవంలో కూచిపూడి మరియు సత్రియా నృత్య రూపాలు ప్రదర్శించబడ్డాయి, తరువాత అస్సామీ గాయని మనీషా బోర్దోలోయ్ తెలుగు, అస్సామీ భాషలలో ఆధ్యాత్మిక గీతాలు ఆలపించారు. తద్వారా వైవిధ్యానికి సంబంధించిన రెండు రోజుల చలనచిత్ర వేడుకకు నాంది పలికారు. ఈ చలనచిత్ర వేడుక భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి విదేశాల నుండి పలు చిత్రాలను ఒకచోట చేర్చింది.తన స్వాగతోపన్యాసంలో, ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మని దేవి ఖౌండ్ మాట్లాడుతూ, "కథలకు స్వస్థపరిచే, ప్రశ్నించే, ఏకం చేసే శక్తి ఉంటుందనే నమ్మకంతో నిరి9 అనే వేదిక ఆవిర్భవించింది. ఈ ఉత్సవం కేవలం సినిమాల గురించి మాత్రమే కాదు, వినబడటానికి అర్హత ఉన్న స్వరాల గురించి , స్థానం అవసరమైన కథనాల గురించి" అని అన్నారు. ఈ ఉత్సవాన్ని సాధ్యం చేసిన మద్దతుదారులు, సహకారులు, కళాకారులు, భాగస్వాము లందరికీ డాక్టర్ ఖౌండ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు, అదే సమయంలో ఈ సినిమా వేడుకకు హైదరాబాద్‌కు వచ్చిన ప్రముఖులు, చిత్రనిర్మాతలు, అతిథులందరినీ హృదయపూర్వకంగా స్వాగతించారు. రెండు రోజుల పాటు, హైదరాబాద్‌లోని ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్‌లో ఫీచర్ ఫిల్మ్, షార్ట్ ఫిల్మ్, షార్టర్ ఫిల్మ్ మరియు డాక్యుమెంటరీతో సహ బహుళ విభాగాలలో ఎంపిక చేయబడిన చిత్రాలు పోటీపడతాయి. మొదటి రోజు మరియు 2వ రోజు అధికారికంగా ఎంపిక చేయబడిన దహిని, జుయిఫుల్, కుహిపత్, ఘర్, ధోంగులోయి, ది ఎలిఫెంట్ హెవెన్, గోల్డెన్త్రెడ్, పాపా, చోరి, ఇలిష్, అబాసేషాట్, మనితాశుభవం, క్యారెక్టర్, బియాండ్ ది అన్‌ఫినిష్డ్, ది అగ్లీ గ్రీన్ ప్లానెట్, ఓమ్నిప్రెజెంట్, శేష్ చితి, పా పోటీ విభాగంలో మరియు విమర్శకుల ప్రశంసలుపొందిన చిత్రం ' కూకీ' , అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఫీచర్ ఫిల్మ్ ' ది వాయిస్ ఆఫ్ హింద్ రజబ్ల వంటి సినిమాల వరుస ప్రదర్శనలు ఉంటాయి.ప్రపంచవ్యాప్తంగా చలనచిత్ర నిర్మాతలకు స్ఫూర్తినిచ్చేలా నగదు అవార్డులను అందించే 15 చలనచిత్రోత్సవాలలో ఈ ఉత్సవం ఒకటి.ఈ ఉత్సవంలో రూ. 4,30,000 నగదు బహుమతులు, ప్రత్యేక గుర్తింపులు , వ్యక్తిగత అవార్డులతో పాటు ప్రదానం చేస్తారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గౌరవం, ఉత్తమ చలనచిత్రంగా డాక్టర్ జుబీన్గార్గ్ స్మారక అవార్డును ఈ ఉత్సవంలో అత్యుత్తమ చలనచిత్రానికి ప్రదానం చేస్తారు.ఈ వేడుకలో పాల్గొనేవారు, ప్రేక్షకులలో అపారమైన ఆసక్తితో, జనవరి 11న జరిగే 2వ రోజు మరింత పెద్దదిగా ఉంటుందని హామీ ఇస్తుంది.మరింత ఆకర్షణీయమైన ప్రదర్శనలు, ఇంటరాక్టివ్ సెషన్‌లు ఉంటాయి. తెలుగు అస్సామీ హిందీ చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ కళాకారులు, దర్శకులు, నిర్మాతలతో పాటుగా తెలంగాణ ప్రభుత్వం తరపున బాధ్యత వహించే సంబంధిత ప్రభుత్వ అధికారులు పాల్గొనగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అవార్డుల వేడుక కూడా ఉంటుంది, ఎందుకంటే నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం అనుసంధానించే, సవాలు చేసే , పరివర్తన చెందే సినిమాను వేడుక జరుపుకోవడం కొనసాగిస్తోంది అని తెలిపారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ



నేటి శుభోదయ హైదరాబాద్, జనవరి 13: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ స్కిల్ అకాడమీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది. ఇంటర్మీడియట్ పాస్, ఇంజనీరింగ్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు, అలాగే వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చు. వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో విద్యార్థులు మరియు పని చేసే నిపుణులను అధునాతన నైపుణ్యాలతో సన్నద్ధం చేయడమే లక్ష్యం. అకాడమీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్‌లో డిప్లొమా, పిజి డిప్లొమా మరియు మాస్టర్ ప్రోగ్రామ్‌లను అందిస్తోంది. శిక్షణ ఆన్‌లైన్‌లో నిర్వహించబడుతుంది. తర్వాత పరీక్షలు ఉంటాయి. విజయవంతమైన అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆమోదించిన సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయి. కోర్సుల వ్యవధి ఐదు నుండి పది నెలల వరకు ఉంటుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్, హెల్త్‌కేర్, ఫైనాన్స్, ఇంజనీరింగ్, మీడియా, మార్కెటింగ్, ప్రభుత్వం, రక్షణ, వ్యవసాయం, రిటైల్, గేమింగ్ మరియు విద్య వంటి రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తుండటంతో, నైపుణ్యం కలిగిన ఏఐ నిపుణులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. కేంద్ర ప్రభుత్వ థింక్ ట్యాంక్ అయిన నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, రాబోయే ఐదు సంవత్సరాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా 40 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయని భావిస్తున్నారు. ఈ కోర్సులు పూర్తి చేసే అభ్యర్థులకు విదేశాలలో అధిక జీతం వచ్చే ఉద్యోగాలు సహా విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని భావిస్తున్నారు. ఆసక్తిగల అభ్యర్థులు www.nationalskillacademy.in లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం, హైదరాబాద్‌లోని నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ 9505800050 ని సంప్రదించండి అని వెంకట రెడ్డి అన్నారు.

## బాసర ఆలయంలో విజిలెన్స్ విచారణ

### భక్తులుగా వచ్చి.. అక్రమాలను గుర్తించారు



మంచిర్యాల జనవరి 13, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో: బాసర సరస్వతీ ఆలయంలో విజిలెన్స్ విచారణ జరిగింది. ఇందులో వివిధ విభాగాల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు గుర్తించారు. బాసర ఆలయంలో అవినీతి అక్రమాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ కు చెందిన విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. వీరు రెండ్రోజుల క్రితం సాధారణ భక్తులుగా వచ్చి ఆలయంలో టికెట్ ధరలు, టెండర్ల నిర్వహణ తీరు, అధికారుల పనితీరు పరిశీలించారు. ఓ కౌంటర్ లో టికెట్ కొనుగోలు చేసి లడ్డూ, పులిహోరా తీసుకున్నారు. అక్షరాభ్యాసం టికెట్ కొనుగోలు చేశారు. కౌంటర్ లోపల పాత టికెట్లు ఉన్నట్లు గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్నారు. టెండర్ల నిర్వహణ.. ఈ సంవత్సరం ఎన్నింటికి నిర్వహించారు.. వీటి ద్వారా వచ్చిన ఆదాయ వివరాలను అక్కడున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

**పలు విభాగాలపై అనుమానం..**

తొలుత అన్ని విభాగాలను విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. అనుమానం వచ్చిన లడ్డూ, వివిధ సేవల టికెట్ కౌంటర్, అన్నదాన విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల్లో ఒకటి, వారి ముందు మరొకటి ఉండటంతో తేడాలను గుర్తించారు. ఆలయానికి వచ్చే వీఐపీలకు సన్మానించే కండువాల కొనుగోళ్లలో అవినీతి జరిగినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఇంతకుముందు ఎవరు వచ్చినా వారికి ఆలయం తరఫున సన్మానం మిగిలిన సేవలు అందించేవారు. వాటితో ఆలయ ఆదాయానికి భారీగా గండిపడినట్లు తెలిసింది. దీనిపై విజిలెన్స్ అధికారులు ఉన్నతాధికారులకు రెండ్రోజుల్లో నివేదిక అందజేయనున్నారు. ఏ విభాగం ప్రభావం పడుతుందోనని ఆలయాధికారులు భయాందోళనకు గురవుతున్నారు.

## భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాము




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 13 (నేటి శుభోదయ)పట్టణంలోని బిజెపి కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టిన ఘనత నరేంద్ర మోదీ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పట్టణ ప్రజలను కోరుతున్నాం పట్టణంలో కూడా ఎన్నో ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ పథకాలు నిర్వాహణం జరుగుతున్నాం మీరు ఓటు వేసే మా కార్యకర్తలను అఖండంగా మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాం పట్టణంలోని అన్ని వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తుంది ఏ పార్టీతో పొత్తు పెట్టుకుని ఆలోచన బీజేపీకి లేదు గమనించాలి 12 వార్డుల్లో బీజేపీ పోటీ చేస్తుంది.కేవలం డబ్బు , మద్యం ఆశ చూపించి కొందరు వ్యక్తులు గెలవాలని చూస్తున్నారు అలాంటి వారికి దూరంగా ఉండి నిజాయితీగా పని చేసే వారిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. కచ్చితంగా యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ బీజేపీ కైవసం చేసుకుంటుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు .ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ ,జిల్లా భానుచందర్ ,కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ ,పలుగుల సురేష్ ,సీనియర్ నాయకులు బెలకల పల్లి శ్రీనివాస్,బండరవు మల్లేష్ ,బోడ సురేష్ ,శివరాత్రి శ్రీశైలం ,ఆకుల దేవేందర్ ,వంశీ ,అనిల్ ,శివ, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అవగాహన సదస్సు

### ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### ముత్తారం ఎస్సై రవికుమార్



ముత్తారం:నేటి శుభోదయం-13: ముత్తారం మండలంలోని ఓడేడ్,మచ్చుపేట గ్రామంలో ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవికుమార్ ప్రజలకు హెల్మెట్ వినియోగం,సీట్ బెల్ట్ ధరించడం,మద్యం సేవించి వాహనం నడపడం,అతివేగంగా వాహన నడపడం,ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ,సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని,పోలీస్ శాఖ వారికి సహకరించాలని సూచించారు.రెండు గ్రామాల ప్రజలు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని,నిబంధనలను పాటిస్తామని,పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తాజ్ పూర్ లో ముగిసిన ముగ్గుల పోటీలు

### ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

### విజేతలకు నగదు బహుమతులు అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 13 (నేటి శుభోదయ)భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం దగ్గర సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు . ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు . విజేతలుగా నిలిచిన మహిళలకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ చేతుల మీదుగా మొదటి బహుమతి 2500 రూపాయలు , ద్వితీయ బహుమతి 1500 రూపాయలు , తృతీయ బహుమతి 1000 రూపాయలు నగదు



బహుమతులు అందజేశారు . ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలకు , మహిళా సోదరీమణులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు . ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలకు , పోటీలో పాల్గొన్న ప్రతి మహిళా సోదరికి శుభాకాంక్షలు తెలిపారు . గ్రామంలోని ప్రతి కుటుంబం ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు . గ్రామ పంచాయితీ పాలక వర్గ సభ్యులకు , గ్రామ సిబ్బందికి , గ్రామ ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు .

## ట్రాఫిక్ నిబంధనల పాటింపుతోనే ప్రాణ రక్షణ

### నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ

### తట్టి అన్నారంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 13: ట్రాఫిక్ నిబంధనల పాటింపుతోనే ప్రమాదాలు అదుపులో ఉంటాయని, ప్రాణరక్షణ జరుగుతుందని నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మక్బూల్ జానీ అన్నారు. మంగళవారం నాగోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జానీ ఆధ్వర్యంలో తట్టిఅన్నారం వార్డు కార్యాలయంలో అరైవ్ అలైవ్ సురక్షిత ప్రయాణం క్షేమంగా చేరుకోండి అనే అంశంపై రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మక్బూల్ జానీ మాట్లాడుతూ.ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో మద్యం సేవించడం, అతివేగం, నిర్లక్ష్యం వంటి అలవాట్లు ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. ప్రజలు రోడ్డు భద్రతపై మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం డీఐ మహేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం బాధ్యతగా గుర్తించాలని కోరారు. అనంతరం తట్టి అన్నారం మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నడుస్తున్నప్పుడు లేదా వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం ప్రాణాంతకమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. జీబ్రా క్రాసింగ్లు, సిగ్నల్స్ పాటించాలి, రోడ్డు దాటే ముందు ఎడమ--కుడి వైపుల చూసి జాగ్రత్తగా వెళ్లాలని తెలిపారు. రద్దీ ప్రాంతాలు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే రోడ్లను గుర్తించి మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు భయపడకుండా, బాధితులను తక్షణమే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణాలను నిలపాలని పిలుపునిచ్చారు. సమయానికి అందే సహాయం అనేక ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ఉస్మాన్, మల్లేష్, పరశురామ్, గోవర్ధన్, భిక్షపతి, సందీప్, అజీమ్, ఖాతిజ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## పులిగడ్డ గ్రామ అభివృద్ధికి గ్రామస్థుల సహకారం అవసరం

### పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్



అవనిగడ్డ, జనవరి 13 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) గ్రామాభివృద్ధికి గ్రామస్థుల సహకారం అవసరమని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ అన్నారు. మంగళవారం గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా ముళ్లకంపలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జెసిబి, ప్రజలను పెట్టి ముళ్లకంపలను తొలగించడం జరిగిందన్నారు. పులిగడ్డ గ్రామాన్ని సుందరవనంగా తీర్చిదిద్దటమే కాకుండా పులిగడ్డ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని కోరారు..పులిగడ్డ జంక్షన్ దగ్గర నుండి సాయిబాబా గుడి వరకు ఫెన్సింగ్ వేసి దాని ప్రక్కన మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పంచాయతీ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, పంచాయతీ ఈవో బి.అనిత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## యాడికిలో జేసీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



యాడికి జనవరి 13 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు సంక్రాంతి పండగ పురస్కరించుకుని యాడికిలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణం నందు మంగళవారం ఉదయం సంక్రాంతి



హరితలక్ష్మి ముగ్గుల పోటీ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించబడినది. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి 167 మంది పాల్గొనగా 17 మంది మహిళలకు నిర్వాహకులు బహుమతులను ప్రధానం చేసినారు. మిగిలిన వారందరికీ కన్సోలేషన్ బహుమతులు ఇచ్చినారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగరాగిణి హాజరైనారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమా నాగరాగిణి మరియు వారి మిత్రబృందం న్యాయ నిర్ణేతలు గా వ్యవహరించినారు. సంక్రాంతి హరితలక్ష్మి పోటీల్లో పాల్గొని గెలుపొందిన వారి వివరాలు మొదటి బహుమతి ఎం నాగలక్ష్మి రెండవ బహుమతి సరిత మూడవ బహుమతి శరణ్య నాలుగవ బహుమతి శిరీష ,ఐదవ బహుమతి రేణుకా దేవి ,ఆరవ బహుమతి వనజ ,ఏడవ బహుమతి నాగలక్ష్మి ,ఎనిమిదవ బహుమతి హేమలత ,తొమ్మిదవ బహుమతి శ్రావణి ,పదవ బహుమతి రాజేశ్వరి 11వ బహుమతి అశ్విని 12వ బహుమతి రాజి 13వ బహుమతి వర్షిత 14వ బహుమతి మాదాన ఈశ్వరి 15వ బహుమతి జోష్ణ 16వ బహుమతి బిందుమతి 17వ బహుమతి మౌనిక బహుమతులు గెలుపొందిన వారికి తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి తాడిపత్రి మార్కెట్ యార్డ్ చైర్మన్ భూమ నాగరాగిణి మరియు దాతలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం నకు సహకరించిన స్పాన్సర్లు దడియాల ఆదినారాయణ, డిపో రాజు అండ్ ఫ్రెండ్స్, గొర్తి రుద్రమ నాయుడు, స్టోర్ డీలర్ల సంఘం, జనసేన సునీల్ కుమార్,టెన్సింగ్ నాయుడు, తిరం పురం నీలకంఠ గుండా నారాయణస్వామి, కూన వెంకటస్వామి గన్నే రమేష్, వంగనూరు రాజశేఖర్,స్టాంపుల సూరి, దేవేంద్ర నాయుడు,సునీత పట్టు వస్త్రాలయం, వద్ది రాజశేఖర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, ఇండ్ల నందగోపాల్, వెలిగండ్ల ఆదినారాయణ,వెలిగండ్ల ఉపేంద్ర కోడూరు చంద్రశేఖర్ రెడ్డి,మారుతి సెల్ పాయింట్,వంకం నాగమయ్య, కుమ్మేత నాగేంద్ర, మారుతి ఎలక్ట్రానిక్స్, విశ్వం, నరేంద్ర డెకరేషన్స్,కడ్డీల నాగేంద్ర కి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.....

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు భోగి సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు..

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లెపు మాధవరావు..



నేటి శుభోదయ శేరిలింగంపల్లి ప్రతినిధి.. : ప్రజలకు, మిత్రులకు, శ్రేయాభిలాషులకు మరియు ? బంధుమిత్రులు, కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహాల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేసిన మాధవరావు. ఈ సందర్భంగా వల్లెపు మాధవరావు మాట్లాడుతూ భోగి నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం ఆనవాయితీ అని ఆవు పేడతో తయారైన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు లాంటివి భోగి మంటల్లో వేస్తారు అని. అంతే కాకుండా ఇంట్లోని పాత వస్తువులను కూడా భోగి మంటల్లో వేస్తుంటారు అని అంటే పనికిరాని చెత్త ఆలోచనలకు స్వస్తి పలికి.. కొత్తమార్గంలోకి పయనించాలని దీని అర్థం అని తెలియజేసారు. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభం కానుండటంతో.. కాలంతో వచ్చే మార్పులను ఆహ్వానించడానికి సిద్ధంగా ఉండాలని బోధించేదే భోగి పండుగ అని, ప్రజలందరు సుఖసంతోషాలతో చక్కటి వాతావరణంలోఆనందయకంగా కుటుంబ సభ్యులతో కలిసి మీరు ఆనందోత్సాహాల మధ్య భోగి పండగను జరుపుకోవాలాని మనసారా కోరుకుంటూ మరోసారి మీకు భోగి పండుగ ?శుభాకాంక్షలు? తెలియజేశారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): చింతూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అలాగే చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ల నేతృత్వంలో ముగ్గుల పోటీలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక భాస్కర స్కూల్ సహకారంతో నిర్వహించారు అదే పాఠశాల ఆవరణలో ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ ముగ్గుల పోటీలకు స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో సుమారు 30 మంది మహిళలు ముగ్గుల పోటీలకు హాజరై నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు పోలీస్ శాఖ వారు



బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతూరు ఏ ఎస్పీ హేమంత్ బొడ్డు పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు ఎస్పీ బహుమతులను అందజేశారు బహుమతి ప్రధానం అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ముందుగా అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా ప్రతి ఒక్కరు ఈ సంక్రాంతి పండుగను ఉత్సాహంగా కుటుంబంతో గడిపి సంతోషంగా జరుపుకోవాలని ఆయన కోరారు.అంతేగాని ఎటువంటి జోధా క్రీడలకు కోడిపందాలకు వెళ్లొద్దని ఆయన తెలిపారు.కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఫిబ్రవరి నెలాఖరు కల్లా భవిత కేంద్రాలన్నీ అందుబాటులోకి రావాలి

### అర్హత కల్గిన ప్రతి విద్యార్థికి ఉపకార వేతనం అందేలా చొరవ చూపాలి

### పెండింగ్ లో ఉన్న సివిల్ వర్క్స్ ను వెంటనే పూర్తి చేయించాలి

### అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ:: ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఉద్దేశించిన భవిత సెంటర్ ల నిర్మాణాలు,మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించాలని,ఫిబ్రవరి నెలాఖరు నాటికి జిల్లాలోని మొత్తం 29 కేంద్రాలు అందుబాటులోకి వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు,ఎం.ఈ.లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలు,భవిత కేంద్రాలు,కస్తుర్బా గాంధి విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను



కలెక్టర్ సమీక్షిస్తూ,అధికారులకు దిశానిర్దేశం చేశారు.బుద్ధిమాంద్యం, మానసిక రుగ్మత వంటివి కలిగి ఉన్న పిల్లలు కూడా సాధారణ విద్యార్థులతో కలిసి చదువుకోవాలనే ఉదాత్తమమైన ఆశయంతో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం భవిత కేంద్రాలను మంజూరు చేసిందని గుర్తు చేశారు.జిల్లాలో 29 కేంద్రాలకు గాను 7 సెంటర్లు పాత భవనాలలో కొనసాగుతున్నాయని,7 కేంద్రాలకు కొత్త భవనాలు నిర్మించడం జరుగుతోందని,మరో 15 కేంద్రాలు ఆయా పాఠశాలలకు చెందిన గదులలో నిర్వహిస్తున్నారని తెలిపారు. నూతనంగా చేపట్టిన నిర్మాణాలతో పాటు,మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ సూచించారు.అన్ని వసతులు అందుబాటులో ఉండేలా,నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం పని చేసే అవకాశం లభించడాన్ని అదృష్టంగా భావిస్తూ,నిర్దిష్ట గడువులోపు పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలని అన్నారు.నిధులు అందుబాటులో ఉన్నందున పనులను వేగంగా పూర్తి చేయించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిబ్రవరి నెలాఖరు నాటికి అన్ని సదుపాయాలతో కూడిన భవిత కేంద్రాలు అందుబాటులోకి రావాలని గడువు విధించారు.అవసరమైన వారిని గుర్తించి,తగిన చికిత్స కోసం ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్లకు పంపాలన్నారు.కాగా,ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలు పొందేందుకు అర్హత కలిగిన ప్రతి విద్యార్థి లబ్ది పొందేలా వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించాలని కలెక్టర్ సూచించారు.పేద కుటుంబాలకు చెందిన డే స్కాలర్ విద్యార్థులకు ఉపకార వేతనం ఎంతోకొంత ఆర్థిక తోడ్పాటును అందిస్తుందని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ప్రతి ఒక్కరితో ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేయించాలని సూచించారు. అవసరమైన వారికి జనన ధృవీకరణ,కుల,ఆదాయ పత్రాలు వెంటదివెంట మంజూరు చేసేలా తహసిల్దార్లను ఆదేశిస్తామని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని,ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు.భవిత కేంద్రాలతో పాటు కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాలు,సంక్షేమ వసతి గృహాలు,పాఠశాలలు,వైద్యరోగ్య కేంద్రాలు తదితర వాటిని క్రమం తప్పకుండా సందర్శిస్తూ పనితీరును పరిశీలించాలన్నారు.విద్యా సంస్థలలో బోధన,బోధనేతర సిబ్బంది అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా పని చేయాలన్నారు.మండల అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని ప్రభుత్వ పథకాల అమలు,అభివృద్ధి కార్యక్రమాల అమలు పక్కాగా జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.అన్ని కేజీబీవీలు,ప్రభుత్వ హాస్టళ్లు,పాఠశాలల్లో తప్పనిసరిగా టాయిలెట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించాలన్నారు.ముఖ గుర్తింపు విధానం ద్వారా హాజరు ప్రక్రియను కొనసాగిస్తున్నారా అన్నది గమనించాలన్నారు.ఎవరైనా విద్యార్థి ఎక్కువ రోజులుగా గైర్హాజర్ అవుతున్నట్లు గమనిస్తే,అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తెచ్చి పరిష్కారానికి చొరవ చుపాలన్నారు.మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేపడుతున్న సివిల్ వర్క్స్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు.సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ,డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్,డీ.ఈ.ఓ అశోక్,మండల స్పెషల్ ఆఫీసర్లు,ఎం.ఈ.ఓలు పాల్గొన్నారు.

## ఆరోగ్య చైతన్య వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శుభోదయ: మంగళవారం స్వచ్ఛంద ఆరోగ్య అవగాహన సంస్థ ఆరోగ్య చైతన్య వేదిక క్యాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ వారి ఛాంబర్ లో ఆవిష్కరించినట్లు ఆరోగ్య చైతన్య వేదిక వ్యవస్థాపకులు,రాష్ట్ర కన్వీనర్ గన్పూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీ మాట్లాడుతూ..స్వచ్ఛమైన గాలి,సురక్షితమైన నీరు,కల్తీ లేని,కలుషితం కాని పోషకాహారం,ఆరోగ్య అవగాన మంచి ఆరోగ్య ఆలవాట్లు,నిత్యం ఆచారణే ప్రజారోగ్యానికి ఆయుధం అన్నారు.పోషకాహారము,జీవనశైలి వ్యాధులతో పాటు మనవ మనుగడకు అవసరమైన వనరులు విద్యుత్తు,భూమి,నీరు,వాతావరణము,ఆడ శిశువుల సంరక్షణ కోసం కృషి చేయడం,స్వచ్ఛందంగా అవగాహన కలిగించడం అభినందనీయం అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల ఇన్చార్జిలు యాదమ్మ - బోధన్,వై శంకర్ - నిజామాబాద్ రూరల్,వి ప్రవీణ్ రెడ్డి- నిజామాబాద్ అర్బన్,డి హెచ్ ఈ వేణుగోపాల్,హెచ్ ఈ ఓ లు నాగరాజు,సురేష్,రవి పాల్గొన్నారు.

## మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు ఎప్పుడు

### మంత్రి వివేక్ పై బీఆర్ఎస్ ప్రశ్నల వర్షం



మంచిర్యాల జనవరి 13, నేటి శుభోదయ స్టేట్ బ్యూరో : చెన్నూరు ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు ఎప్పుడు జరిపిస్తారని భారత రాష్ట్ర సమితి మందమర్రి పట్టణ అధ్యక్షులు జంగిలి రవీందర్, సెక్రటరీ జనరల్ బండారి సూరిబాబులు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చెన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, కార్మిక శాఖమంత్రి వివేక్ వెంకటస్వామి అసెంబ్లీ ఎన్నికలలో సమయంలో మందమర్రి ఏజెన్సీ ప్రాంతాన్ని మున్సిపాలిటీగా మారుస్తామని ఇచ్చిన హామీని ఇప్పటివరకు ఎన్నికలు జరిపించకపోవడం సిగ్గుచేటు అని ఎద్దేవ చేశారు. అలాగే మందమర్రి పట్టణ అభివృద్ధి పనులు చేయడంలో కూడ పూర్తిగా విఫలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ధ్వజమెత్తారు. మందమర్రి మార్కెట్ టిఎస్ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే సులబ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసిన ఇప్పటివరకు కూడా పూర్తి కాకపోవడం మంత్రి పనితనానికి నిదర్శనమని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మందమర్రి మున్సిపాలిటి అభివృద్ధికి కోట్ల రూపాయలు నిధులు తీసుక వచ్చి అభివృద్ధి పనులు చేపట్టారని వెల్లడించారు. అందులో సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి 9.50 కోట్లు, కేసిఆర్ పార్క్ 3.50 కోట్లు, హిందూ స్మశాన వాటికకు 2.00, కోట్లు,యాపల్ ప్రాంత హిందు స్మశాన వాటిక 1.60 కోట్లు, క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్- 30 లక్షలు, ముస్లిం గ్రేవ్ యార్డు- 30 లక్షలు, పట్టణంలోని ప్రధాన రోడ్లు పోస్ట్ ఆఫీస్ నుండి పాల చెట్టు ఏరియా వరకు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ కొరకు 2.00 కోట్లు, అంబేద్కర్ స్కిల్ సెంటర్ కొరకు 5.00 కోట్లు, మందమర్రి పాత బస్టాండ్ ఏరియాలోని దోబీ ఘాట్ కొరకు 2.00 రూపాయలు విడుదల చేశారని పేర్కొన్నారు. ఈ పనులను పూర్తి చేయకపోగ ఈ అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తూ తాను నిధులు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈసమావేశంలో మందమర్రి టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికల సంపత్, మద్ది శంకర్, కొంగల తిరుపతిరెడ్డి, బోరిగం వెంకటేష్, మేడిపల్లి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం పల్లె రిజర్వాయర్ కు నీటి విడుదల



ముత్తారం:నేటి శుభోదయ-13 : ముత్తారం మండల రైతులకు యాసంగి పంటల అవసరాల మేరకు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో మంగళవారం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి శుక్రవారం పల్లె రిజర్వాయర్ కు రెండు టీఎంసీల నీటిని అధికారులు విడుదల చేశారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటిని విడుదల చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం కు,మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ లకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భోగి పండుగ విశిష్టత

### మండలంలో మొదలైన సంక్రాంతి సందడి



వైరా నేటిశుభోదయ: వైరా మండలం లో సంక్రాతి పండగ సందడి మొదలైంది ముందుగా భోగిమంటలతో ప్రారంభమయ్యే పండగ సంబరాలు ప్రతి గ్రామంలో అంబు రానట్టుతాయి ఈ సందర్భంగా తెల్లవారుజాముగ భోగి మంటలు వేస్తారు. తెలుగు ప్రజలు జరుపుకునేఅతి పెద్ద పండుగలో సంక్రాంతిఒకటి సూర్యదేవుడు ధనుస్సు రాశి నుంచి మకరంలోకి ప్రవేశించే సమయాన్ని మకర సంక్రాంతి అంటారు. ఈ పండుగ ఒకరోజు ముందు భోగి జరుపుకుంటారు. దక్షిణ యానానికి భోగిని చివరి రోజుగా పరిగణిస్తారు. అందుకే దక్షిణ యానంలో పడిన కష్టాలు సమస్యలన్నీ భోగిమంటల రూపంలో అగ్ని దేవుడుకి సమర్పించి రాబోయే ఉత్తరాయన కాలంలో సుఖసంతోషాలను ప్రసాదించాలని



పరమార్థమే భోగి పండుగ విశిష్టతని పండితులు చెబుతారు. అందుకే ఈ పవిత్రమైన రోజున తెల్లవారుజామునే నిద్రలేచి భోగిమంటలు వేస్తారు ఇదే రోజున సాయంకాల సమయంలో భోగి పళ్ళు పోస్తారు. సాయంకాలం సమయంలో బొమ్మల కొలువు కూడాజరుపుతారు. హిందూమత విశ్వాసాలకు విశ్వాసాల ప్రకారం ప్రధాన పండుగలకు ముందు వచ్చే రోజులను భోగి కింద భావిస్తారు మహాశివరాత్రి ముందు శివ భోగి నక చతుర్దేశి అయితే దీపావళి భోగి మహా నవమి దసరా భోగి అంటే పండుగ ముందు వచ్చే కాలాన్నిభోగిగా పిలుస్తారు. పురాణాల ప్రకారం శ్రీ మహావిష్ణువుకు భోగి పండుగ అంటే ఎంతో ఇష్టం గోదాదేవి ధనుర్మాసలో నెల రోజులపాటు చేసిన వ్రతానికి మెచ్చిస్వయంగా రంగనాథుడి దివి నుంచి భూమికి దిగి వచ్చాడట అందుకే భోగి రోజు తెల్లవారుజామున నిద్ర లేచి ఇంటి ముందు కల్లాపు చల్లి రంగురంగుల ముగ్గులు వేసి వాటి మధ్యలో గొబ్బెమ్మలు పెడతారు. భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారులపై తలపై భోగి పళ్ళు పోస్తారు ఇదే రోజున బద్రి వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా రేగుపళ్ళతో అభిషేకం చేశారు. అవే కాలానికి అను గుణంగా వచ్చిన మార్పుల్లో భోగి పళ్ళు గా మారాయి వీటితోపాటు పూలు శనగలు కూడా కలిపి చిన్నారిపై వేయడం వల్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలామంది నమ్ముతారు భోగి మంటలు అనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకుని మాత్రమే కాదు ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు సంక్రాంతి పండక్కి సరిగ్గా నెల రోజు ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలు లను పిడకలుగా చేస్తారు వాటిని భోగి మంటలు వేస్తారు వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది సూక్ష్మ క్రీములు నశిస్తాయి శ్వాస కోస సంబంధించిన అనేకు రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది

## ఎండ్లూరి సాహిత్య సమాలోచన

### జాతీయ సెమినార్ పోస్టర్ ఆవిష్కరణ - అభినందించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వారు నిర్వహించే "ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం - సమాలోచన జాతీయ సదస్సు" పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 21 , 22 తేదీలలో రాణి రుద్రమదేవి ఆడిటోరియం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు జరగబోయే ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సాహిత్యం సమాలోచన పోస్టర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సుధాకర్ జాతీయ సదస్సు జరగటం చాలా ఆనందించదగినది. సుధాకర్ సాహిత్యం సమాజంలో విస్తృతంగా ప్రచారాన్ని కల్పించవలసినటువంటి అవసరం ఉంది. ఆయన సాహిత్యాన్ని ప్రజలకు, విద్యార్థులకు పరిచయం చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన కళాశాల ప్రిన్సిపల్ని, తెలుగు విభాగం వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోతు రెడ్డి, ప్రముఖ విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, ప్రవేట్ స్కూల్స్ యాజమాన్యాల జిల్లా అధ్యక్షులు కాంతారావ, సదస్సు కన్వీనర్ ఆచార్య చేకూరి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కో-కన్వీనర్ పేరెల్లి శ్రీను, సహచర అధ్యాపకులు, పాల్గొన్నారు.

## 'నేటి శుభోదయ' 2026 క్యాలెండర్ను ఆవిష్కరించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బల రామకృష్ణ..

### నూతన వరవడితో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న 'నేటి శుభోదయ' యూనిట్కి శుభాభినందనలు

### ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ





కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో నూతన వరవడితో సంచలనం సృష్టిస్తున్న 'నేటి శుభోదయ' దినపత్రిక క్యాలెండర్ను రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మంగళవారం ఆవిష్కరించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం లోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ క్యాలెండర్ను ఆవిష్కరించి, 'నేటి శుభోదయ' యాజమాన్యం, ఎడిటర్, రెండు తెలుగు రాష్ట్రాలలోని పాత్రికేయులకు, ప్రకటన కర్తలు, పాఠకులకు ఈ సందర్భంగా శుభ అభినందనలు తెలిపారు. ఆలాగే సీనియర్ జర్నలిస్టు,'నేటి శుభోదయ' స్టాఫ్ రిపోర్టర్. రాజమహేంద్రవరం, రాజానగరం నియోజకవర్గం, తూర్పుగోదావరి జిల్లా.....రిపోర్టర్ ఏ కన్నారావు (కన్నబాబు), వారి పాత్రికేయ బృందానికి ఎమ్మెల్యే బలరామకృష్ణ అభినందనలు తెలిపారు.

# కట్న కానుక రహిత సమాజం కోసం పయనిద్దాం

### సామాజిక రుగ్మతలను పారద్రోలడమే మహమ్మద్ ప్రవక్త (స. అ. స ) సూచించిన సందేశం

### చిట్ట చివరి ప్రవక్త మహమ్మద్ ప్రవక్త (స. అ. స )బోధనలు సర్వ మానవాళికి మార్గదర్శకం : మౌలానా రిజ్వానుద్దీన్ మారుఫీ

ఖమ్మం, నేటి శుభోదయ ::: నేటి సమాజంలో సులభతరంగా చేయాల్సిన వివాహాలు కష్టతరంగా మారాయని, సులభతర వివాహాలను నిర్వహిస్తూ మహమ్మద్ ప్రవక్త (స.అ.స ) సూచించిన మార్గాలను అనుసరిస్తూ కట్న కానుక రహిత, వృద్ధాశ్రమ రహిత సమాజంగా తీర్చి దిద్దుదామని అందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని ఇషాకుల్ ఉలూమ్ అక్కల్ కువా మహారాష్ట్ర హధీస్ విభాగ అధ్యాపకులు మౌలానా రిజ్వానుద్దీన్ మారుఫీ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని నిజాంపేట్ మస్జిద్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర జమియతే ఉలుమాయే హింద్ (జె యు హెచ్) ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ముఫ్తీ మౌలానా మొహమ్మద్ సయ్యద్ అహ్మద్ ఖాసిం. అధ్యక్షతన జరిగిన గొప్ప ధార్మిక సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిఖా ఆసాన్ చెడు చర్యలకు దూరంగా ఉండాలని మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాల్లో పయనించాలని ఆయన సూచించారు. ప్రస్తుత సమాజంలో అక్కడక్కడా జరుగుతున్న వివాహాలు భారీ ఖర్చు స్థాయిలో ఉంటూ హంగు ఆర్భాటాలకు వెళుతూ యువతి తల్లిదండ్రులు అప్పుల ఊబిలో చిక్కుకొని అభాసు పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఇస్లాం ధర్మాన్ని మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరిస్తూ ముందుకు వెళ్లడం మనందరి ఇస్లాం ధర్మం అని ఆయన అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు, ఇస్లాం గ్రంథం ఖురాన్ చూపుతున్న మార్గాలకు



అనుగుణంగా మనమశీతా నడుచుకోవాలని, అపుడే నిరుపేద వధువులకు, వారి తల్లిదండ్రులకు కష్టాల నుంచి కాపాడిన వారమవుతామని ఆయన పేర్కొన్నారు. కట్న కానుక రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సంసిద్ధమై ఇస్లాం ధర్మాన్ని, ప్రవక్త బోధనలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు. ఆడపిల్లల తల్లిదండ్రులకు వివాహ ఖర్చుల పేరుతో అదనపు వద్దన చేసి వారిని కష్టాలు పెడితే ఇహ, పర లోకాలలో పుణ్య ప్రాప్తి లభించదని ఆయన అన్నారు. నేటి సమాజంలో సమానత్వము, స్వచ్ఛత ఉండాలని , ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రస్తుత సమాజంలో మరో నేరంతో సమానమైనది తల్లిదండ్రులను విస్మరించడమేనని, ప్రతి ఒక్కరు తమ వృద్ధ తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకుని తన కుటుంబ



సభ్యుల వలే వ్యవహరించినప్పుడే ఇహ పర లోకాలలో స్వర్గ ప్రాప్తి లభిస్తుందని తెలిపారు. తల్లిదండ్రుల పరిరక్షణ అంశశీలో వారిని విస్మరిస్తే ఇస్లాం ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించదని ఆయన చెప్పారు. అందుకే ఇస్లాం ధర్మం వృద్ధాశ్రమాలను ప్రోత్సహించబోరని ఈ సందర్భంగా వివరించారు. దివ్యాంగులు, వయోవృద్ధులను తుది శ్వాస వరకు వారికి సపర్యలు చేసి వారి బ్లెస్సింగ్స్ పొందినపుడే మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గాన్ని ఆచరించిన వారవుతారని పేర్కొన్నారు. రోజువారీగా చేసే నమాజులు, జకాతులు లాంటి ప్రాథమిక సూత్రాలతో పాటు నేటి సమాజంలో బడుగు బలహీన వర్గాలకు నిరుపేద యువతుల వివాహాలకు ఆర్థిక తోడ్పాటును అందించి సామాజిక సేవల ద్వారానే స్వర్గ ప్రాప్తి జరుగుతుందన్నారు. సమాజంలోని రుగ్మతలను రూపుమాపాలంటే ప్రతి ఇంటి నుండే నిఖా ఆసాన్ అనే నినాదంతో ఖర్చు రహిత, కట్నకానుక రహిత వివాహాలను ప్రోత్సహిద్దాం అని ఆయన కోరారు. ఈ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు సమీప జిల్లాలు నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ ధార్మిక సభలో ధార్మిక సభ నిర్వాహకులు హాఫీస్ మొహమ్మద్ జవ్వాద్ అహ్మద్, ముఫ్తీ అలావుద్దీన్ ఖాస్మి , మౌలానా ముజాహిద్ ఇషా అతి, షేక్ హుస్సేన్, హాఫీస్ జాకీ ఉల్లా, ముఫ్తీ షుజావుద్దీన్, హాఫీస్ జమీల్ అహ్మద్, మౌలానా జబీ ఉల్లా ఖాస్మి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,ఐ. ఏ.ఎస్.,



బాపట్ల నేటి శుభోదయ జనవరి 13 : బాపట్ల : జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోజు ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదల జరిగుతూ ఉంటాయని ఆ సమయంలో గాయపడిన వారికి సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఎ.ఎస్, పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు రహ్-వీర్ లకు నగదు ప్రోత్సాహం మరియు వారి రక్షణ కు సంబంధించిన పోస్టర్స్ ను కలెక్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోజు ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదల జరిగుతూ ఉంటాయని ఆ సమయంలో గాయపడిన వారికి సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని చూచించారు.ప్రమాదం జరిగినప్పుడు వెంటనే మొదటి గంట సమయం చాలా విలువైనదని, ఆ గంట లోపు సమీపంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య సహాయం అందేలా చేసినట్లయితే ప్రమాద బాధితులను ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చున్నారు. ఎక్కువగా టు వీలర్స్ నడిపేవారు యాక్సిడెంట్స్ కు గురవుతున్నారని, టు వీలర్ నడిపేవారంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయపడేవారికి రహ్-వీర్ సన్మాన పత్రం తో పాటుగా రూ.25 వేలు నగదు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రమాద బాధితులకు సహాయపడే వారిని, వారి పేరు మరియు వివరాలు చెప్పమని పోలీసు వారు గానీ హాస్పిటల్ వారు గాని ఒత్తిడి చెయ్యడానికి లేదని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రమాద బాధితులకు సహాయం అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల మునిసిపల్ కమిషనర్ రఘునాధ రెడ్డి, ఆర్. టి.సి ఆర్,ఎం. సి. హెచ్ విమల, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ డి.బి.వి. రంగా రావు, ఎన్. ప్రసన్న కుమారి, బి. కిషోర్ బాబు, మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్, కలెక్టరేట్ ఎ. ఓ మల్లికార్జున రావు మరియు రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## అక్షర యోధుడికి అశ్రునివాలి

### ప్రశాంత్ రాజు మృతిపై అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు జనసేనపార్టీ నాయకులు విన్నకోట సురేష్ దిగ్భ్రాంతి



బాపట్ల నేటి శుభోదయ జనవరి 13: బాపట్ల జిల్లా"విశాలాంధ్ర జిల్లా బ్యూరో రిపోర్టర్ ప్రశాంత్ రాజు గారి అకాల మరణం కేవలం ఒక జర్నలిస్టు మరణం కాదు, అది బాపట్ల జిల్లా ప్రజల గొంతుక మూగబోవడం" అని అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన నాయకులు విన్నకోట సురేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రశాంత్ రాజు గారు ఎప్పుడూ తన కలం ద్వారా సామాన్యుల సమస్యలనే ప్రధాన అజెండాగా మార్చుకున్నారని, ఆయన రాసిన ఎన్నో కథనాలు బాపట్ల పరిసర ప్రాంతాల్లో అధికారుల కళ్లు తెరిపించాయని సురేష్ కొనియాడారు. నేటి కాలంలో వార్తలను నిష్పాక్షికంగా అందించే జర్నలిస్టులు అరుదని, ప్రశాంత్ రాజు గారు అక్షర క్రమశిక్షణను తూచా తప్పకుండా పాటించిన సీనియర్ జర్నలిస్టు అని ఆయన గుర్తు చేసుకున్నారు. ఉద్యమాలకు, సామాజిక మార్పుకు ఊపిరి పోసేలా ప్రశాంత్ రాజు చేసిన కృషిని అఖండ ఫౌండేషన్ ఎల్లప్పుడూ గౌరవిస్తుందని, ఆయన మరణం వ్యక్తిగతంగా తనకు కూడా పెద్ద లోటు అని ఆవేదన చెందారు. రోడ్డు ప్రమాదంలో ఒక నిబద్ధత గల జర్నలిస్టును కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబానికి ప్రభుత్వం పత్రికా యాజమాన్యం తగిన విధంగా అండగా నిలవాలని విన్నకోట సురేష్ కోరారు. ఒక మంచి భవిష్యత్తు ఉన్న వ్యక్తి ఇలా చిన్న వయస్సులోనే ప్రమాదానికి గురై మరణించడం దురదృష్టకరమని, ప్రశాంత్ రాజు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు ఘన నివాళులర్పించారు.

# షాద్ నగర్ టు చేగూర్.. డబల్ ధమాకా

### డబల్ రోడ్డుగా మారిన సింగల్ రోడ్డు..

### శరవేగంగా కొనసాగుతున్న పనులు..

### పనులను పరిశీలించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్

### ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న స్వప్నం సాకారం కానుంది..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 13: షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని సుమారు 10 గ్రామాలు దాటి వెళ్లే రహదారి రెండు లైన్లుగా రూపు తీద్దుకొని పల్లె ప్రజల ఆశలు తీర్చింది. ఆ రహదారి షాద్ నగర్ మీదుగా చేగూరు వెళ్లే రహదారి. అడుగడుగునా గుంతలు పడి అధ్వానంగా మారిన ఈ రహదారిని బాగు చేయాలని ఎప్పటినుంచో ప్రజలు కోరుతున్నారు. వారి బాధలు ప్రత్యక్షంగా చూసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ రహదారి నిర్మాణానికి 19.40 కోట్లు మంజూరు చేశారు. ఇటీవలే ఈ రహదారికి సంబంధించిన పనులను ఆయన స్వయంగా ప్రారంభించారు. ఈ రహదారిని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని, రైతులు విస్తరణకు సహకరించాలని ఆయన కోరారు. అనుకున్నట్టే రైతులు సహకరించడంతో ఈ రహదారి పనులు ప్రస్తుతం ప్రారంభమయ్యాయి.

**సూపర్.. సూపర్..**

షాద్ నగర్-చేగూరు మధ్య డబల్ రోడ్డు పనులు ఎలాంటి ఆటంకం లేకుండా శరవేగంగా కొనసాగుతున్నాయని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ అన్నారు. బుధవారం ఈ రహదారి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కువశాతం వ్యవసాయ పొలాలు ఉన్నాయి ప్రాంతంలో రైతులు నిత్యం ప్రయాణాలు చేస్తుంటారని, ఈ క్రమంలో రహదారి బాగుండాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిధులు మంజూరు చేసి వెంటనే పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. పనుల విషయంలో ఎక్కడ రాజీ పడకుండా నాణ్యతగా చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## పశువుల దవాఖాన కోసం స్థలం పరిశీలన

### గ్రామ సర్పంచ్ దయానంద్ గుప్తా ఉప సర్పంచ్ మీసాల ఆరోగ్యం వార్డు సభ్యులు

### గ్రామంలో త్వరలో వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణానికి అడుగులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 13 : రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో పశుపోషకులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతిపాదిత పశువుల దవాఖాన నిర్మాణానికి గూడూరు గ్రామంలో 500 గజాల అనువైన స్థలాన్ని పాలకవర్గం పరిశీలించింది ఈ సందర్భంగా సర్పంచ్ ఉపసర్పంచ్తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు గ్రామంలో పశువుల సంఖ్య అధికంగా ఉండటంతో దవాఖాన అవసరం ఎంతో కాలంగా ఉందని పాలకవర్గ సభ్యులు తెలిపారు ప్రస్తుతం రైతులు పశుపోషకులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామంలోనే పశువుల దవాఖాన ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు స్థల పరిశీలన అనంతరం అధికారులతో చర్చించి అవసరమైన నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు పాలకవర్గం వెల్లడించింది త్వరలోనే పనులు ప్రారంభించి గ్రామానికి పశువుల దవాఖాన అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా,ఉప సర్పంచులు మీసాల ఆరోగ్యం,గట్టులక్ష్మి చంద్రయ్య,వార్డు సభ్యులు మైలారం శ్రీదేవి దయానంద్,శివ చారి,జ్ఞానేశ్వర్, స్వప్న సదానందం,మున్నూరు పద్మరావు, కే సిద్ది గౌడ్, మైలారం రవీందర్,గుండు నరసింహ ముదిరాజ్,మైలారం యాదయ్య,గుండు అంజయ్య,మైలారం నరసింహ,ఉప్పల రఘు గుప్త,గుండుమల్లేష్,మైలారం నవీన్, గ్రామస్తులు వ్యవసాయదారులు తదితరులు పాల్గొన్నారు,

## తాతకుంట్లలో సంక్రాతి ముగ్గుల పోటీల శోభకు ముఖ్య అతిధిగా ఉండవల్లి శ్రీదేవి



విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేటలో మండలములోని సంక్రాంతి సంబరాలలో భాగంగా తాతకుంట్లలో ముగ్గుల పోటీ నిర్వహించిన కూటమి నాయకులు డాబా శ్రీనివాసరావు విస్సన్నపేటలో మాగంటి సత్యనారాయణ చౌదరి,రాయల సుబ్బారావు,గుత్తా శివ సుబ్రహ్మణ్యం మొదలగు వారు మహిళలకోసం ముగ్గుల పోటీలకు శ్రీకారం చుట్టగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి ముందుగా తాతకుంట్ల గ్రామంలోని మిట్టగూడెం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వద్ద ఉన్న డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ముగ్గుల పోటీలను పరిశీలించి మొదటి మూడు బహుమతులు పోటీదారులకు ఇవ్వటం జరిగింది ఈ సందర్బంగా సంక్రాంతి శోభ ఉట్టిపడెలా గొబ్బెమ్మల చుట్టు డాన్సులు చేసి అందరిని అలరించిన ఉండవల్లి శ్రీదేవి కోడిపుంజులతో సంక్రాంతి శోభను ఒకరోజు ముందేతెచ్చినట్లుగా పండుగ వాతావరణం నెలకొన్నది ఉండవల్లి శ్రీదేవి మాట్లాడుతూ భారతదేశంలో నూతన సంవత్సరంలో ముందుగా వచ్చే అతిపెద్ద పండుగ సంక్రాంతి అని సంక్రాంతి పండుగ అంటేనే భారతదేశ సంస్కృతికి సాంప్రదాయాలకు పెద్ద పండుగని తెలిపారు తమ సంతోషాన్ని వ్యక్తపరచారు ఈ కార్యక్రమంలో వల్లభనేని గిరిబాబు(ఎన్ఆర్ఐ),గొట్టేటి సుబ్రహ్మణ్యం(బుడ్డయ్య)మోరంపూడి రవిబాబు,కొంగల శ్రీను,రాయల కిట్టయ్య(కిట్టు),ముత్తంశెట్టి వంశీ, నక్కలపు శ్రీనివాసరావు(కొర్లమండ), తుమ్మలపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర

### 21 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



రాజేంద్ర నగర్,జనవరి13(నేటి శుభోదయ):గ్రామాల సమగ్ర అభివృద్ధి,ప్రజలకు మెరుగైన సేవలందించడంలో పంచాయతీ కార్యదర్శులు అంకితభావంతో పనిచేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం రాజేంద్రనగర్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శంషాబాద్ మండలానికి చెందిన 21 గ్రామ పంచాయతీల కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.కార్యదర్శులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని,ప్రతిరోజూ గ్రామాల్లో పర్యటించి కనీస సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు.గ్రామాల్లోని రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,వీధి దీపాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని,ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామాల్లోని నర్సరీల నిర్వహణ,మొక్కల పెంపకం,భూగర్భ జలాల పెంపునకు దోహదపడే ఇంకుడు గుంతల నిర్మాణం గురించి ఆరా తీసి,వాటి పురోగతిపై దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ పథకాలు,సేవలు నేరుగా ప్రజలకు అందేలా చూడటంలో కార్యదర్శులు వారధిలా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో శంషాబాద్ ఎంపీడీవో ముని,ఎంపీఓ రమేష్,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాలో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం

### ట్రాఫిక్ నిబంధనలు పాటిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం

### జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 13 నేటి శు భోదయ: ట్రాఫిక్ నియమ,నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకుందామని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో ఆయన రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రసంగించారు.2020 - 21 సంవత్సరంలో కోవిడ్ వల్ల మరణించిన వారి కంటే ఎక్కువ మంది రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.కోవిడ్ లో మాస్కులు ధరించి సురక్షితంగా ఉన్నారని, కానీ వాహనాలు నడిపే సమయంలో సీటు బెల్టు,హెల్మెట్లు పెట్టుకోక నిర్లక్ష్యంగా వ్యవహరించి అనేకమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు.రెండేళ్ల కరోనా సమయంలో 200 మంది కరోనాతో చనిపోతే,2025 వ సంవత్సరంలో 250 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోయారన్నారు.కుటుంబ భద్రతకు భరోసాను కల్పిస్తూ సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని సూచించారు.గత సంవత్సరం ఫిన్లాండ్ అనే దేశంలో ఒక్క రోడ్డు ప్రమాదం కూడా జరగలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రమాదాల నియంత్రణకు రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ అరైవ్ అలైవ్ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారని దీన్ని ఒక తపస్సు లాగా ముందుకు తీసుకెళ్లాలని అయన సూచించారు.డ్రైవింగ్ లో మూడు సూత్రాలను తప్పకుండా పాటించాలని పోలీస్ కమీషనర్ విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ,ముఖ్యంగా యువత అతివేగంతో వెళ్లకుండా నెమ్మదిగా వెళ్లాలని,మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని తెలియజేసారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ బాక్సింగ్ క్రీడాకారుడు,అర్జున అవార్డు గ్రహీత హుషాముద్దీన్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదంలో కుటుంబంలో ఒకరిని కోల్పోయామని,విష్ణు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు,న్యూరో సర్జన్ డాక్టర్ రమనేశ్వర్ మాట్లాడుతూ..హెల్మెట్ ధరించి సెల్ ఫోన్ వాడకుండా క్షేమంగా వాహనాలు నడపుతూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.తదుపరి రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించి,టీ షర్ట్స్,ట్రాఫిక్ నిబంధనలతో కూడినటువంటి స్లోగానికి సంబంధించినటువంటి ప్లే కార్డ్స్ ప్రారంభించారు.విష్ణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో వాహనదారులకు 100 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నిజామాబాదు అదనపు డీసీపీ అడ్మిన్ బి.బస్వారెడ్డి,జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి ఉమామహేశ్వర్,ఆర్టీసీ డిపో మేనేజర్ బి.ఎస్.ఆనంద్,ఐఎంఎ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ.విశాల్,న్యూరో సర్జన్ డాక్టర్ రమనేశ్వర్,నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి,ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ,డిగ్గి వర్కర్స్,అంబులెన్స్ అసోసియేషన్,ఆటో అసోసియేషన్స్,క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్స్,వ్యాపార సముదాయాల యాజమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.







## జాంగిరి పీర్ దర్గాను సందర్శించిన డిసిపి శిరీష

### ఉర్సు ఉత్సవాలు శాంతి యుతగ జరగాలి డిసిపి శిరీష



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 13 : షాద్నగర్ నియోజకవర్గం లో జాంగిరి పీర్ దర్గా ను సందర్శించిన షాద్నగర్ జోన్ డిసిపి శిరీష. ఈ నెల 15 16 17 తేదీలలో జరగబోయే ఉర్సు ఉత్సవాల జరుగుతాయి కాబట్టి ఇలాంటి అసంఘటిత వాతావరణం లేకుండా ఎప్పటికప్పటికీ భద్రత ఉండాలని ఇన్స్పెక్టర్ నర్సయ్యకు పోలీస్ బృందానికి సూచన చేశారు. ఈ ఉత్సవాలకు ఎవరైనా అసంఘటిత సంఘటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ బృందం పాల్గొన్నారు

## జనవరి 18న జరిగే సిపిఐ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపు..




బోనకల్ :: నేటి శుభోదయ :భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మంలో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు.. ప్రచారంలో భాగంగా ఈరోజు బోనకల్ మండల కేంద్రంలో గాంధీ పదం కన్వీనర్ పాసంగుల కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు బోయినపల్లి వీరబాబులతో కలిసి ఆయన ఎర్ర బెలూన్ లను గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మం నగరం మొత్తం ఎర్రమయం కానుంది అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మండలాల నుండి, భారతదేశంలో నలుమూలల నుండి కమ్యూనిస్టు శ్రేణులు ఖమ్మం తరలి వస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.. కనుల విందుగా జరిగే ఈ కార్యక్రమానికి ఖమ్మం ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 18వ తేదీన భారీ బహిరంగ సభ అనంతరం 19 నుండి 21 తేదీ వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరగనున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మండల కార్యవర్గ సభ్యులు మాతంగి శ్రీనివాసరావు , కాంగ్రెస్ నాయకులు గూడా నరసింహ శాస్త్రి, సిపిఎం నాయకులు దరగాని కృష్ణమూర్తి, యువజన నాయకులు యంగల గిరి, బసవయ్య ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620